ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ

epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha


PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 319, పేజీలు : 12 వెల : 6.50


**నౌకా దళంలోకి ఐఎన్ఎస్ మార్ముగోవ్** 2లో

**ఉక్రయిన్‌పై 76 క్షిపణులతో రష్యా భీకర దాడి** 9లో

## విజేత అర్జెంటీనా



2లో

### పెనాల్టీ షూటౌట్‌లో 4-2 తేడాతో గెలుపు

### ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపెకు గోల్డెన్ బూట్

# 'వక్ఫ్' ఆస్తుల రక్షణకు చర్యలు



### కబ్జా అయిన స్థలాలు స్వాధీనం

### మైనార్టీల కోసం ప్రత్యేక ఆర్థిక ఉప ప్రణాళిక: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రత్యేకంగా అమలులోకి తీసుకుని వస్తున్న సబ్ ప్లాన్ ద్వారా మైనార్టీ సంక్షేమాన్ని పూర్తి స్ధాయిలో అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఉప ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు, నిర్దేశిత సంక్షేమ కార్యక్రమాల కార్యచరణ సత్వరం జరగాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధి. కారులను ఆదేశించారు.ప్రభుత్వ ఉపప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయని సీఎం స్పష్టం చేసారు.మైనార్టీలకు చెందిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు.ఆస్తులపై ఆరా తీయడంతో పాటు కబ్జాకు గురైన వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరు సేవలను వినియోగించుకోవాలన్నారు.వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతో పాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికా రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో మనం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక్కటి తక్కువకా కుండా 33 వరకు నైపుణ్యా భివృద్ధి కళాశాలలను ఏర్పాటు చేస్తున్న విషయంపై వారికి అవ గాహన కలిగించాలన్నారు. కర్నూలులో ≫11



సీనియర్ ఐఎఎస్ అధికారి

## శ్రీలక్ష్మికి ఢిల్లీ పిలుపు

### మిడ్ కెరియర్ శిక్షణకు లాస్ట్‌ఛాన్స్ అని వెల్లడి

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో సీనియర్ అధికారి యర్రా శ్రీలక్ష్మికి ఢిల్లీ నుంచి పిలువు వచ్చింది.సివిల్స్ అధికారులకు కేంద్రం మిడ్ కేరియర్ ట్రైనింగ్ ఇస్తోంది.ఇందుకు అనుగుణంగా డీపీటీవో కార్యశాలను నిర్వహిస్తోంది.ఈ శిక్షణ తీసుకుంటేనే సీనియర్ ఐఏఎస్ అధికారులు కేంద్ర సర్వీసుల్లోకి వెళ్ళడానికి డీపీటీవో అనుమతినిస్తుంది. ఈ శిక్షణను ఐఎ ≫2



ఆదివారం పల్నాడుజిల్లా ధూళిపాళ్ళలో జరిగిన సభలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

# వైఎస్సార్సీ మళ్లీ రాదు..

### ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీలనివ్వను

### వారాహిలో పర్యటిస్తా.. ఎవరాపుతారో చూస్తా

### కౌలురైతు భరోసా యాత్రసభలో పవన్

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), డిసెంబరు 18, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టీ అధికారంలోకి రాకుండా చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొణిదల పవన్‌కళ్యాణ్ అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ళ గ్రామంలో ఆదివారం జరిగిన కౌలు రైతు భరోసాయాత్ర సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైకాపాను అధికారంలోకి రానివ్వమన్నారు. వైకాపా అధికారంలోకి రాకుండా చూసే బాధ్యత తనదేనన్నారు. రాష్ట్రంలో మళ్ళీ వైకాపా ప్రభుత్వం వస్తే అరాచకాలు ఎక్కువవుతాయన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం ≫11









# నౌకాదళంలోకి ఐఎన్ఎస్ మార్ముగోవ్

**ముంబయి:**భారతనౌకాదళ శక్తిసామర్థ్యాలను మరింత తగాపెంచుకుంటూ వస్తోంది. దేశీయంగా తయారు చేసిన స్టీల్త్‌గైడెడ్ క్షిపణి విధ్వంసకయుద్ధనౌక ఔఎన్ఎస్ మోర్ముగావ్‌ను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆదివారం నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. ముంబయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ మార్ముగోవ్‌ను భారత్‌లో తయారైన అత్యంతశక్తిమంతవమైన యుద్ధనౌకల్లో ఒకటిగా వెల్లడించారు. ప్రపంచంలో అత్యాధునిక సాంకేతికత కలిగిన యుద్ధనౌకల్లో ఇది ఒకటి. ఇందులోని వ్యవస్థలు భవిష్యత్తు అవసరాలను తీర్చగలవని మన స్వదేశీ రక్షణ ఉత్పత్తి సామర్థ్యానికి ఇది నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో ఇతర దేశాలకు నౌకానిర్మాణాలు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ యుద్ధనౌక పొడవు 163 మీటర్లుకాగా వెడల్పు 17 మీటర్లు. బరువు 7400 టన్నులు. గోవాలోని చారిత్రాత్మక ఓడరేవు మార్ము గోవ్ పేరిట పేరుపెట్టారు. అణు,జీవ,రసాయన యుద్ధపరిస్థితుల్లోనూ ఈ నౌక పోరాటంచేస్తుంది. భారత నౌకాదళం వార్‌షిప్ డిజైన్‌బ్యూరో దేశీయంగా రూపొందించిన నాలుగు విశాఖపట్నం క్లాస్ డిస్ట్రాయర్లలో ఇది రెండోది. ఈ యుద్ధనౌకను మజగాన్‌డాక్‌షిప్ బిల్డర్స్ లిమిటెడ్ నిర్మించింది. నాలుగు శక్తివంతమైన గ్యాస్ టర్బైన్లతోనడిచే ఈ యుద్ధనౌక గంటకు 30నాటికల్‌మైళ్లకుపైగా వేగాన్ని అందుకుంటుంది. మోర్ముగావ్‌లో అధునాతన ఆయుధాలు,సెన్సార్లుఉన్నాయి. ఆధునిక నిఘా రాడార్‌తో పాటు ఉపరితలం నుంచి ఉపరితలం, ఉపరితలం నుంచి గగనతలానికి క్షిపణులు ప్రయోగించవచ్చు. పోర్చుగీస్‌పాలననుంచి గోవా విముక్తి పొంది 60 యేళ్లపూర్తయినసందర్భంగా గతేడాదిడిసెంబరు 19న ఈ యుద్ధనౌక మొదటిసారి జలప్రవేశం చేసింది.

# సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మికి ఢిల్లీ పిలుపు

≫ ఎస్ అధికారుల్లో శ్రీలక్ష్మితో పాటు పలువురు పొందలేదు,1994,1095,1996 బ్యాచ్‌లకు చెందిన వారు 1991లోను అంటే 1994 కంటే ముందు నుంచి సర్వీసులో ఉన్న ఐఎఎస్ అధికారులు ఈ శిక్షణను పూర్తి చేసుకోలేదు.404 మంది ఐఎఎస్ అధికారులు ఈ శిక్షణను పూర్తి చేసుకోవాలని డీపీటీవో ఆదేశించింది.అందులో 251మంది అధికారులకు గతంలో అయిదు పర్యాయాలు డిపిటీవో శిక్షణకు ఆహ్వానించింది. వారందరిలో మన రాష్ట్ర పట్టణాభివృద్ధి,పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మితో పాటుగా జి,అనంతరాము ఆర్పీసీసోసిడియా(1991),ఎంటీ కృష్ణబాబు(1993),ఎంటీ కృష్ణబాబు,అనిల్‌కుమార్ సింఘాల్(1993)లకు డిపిటీవో చివరి అవకాశాన్నిచ్చింది.1995 బ్యాచ్ ఐఎఎస అధికారుల్లో ఎ,వాణి కృష్ణప్రసాద్, జి,జయలక్ష్మి. లవ్ అగర్వాల్(1996), శశిభూషణకుమార్(1996),ముద్దాడ రవిచంద్ర(1996),కె.సునీత(1996)కు శిక్షణ కల్పించారు వచ్చే ఏడాది ఏప్రిల్ 10 నుంచి 28వ తేది వరకు ముస్సోరీలోని లాల్ బహుదూర్ శాస్త్రి,నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో ఈ శిక్షణ ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 20వ తేదిలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అప్పటికి ఇబ్బందయితే మార్చి13 తేది వరకు డిపిటీవో అవకాశం కల్పించింది. ఏప్రిల 9వ తేది నాటి శిక్షణకు వచ్చే సీనియర్ ఐఎఎస్ అధికారులు అకాడమీలో రిపోర్టు చేయాల్సివుంటుంది.ప్రస్తుతం డిపిటీవో శిక్షణకు ఆహ్వానించిన శ్రీలక్ష్మి 2026 వరకు సర్వీసులో ఉండనున్నారు.2024 తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వస్తే శ్రీలక్ష్మి ఏపీలో సీఎస్ అవుతారని ప్రభుత్వవర్గాల్లో ప్రచారం జరుగుతుంది.నిజానికి ఇటీవల ఎంపికల్లో శ్రీలక్ష్మే సీఎస్ కావాల్సివుంది.అందుకు కార్యరంగం సిద్ధమైన తరుణంలో అనారోగ్య కారణాల వలన,ఇంకా సర్వీసు ఉన్నందున ఆమె అందుకు అంగీకరించలేదు,ఇప్పటి వరకు కేంద్రం మిడ్ కెరీయర్ ట్రైనింగ్ ఆమె తీసుకోక పోవడానికి అనారోగ్య కారణాల వల్లే,అయితే ఈ పర్యాయం ఆమె శిక్షణ తీసుకునే అవకాశం ఉంది.

# ఫిఫా ప్రపంచకప్ విజేత అర్జెంటీనా

## పెనాల్టీ షూటౌట్‌లో 4-2 తేడాతో గెలుపు

## ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపెకు గోల్డెన్ బూట్

**దోహా:** హోరాహోరీగా జరిగిన ప్రపంచ ఫుట్‌బాల్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో చివరినిమిషం వరకూ కొనసాగిన ఉత్కంఠకు అర్జంటీనా తెరదించింది. పెనాల్టిషూటౌట్‌లో గోల్‌చేసి ఫ్రాన్స్‌ను ఓడించింది. అయితే ఈ మ్యాచ్ విజేతను పూర్తిగా పెనాల్టీలపైనే నిర్ణయించాల్సి వచ్చింది. అర్జెంటీనా, ఫ్రాన్స్ జట్లు రెండూ కూడా ఒక్కో గోల్‌ను అదనపు టైమ్‌లో సాధించడంతో రెంటుజట్లు సమం అయ్యాయి. 3:3గోల్స్‌తో సమంగా నిలిచాయి. ఫ్రాన్స్‌జట్టులోని కిలియన్ ఎంబాపె తన హ్యాట్రిక్‌ను పెనాల్టికిక్‌తోనే పూర్తిచేసాడు. అదనపు టైమ్‌లో అతికొద్ది నిమిషాలు మాత్రమే మిగిలి ఉన్న సమయంలో ఎంబాపె గోల్‌చేసాడు. తర్వాత అర్జెంటీనా



స్టార్ ఆటగాడు లియోనెల్ మెస్సీ తన రెండోగోల్‌ను పూర్తిచేసాడు. దీనితో అర్జంటీనా మూడు గోల్స్‌తోను ఫ్రాన్స్ రెండుగోల్స్‌తోను నిలిచాయి. మెస్సీ రెండోసారి ఇచ్చిన అదనపు టైమ్‌లో 108వ నిమిషంలో గోల్‌చేసాడు. మొదటి అదనపు సమయంలో అర్జంటీనా ఫ్రాన్స్ జట్లు 2:2తో నిలిచాయి.
ఎంబాపె మొదటిసారి సెకండాఫ్‌లో గోల్స్‌చేయడంతో రెంటుజట్లు చెరిసమం స్కోర్లతోనిలిచాయి. మరోసారి 30 నిమిషాలు అదనపు సమయం కేటాయించారు. ఈసారి కూడా 3:3తో సమంగా నిలవడంతో మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు దారితీసింది. పెనాల్టీషూటౌట్‌లో మెస్సీజట్టు నాలుగుగోల్స్‌చేస్తే ఫ్రాన్స్ రెండు గోల్స్‌మాత్రమే చేసింది. దీనితో అర్జంటీనా విశ్వవిజేతగా నిలిచింది. క్షణక్షణం ఉత్కంఠభరితంగాసాగిన ఈమ్యాచ్‌ను వీక్షించేందుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ దోహాస్టేడియంకు విచ్చేసారు. ఎంబాపె గోల్‌చేసినపుడల్లా ఆయన లేచి నిలుచుని చప్పట్లతో అరవడం కనిపించింది. ఫిఫా వరల్డ్‌ఛాంపియన్‌షిప్ నెగ్గి తమ స్టార్ ఫుట్‌బాలర్ లియోనల్‌మెస్సీకి ఘనంగా వీడ్కోలుపలకాలన్న అర్జెంటీనా ధృఢసంకల్పం నెరవేరింది. ఇదే తన చివరి మ్యాచ్ అని మెస్సీ గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. విజేతగా అర్జంటీనా నిలవడంతో దోహాలోని ఫుట్‌బాల్‌స్టేడియంలో ముగింపు సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు.



# దౌసా నుంచి కొనసాగిన రాహుల్ భారత్‌జోడో యాత్ర

**దౌసా, డిసెంబరు 18:**ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీచేపట్టిన భారత్‌జోడోయాత్ర రాజస్థాన్‌లోని దౌసానుంచి ప్రారంభం అయింది. రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లోత్ ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మరోసీనియర్‌నాయకుడు మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలట్‌కూడా కాంగ్రెస్ మాజీ చీఫ్ వెంట పక్కపక్కనే నడిచారు. కలాఖో వద్ద ఉదయం 8 గంటలకే యాత్రను ప్రారంభించారు. ఉదయం నుంచే యాత్రలో రాహుల్‌కు అభివాదం తెలిపేందుకు వందలాదిమంది అక్కడకు చేరుకున్నారు.కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్‌లు ఇరువురూ కలిసి సోమవారం ఆల్వార్‌లో ర్యాలీలో పాల్గొని ప్రసంగిస్తారు. సెప్టెంబరు 7వ తేదీ కన్యాకుమారిలో ప్రారంభించిన ఈ ర్యాలీ ఎనిమిది రాష్ట్రాలమీదుగా రాజస్థాన్‌లో కొనసాగుతోంది. తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లో పూర్తిచేసి ఇపుడు రాజస్థాన్‌లో నడుస్తోంది. గత శుక్రవారం నాటికి వందరోజులు పూర్తిచేసుకున్న జోడోయాత్రకు ప్రజలనుంచి పార్టీ కేడర్‌నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈనెల 24వ తేదీ యాత్ర ఢిల్లీకి చేరుతుంది. ఆతర్వాత ఎనిమిదిరోజుల పాటు బ్రేక్ ఇచ్చి తర్వాత ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ చివరిగా జమ్ముకాశ్మీర్‌లో నిర్వహించే యాత్రతో భారత్ జోడోయాత్ర ముగుస్తుంది. జోడోయాత్రలో చలనచిత్రరంగం,టివిసెలబ్రిటీలు కూడా పలువురు పాల్గొన్నారు. పూజాభట్, రియాసేన్, సుశాంత్ సింగ్; స్వరభాస్కర్; రష్మిదేశాయి, ఆంకాంక్షపూరి, అమోల్ పలేకర్‌వంటి వారు యాత్రలో ఆయన వెంట నడిచారు.రచయితలు, మిలిటరీసీనియర్లు, మాజీ నేవి చీఫ్ అడ్మిరల్ ఎల్‌రామ్‌దాస్, విపక్ష నేతలు శివసేన నుంచి ఆదిత్యథాకరే, ఎస్‌సిపి సుప్రీయా సూలే, ఆర్‌బిఐమాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్ వంటివారు పాదయాత్రలో రాహుల్ వెంట నడిచారు.

# జనసేనలోకి వైఎస్సార్సీ నేత బొంతు రాజేశ్వరరావు

## పవన్ సమక్షంలో మరి కొంతమంది నేతలు జెఎస్పీలో చేరిక



జనసేనలో చేరిన బొంతు రాజేశ్వరరావు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** తూర్పుగోదావరి జిల్లా రాజోలుకు చెందిన వైకాంగ్రెస్ పార్టీ నేత బొంతు రాజేశ్వరరావు పవన్ కల్యాణ్ సమక్షంలో జెఎస్పీలో చేరారు.జెఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఆయనకు కండువా కప్పి పవన్ పార్టీలోకి ఆహ్వానించారు.గత శాసన సభ ఎన్నికల్లో బొంతు రాజేశ్వరరావు వైకాంగ్రెస్ తరుపున రాజోలు నుంచి పోటీ చేసారు.అయితే ఆయన జనసేన అభ్యర్ధి రాపాక వర ప్రసాద్ చేతిలో 800 ఓట్లుతేడా ఓటమి పాలయ్యారు.అనంతర పరిణామాలో రాపాక వైకాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారు.దీంతో రాజోలు వైకాంగ్రెస్‌లో వర్గ రాజకీయం ముదిరింది.పార్టీలో రాపాక చేరికను బొంతు వర్గీయులు జీర్ణించుకోలేని పరిస్దితి.అయితే ఈ పరిస్థితి చక్కబడుతుందనే నమ్మకంతో బొంతు వర్గం ఇప్పటి వరకు భావిస్తూ వచ్చింది.ఈ నేపథ్యంలో రాపాకను ఇటీవల సీఎం జగన్ శాసనసభ్యులతో నిర్వహించిన ఎంఎల్‌ఏ సభకు అధికారికంగా ఆహ్వానించారు.దీంతో వచ్చే ఎన్నికల్లో రాపాక అధికార అభ్యర్ధి అవుతారనే ప్రచారం విస్తృతంగా వచ్చింది. వెనువెంట పరిణామాల్లో భాగంగా బొంతు తన కీలక అనుచరులతో కలసి జనసేనలో చేరిపోయారు.ఇది అనుహ్య పరిణామంగా వ్యాఖ్యానిస్తున్నారు.ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లాకే చెందిన పి,గన్నవరం నియోజకవర్గం నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరు కొండలరావు, విజయనగరం జిల్లాకు చెందిన పారిశ్రామికవేత్త గురాన అయ్యలు జనసేనలో పవన్ సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా పవన్ మా ట్లాడుతూ జనసేన నిబద్ధతతో వ్యవహారిస్తుందన్నారు.ఎవ్వరిని పార్టీలోకి రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించలేదని, వారే సిద్దాంతాలు నచ్చి తమకు అండగా నిలుస్తున్నారని పవన్ వ్యాఖ్యానించారు.పార్టీలో నూతనంగా చేరిన వారు జనసేనను తమ నియోజకవర్గాల్లో బలోపేతం చేయాలన్నారు. మనం నిజాయితీగా ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు.జగన్‌కు వ్యతిరేకంగా పడే ఓట్లు చీలకుండా మన అన్ని పార్టీలతో సమన్వయంగా వ్యవహరిస్తామన్నారు.ప్రజాబలం మనతో ఉంది,ఏ టీడీపీకో,బీజెపీకో అమ్ముడు పోవాల్సిన పనిలేదన్నారు. పార్టీలో అన్ని కులాలకు,కష్టపడి పనిచేసే అందరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## వారం - వర్జ్యం

**19-12-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల
ఏకాదశి రా.10-07; చిత్త ఉ.06-45
తదుపరి స్వాతి పూర్తి
వర్జ్యం మ.12-21 ల 01-57
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. అనాథలకు ఆశ్రయమిస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**మిథునం:** వివాదాలు తీవ్రమవుతాయి. సంయమనం పాటించండి.

**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**సింహం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**తుల:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యం.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రుణాలు మంజూరు.

**ధనుస్సు:** సొంతింటి కల నెరవేరుతుంది. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**కుంభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. భూ వివాదాలు తీరుతాయి.

**మీనం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వృధా కాలక్షేపం చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అరేబియా సముద్రంలో మెస్సీ కటౌట్




**లక్షద్వీప్:** ప్రపంచఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌పోటీలో జరుగుతున్న వేళ దిగ్గజ ఆటగాడు లియోనల్ మెస్సీ ఫాన్స్ ఎంతో ఉత్కంఠగా ఉన్నారు. మెస్సీ అభిమానులకు ఈమ్యాచ్ ఎంతో ప్రత్యేకం ఎందుకంటే ఇదే మెస్సీకి చివరిమ్యాచ్. దీనితో లక్షద్వీప్‌లోని మెస్సీ అభిమానులు అరేబియా సముద్రంలో మెస్సీ కటౌట్ ఏర్పాటు చేసారు. లక్షద్వీప్‌లోని కవరట్టి ఐలాండ్స్‌కు చెందిన మహ్మద్ స్వాదిక్ తన ఇన్‌స్టాలో ఈ విడియోషేర్ చేసాడు. స్వాదిక్‌తోపాటు మరో ఇద్దరు స్నేహితులు అర్జంటీనా జెర్సీలుధరించి మెస్సీ కటౌట్‌పక్కనే ఉన్నారు. కొన్ని క్షణాల తర్వాత పగడబు దిబ్బల మధ్య కటౌట్ పెట్టడానికి స్కూబా డైవింగ్‌గేర్‌లో ఒక వ్యక్తి ఈదడం కనిపిస్తుంది. మెస్సీ అభిమానులు కటౌట్‌తో నీటిలో ఫోజులిచ్చారు. సెమిస్‌లో క్రోయేషి యాను ఓడించగానే సముద్రంమద్యలో నాస్నేహితులకు బిర్యాని విందు ఇచ్చానని, సముద్రంలో మెస్సీ కటౌట్ ఏర్పాటుచేయాలని అప్పుడే నిర్ణయిం చుకున్నట్లు స్వాదిక్ తెలిపాడు.

# మా టీవీ రియాల్టీ షో బిగ్‌బాస్ సీజన్-6 విజేత రేవంత్



**విజయవాడ,డిసెంబర్18,ప్రభాతవార్తప్రతినిధి:** వివాదాలకు నిలయం మా టీవీ రియాల్టీ షో బిగ్‌బాస్ సీజన్-6 విజేతగా అనుకున్నట్లుగానే సింగర్ రేవంత్‌నే ఫైనల్‌లో విజేతగా నిలిచారు.బిగ్‌బాస్ టైటిల్‌ను గెలుచుకున్నారు బిగ్‌బాస్ సీజన్ దాదాపు 105కి పైగా ఎపిసోడ్ సాగింది.ఈ షోలో స్కిన్ షో ఎక్కువైందని ఇది నట్టింట్లో చూడదగని షో అని సిపిఐ నారాయణతో సహా పలు మహిళా సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేసాయి.ఏపీ హైకోర్టు కుడా షోపై కీలక వ్యాఖ్యలు చేసింది.కొన్ని షోలు చూస్తామని తెలిపింది.ఈ నేపథ్యంతో తొలుత నారాయణ లాంటి వారు వ్యంగ్య వ్యాఖ్యలు చేసారు.వికృత.ప్రమాదకర గేమ్స్ ఈ షోలో చోటు చేసుకున్నాయి. ఇంటి సభ్యుల వేషధారణ, వ్యవహారాలపై విమర్శలు వచ్చాయి,హైకోర్టు మందలింపు నేపథ్యంలో బిగ్‌బాస్ నిర్వహణలో అతి తగ్గి ంచారు.దాంతో సాధా సీదా సాగిన ఈ షో చివరి ఏపిసోడ్స్‌లో కొంత జాగ్రత్త పడ్డాయి, అశ్లీల పాలు తగ్గాయి.ఆదివారం జరిగిన ఫైనల్స్ శ్రీహన్, రేవంత్ నిలిచారు.వారిలో పోటీ నుంచి తప్పుకోవడానికి రూ.30లక్షలు ఆఫర్ చేసారు. ఈ మొత్తాన్ని రూ.40లక్షలకు ప్రకటించడంతో శ్రీహన్ పోటీ నుంచి రూ.40లక్షలు తీసుకుని పక్కకు తప్పుకున్నారు,దీంతో చివరికి నాగార్జున బిగ్‌బాస్ విజేతగాను,శ్రీహన్‌ను రన్నరప్‌గా ప్రకటించారు.విన్నర్ గెలిచిన ఈ రోహిత్‌కు ట్రోఫితో పాటు రూ.10లక్షలు లభించాయి.ఇవి కాక,సువర్ణ భూమి భారీ విలువ చేసే హౌస్ ప్లాట్, మారుతి కార్ లభించాయి.మరి కొన్ని సంస్థల నుంచి రోహిత్‌కు బహుమతులు ప్రకటించాయి, సీనియర్ నటి రాధ, యువనటుడు నిఃల్,మాస్‌రాజా హీరో తవి తేజ,రైజింగ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల ఈ ఫైనల్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు,ఈ రియాల్టీ షోలో రేవంత్, శ్రీహన్, ఆది,రోహిత్, శ్రీసత్య,ఇనయ,ఫైమా. మేరినా, వాసంతి, బాలాదిత్య, గీతూ రాయల్, సూర్య,అర్జున్, సుదీప, చలాకీ చంటి. ఆరోహి, నేహా, అభినయశ్రీ. షానీ సాల్మన్‌లు పాల్గొన్నారు.విన్నర్‌గా నిలిచిన రేవంత్ అదృష్టవంతుడని చెప్పాలి.ఆడియన్స్ ఓటింగ్‌లో శ్రీహన్‌కు స్వల్పంగా అధిర ఓట్లు వచ్చాయి. పోటీ నుంచి తప్పుకుని టైటిల్‌ను శ్రీహన్ సునాయాసంగా రెవెంత్‌ను గెలిపించారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.76 కోట్లు
మరణాలు-66.71 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 172
మరణాలు - 1

**తెలంగాణలో**
తాజా కేసులు-4
మృతులు -0

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:18/12/22

| DAY - SINGAM SERIES Dr No:165 | DAY - KUIL SERIES Dr No:165 |
|---|---|
| 1st Prize Rs.100000/- 551284 | 1st Prize Rs.100000/- 232528 |
| 2nd Prize Rs.7000/- 42411 | 2nd Prize Rs.7000/- 08393 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06854 08195 25606 27531 38698 | 18426 28985 56673 61569 66233 |
| 44540 59641 63154 90693 97205 | 74419 80282 85773 92948 95077 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1923 1982 3323 3422 3771 6555 8297 | 0197 1243 3333 3398 6953 6955 7369 |
| 9145 9230 9529 | 7522 9615 9805 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2981 3250 3542 3641 4080 4633 5866 | 0530 2694 4494 5978 7038 7194 7319 |
| 7640 8443 9519 | 8141 8347 8955 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1765 2881 4203 5816 7547 8819 | 0073 0962 2366 3925 6158 7109 8287 |
| 0266 1826 2904 4303 5843 7560 9130 | 0202 1142 2416 4048 6174 7116 8512 |
| 0280 1899 2922 4333 5962 7570 9306 | 0309 1208 2552 4344 6182 7301 8613 |
| 0309 1919 2970 4386 6013 7622 9319 | 0506 1343 2589 4398 6210 7635 8618 |
| 0703 1942 3112 4399 6116 7871 9456 | 0520 1357 2680 4421 6343 7756 8661 |
| 0825 1986 3131 4418 6130 7993 9535 | 0567 1635 2903 4780 6444 7778 8984 |
| 0961 2078 3149 4588 6217 8130 9660 | 0578 1691 3090 4839 6535 7811 9195 |
| 1175 2240 3226 4961 6290 8156 9827 | 0608 1703 3118 4951 6539 7865 9537 |
| 1196 2246 3559 5064 6348 8238 9855 | 0693 1799 3170 5011 6630 7936 9655 |
| 1222 2247 3681 5233 6372 8489 9928 | 0709 1801 3263 5260 6642 7951 9702 |
| 1225 2533 3731 5255 6537 8570 | 0753 1828 3311 5299 6771 8117 |
| 1254 2623 3750 5258 6759 8608 | 0766 1877 3600 5335 6853 8128 |
| 1290 2626 3818 5315 6795 8634 | 0775 2058 3833 5558 6862 8146 |
| 1358 2686 4006 5356 7043 8684 | 0872 2260 3858 5953 6885 8228 |
| 1367 2747 4056 5789 7312 8799 | 0950 2281 3922 6038 6947 8268 |

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:18/12/22

| DAY - ROSA SERIES Dr No:165 | DAY - DEER SERIES Dr No:165 |
|---|---|
| 1st Prize Rs.100000/- 716236 | 1st Prize Rs.100000/- 842895 |
| 2nd Prize Rs.7000/- 93349 | 2nd Prize Rs.7000/- 90006 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10427 35437 45250 47266 52226 | 14316 17146 48349 68142 68558 |
| 56678 59160 67560 77066 94877 | 69190 73340 77390 84129 89964 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1637 3504 4197 5286 5736 8098 9118 | 0127 0435 0795 2997 4141 5256 6962 |
| 9388 9462 9862 | 7234 9568 9706 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1142 1788 5616 6348 7043 7339 8009 | 1075 1399 1634 3348 3517 3965 5562 |
| 8151 9429 9852 | 7033 8662 9056 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0233 1920 3699 5330 6244 7781 9005 | 0017 1690 3047 4001 5465 6829 8708 |
| 0245 2004 4018 5355 6251 7874 9021 | 0104 1691 3049 4215 5640 6894 8804 |
| 0266 2036 4061 5421 6539 7960 9069 | 0134 1766 3102 4344 5673 6920 9165 |
| 0441 2120 4137 5430 6576 7996 9126 | 0196 1791 3111 4392 5701 7209 9209 |
| 0473 2129 4252 5568 6740 8073 9128 | 0217 1985 3139 4593 5843 7311 9224 |
| 0541 2144 4389 5663 6991 8166 9206 | 0230 2001 3215 4796 5964 7523 9279 |
| 0557 2256 4465 5712 6998 8224 9467 | 0271 2204 3237 4861 6075 7572 9323 |
| 0728 2353 4496 5777 7259 8270 9521 | 0334 2374 3251 4948 6170 7683 9400 |
| 1108 2385 4580 5804 7322 8282 9801 | 0740 2453 3518 5040 6193 7933 9481 |
| 1336 3009 4703 5882 7389 8334 9882 | 0807 2654 3555 5049 6250 7960 9987 |
| 1361 3055 4754 5942 7405 8522 | 1014 2656 3626 5133 6259 8123 |
| 1394 3065 4808 5948 7511 8808 | 1307 2802 3643 5257 6403 8139 |
| 1419 3081 5190 5975 7528 8851 | 1366 2902 3789 5364 6493 8525 |
| 1600 3200 5202 6019 7535 8888 | 1387 2905 3885 5377 6521 8686 |
| 1679 3262 5300 6049 7711 8997 | 1513 3020 3887 5386 6775 8691 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:18/12/22

| DAY - THANGAM SERIES Dr No:165 | DAY - VAIRAM SERIES Dr No:24 |
|---|---|
| 1st Prize Rs.100000/- 676847 | 1st Prize Rs.50000/- 437619 |
| 2nd Prize Rs.7000/- 94113 | 2nd Prize Rs.7000/- 82037 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01449 12195 15352 18952 22258 | 20469 41716 71739 72865 74810 |
| 26978 28346 29422 32786 51199 | 77603 85531 89897 92067 95196 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2552 2968 4778 4788 5697 8160 8736 | 2009 2631 3554 4400 4463 4913 5025 |
| 9464 9546 9957 | 5745 7623 8709 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1302 1807 2145 5117 5712 6185 7370 | 0081 1376 1598 2248 3195 3452 3493 |
| 8803 9220 9928 | 5830 7614 9839 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0279 2296 3445 5185 6345 7660 8863 | 0060 1073 2547 3626 5301 7075 8870 |
| 0370 2332 3533 5227 6393 7768 9048 | 0135 1087 2607 4057 5351 7287 8881 |
| 0416 2338 3564 5291 6495 7855 9123 | 0172 1228 2659 4111 5517 7359 8905 |
| 0513 2382 3623 5489 6587 7901 9457 | 0180 1637 2700 4120 5567 7396 8934 |
| 0537 2443 3704 5533 6629 8264 9570 | 0193 1903 2794 4160 5736 7486 9039 |
| 0611 2841 3821 5549 6668 8283 9632 | 0271 1956 2824 4515 5893 7911 9332 |
| 0738 2909 3892 5560 6693 8319 9688 | 0302 2089 2836 4545 5984 7973 9337 |
| 0991 3011 4178 5769 6749 8366 9719 | 0464 2130 2885 4614 6041 8020 9652 |
| 1370 3026 4287 5823 6887 8571 9796 | 0496 2151 2963 4720 6089 8124 9693 |
| 1467 3091 4289 5869 7094 8575 9881 | 0688 2176 2979 4801 6233 8189 9929 |
| 1476 3099 4410 5969 7224 8599 | 0771 2222 3013 4884 6265 8210 |
| 1533 3191 4474 5972 7400 8617 | 0904 2270 3372 4963 6623 8243 |
| 1705 3205 4509 6012 7440 8713 | 0925 2302 3461 4970 6777 8324 |
| 1872 3366 4556 6206 7452 8758 | 0959 2472 3549 5028 6781 8436 |
| 2002 3373 4645 6316 7462 8785 | 0972 2477 3561 5128 6918 8714 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:18/12/22

| DAY - NALLANERAM SERIES Dr No:165 | DAY - MANI SERIES Dr No:24 |
|---|---|
| 1st Prize Rs.50000/- 344636 | 1st Prize Rs.50000/- 926267 |
| 2nd Prize Rs.7000/- 51493 | 2nd Prize Rs.7000/- 89069 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03301 10359 45482 54622 63948 | 05369 16926 19181 32722 43913 |
| 64793 71407 81705 93678 95270 | 47360 54485 59268 60829 66601 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0193 1161 1243 1492 3211 5160 5548 | 1334 1342 2357 4025 4075 7997 8147 |
| 5712 6333 7374 | 9510 9753 9842 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0391 0697 0960 2410 2633 2928 3199 | 0009 0773 1814 2933 3924 4837 5589 |
| 7077 8822 9480 | 6843 8566 8678 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1679 2961 4201 5844 7542 8891 | 0047 1912 3228 4975 6365 7392 9041 |
| 0249 1874 3017 4326 5932 7573 8955 | 0186 2068 3289 4993 6430 7425 9113 |
| 0273 2041 3256 4327 6130 7628 9014 | 0203 2075 3324 5025 6533 7444 9172 |
| 0374 2196 3283 4488 6516 7673 9199 | 0292 2179 3507 5223 6624 7552 9220 |
| 0540 2203 3328 4558 6550 7676 9303 | 0360 2225 3850 5617 6810 7752 9275 |
| 0619 2215 3362 4629 6711 7805 9399 | 0417 2452 3922 5782 6862 7803 9424 |
| 0838 2228 3546 4767 6804 7902 9492 | 0441 2514 3933 5812 6865 8243 9556 |
| 0880 2261 3566 4792 6871 8023 9725 | 0695 2518 4256 5891 7047 8289 9570 |
| 0906 2622 3606 4940 6950 8072 9812 | 0913 2544 4313 6093 7066 8403 9776 |
| 1170 2690 3656 5007 6987 8148 9900 | 0948 2570 4433 6112 7085 8557 9906 |
| 1314 2693 3712 5409 7155 8297 | 1214 2579 4584 6151 7155 8558 |
| 1405 2790 3739 5419 7255 8734 | 1561 2581 4633 6209 7206 8631 |
| 1443 2826 3998 5542 7283 8749 | 1618 2935 4658 6224 7209 8654 |
| 1633 2839 4143 5753 7309 8825 | 1640 3019 4726 6315 7328 8749 |
| 1650 2912 4146 5806 7450 8826 | 1715 3053 4768 6329 7363 9013 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:18/12/22

| DAY - KUMARAN SERIES Dr No:165 | DAY - VISHNU SERIES Dr No:165 |
|---|---|
| 1st Prize Rs.50000/- 928309 | 1st Prize Rs.50000/- 652630 |
| 2nd Prize Rs.7000/- 35528 | 2nd Prize Rs.7000/- 42200 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11592 11851 12599 28399 41486 | 10329 16909 19429 20922 26528 |
| 50957 55726 77902 78491 95763 | 31176 63196 71762 84066 88014 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0742 1153 1249 1396 3287 3907 5175 | 0143 0641 0747 0976 1618 1640 2307 |
| 5669 8225 9509 | 2725 2947 3183 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1094 1116 1813 2441 4757 6492 7649 | 0726 2653 2801 2858 3214 3862 5560 |
| 7974 8709 9525 | 7153 7518 8362 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0033 1763 4340 5075 6427 8067 8874 | 0235 1373 2700 3755 5444 7081 8836 |
| 0229 1907 4365 5152 6522 8149 8879 | 0347 1549 2805 3763 5499 7527 9102 |
| 0600 2082 4402 5326 6608 8165 8887 | 0443 1686 3001 3799 5513 7625 9413 |
| 0773 2166 4443 5649 6610 8244 9053 | 0485 1787 3003 3973 5649 7695 9443 |
| 0819 2346 4545 5856 6715 8285 9156 | 0623 1794 3012 4431 5974 7857 9486 |
| 0909 2589 4558 5867 6816 8301 9329 | 0682 1961 3065 4470 6153 7929 9660 |
| 0977 2676 4566 5911 6854 8359 9338 | 0707 1984 3114 4503 6169 8037 9678 |
| 1142 2962 4695 6100 6978 8392 9358 | 0720 2132 3137 4537 6207 8128 9804 |
| 1200 3543 4702 6197 7163 8420 9554 | 0787 2299 3208 4550 6234 8143 9814 |
| 1263 3861 4715 6225 7204 8555 9997 | 0907 2354 3268 4576 6287 8254 9825 |
| 1404 3862 4732 6247 7296 8616 | 1013 2393 3276 4629 6408 8287 |
| 1510 3962 4864 6298 7541 8665 | 1192 2427 3370 4744 6441 8289 |
| 1595 3993 4892 6351 7583 8693 | 1226 2520 3589 4751 6449 8316 |
| 1633 4134 4936 6384 7756 8702 | 1265 2581 3744 5167 6492 8326 |
| 1679 4253 4944 6393 7757 8810 | 1314 2693 3746 5177 6815 8342 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:18/12/22

| SWARNALAXMI SERIES Dr No:165 | DAY - LION SERIES Dr No:24 |
|---|---|
| 1st Prize Rs.50000/- 948969 | 1st Prize Rs.50000/- 371421 |
| 2nd Prize Rs.7000/- 83624 | 2nd Prize Rs.7000/- 93834 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15266 26190 26925 37454 48636 | 14503 25102 36780 47604 58249 |
| 59509 61301 72764 83928 94502 | 69393 71717 82432 93677 93902 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1113 1522 1556 3040 4473 5252 6110 | 0271 0382 0957 1756 4601 4809 5513 |
| 6688 7097 7363 | 6372 6660 8497 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0567 0979 2083 2869 2875 3244 4230 | 1662 2112 4780 6783 7348 8162 8226 |
| 5339 5579 8928 | 9105 9108 9363 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1640 3174 4713 6044 8054 9120 | 0019 1496 3469 4680 6407 8053 9308 |
| 0155 1727 3231 4778 6331 8099 9156 | 0042 1595 3509 4849 6408 8055 9374 |
| 0477 1856 3269 4873 6474 8225 9176 | 0205 1800 3538 5320 6518 8064 9668 |
| 0523 1859 3320 5049 6565 8230 9409 | 0299 1886 3613 5352 6610 8186 9694 |
| 0683 1895 3510 5117 6801 8255 9555 | 0428 1973 3627 5429 7140 8239 9766 |
| 0715 2089 3686 5366 6821 8382 9592 | 0490 1985 3630 5446 7143 8244 9814 |
| 0828 2233 3718 5486 6847 8429 9662 | 0545 2196 3647 5746 7151 8327 9840 |
| 0830 2279 3752 5582 6849 8470 9731 | 0804 2340 3680 5781 7168 8352 9847 |
| 0850 2398 3833 5609 6899 8499 9862 | 0993 2493 3755 5891 7402 8479 9925 |
| 0985 2811 3942 5763 6941 8560 9981 | 1010 2710 3861 5911 7469 8737 9928 |
| 1157 2913 4094 5841 7059 8681 | 1129 2824 4194 5960 7534 8957 |
| 1234 2952 4216 5872 7116 8715 | 1232 2960 4205 6211 7709 9064 |
| 1286 2995 4358 5916 7199 8863 | 1370 2986 4423 6231 7798 9125 |
| 1569 3041 4571 5918 7265 8917 | 1382 3046 4525 6270 7896 9165 |
| 1637 3110 4662 6009 7457 9009 | 1435 3406 4679 6323 7996 9272 |

# తిరుమలలో రీ ఫండ్..అయోమయం!

## గదులు ఖాళీచేసినా వారంరోజులకూ జమకాని నగదు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలకు వచ్చిన భక్తులు వసతి కోసం బుక్‌చేసుకున్న గదులకు సంబంధించి నగదు రీఫండ్ విషయంలోభక్తులు అయోమయం చెందుతున్నారు. గదులు ఖాళీచేసి వారం రోజులైనా భక్తుల బ్యాంకు అకౌంట్‌లలోనికి రీఫండ్ నగదు జమ కావడం లేదనే ఫిర్యాదులు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓ వైపు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, పాలకమండలి సామాన్య భక్తులకు సౌకర్యాల కల్పనలో పెద్దపీట వేస్తున్నా, తిరుమలేశుని దర్శనాలు సులభతరం చేసినా గదులు పొందిన భక్తులు డిపాజిట్ నగదు రీఫండ్‌కోసంఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తోందని అధికశాతంమంది భక్తులు చెబుతున్నారు. గదులు ఖాళీచేసిన 48గంటల్లో సంబంధిత భక్తుల బ్యాంకు అకౌంట్‌కు రీఫండ్ నగదు జమ చేయడం జరుగుతుందని, అందుకు తగిన విధంగా టిటిడి ఒప్పందం కుదుర్చుకున్న ఓ బ్యాంకుకు ఆదేశాలు కూడా ఇచ్చింది. ఇదే విషయంగా తరచా "డయల్ యువర్ ఇఒ"కు పలువురుభక్తులు అడిగిన ప్రశ్నలకు కూడా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానం ఇవ్వడం జరుగుతుంది. భక్తులు గదులు ఖాళీచేసిన 48గంటల్లో వారివారి బ్యాంకు ఖాతాల్లోకి (గదుల కోసం డిజిటల్ పేమెంట్స్ చేసిన ఏటిఎం (డెబిట్/క్రెడిట్‌కార్డు)కార్డుదారుల అకౌంట్‌కు నగదు జమ చేయబడుతుందని ఇఒ వివరించారు. ఏదేని సాంకేతిక కారణాలు తప్ప మిగిలిన సమయాల్లో ఈ రీఫండ్ విషయం త్వరగానే జరిగేలా టిటిడి ఆదేశాలిచ్చింది. అయితే సంబంధిత బ్యాంకు తప్పిదమో లేక భక్తుల బ్యాంకు అకౌంట్‌కు నగదు జమకావడంలో బాగా జాప్యం జరుగుతోందనే భక్తుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. సాధారణంగా తిరుమలకు వచ్చిన భక్తులు సామాన్యభక్తులనుంచి ధనవంతుల వరకు కూడా వారివారి స్థోమతను బట్టి




గదులు బుక్‌చేసుకుంటారు. గదులు పొందిన భక్తులు తిరుమలకు వచ్చిన తరువాత తమ ఇష్టదైవాన్ని దర్శించుకున్నాక 24గంటల్లో గదులు ఖాళీచేయడం జరుగుతుంది. ఇలా 50 రూపాయల అద్దె గదుల నుంచి 100, 150, 250, 500, 1000రూపాయుల గదుల నుంచి 6,800రూపాయల వరకు గదుల అద్దెలు ఉన్నాయి. 50,100,250 రూపాయలు గదుల అద్దెకు 500 రూపాయలు డిపా జిట్ స్వీకరిస్తుంటారు. ఈ డిపాజిట్‌ను గది ఖాళీచేసిన 48గంటల్లో సంబంధిత భక్తులకు తిరిగి జమచేయాలి. ఇలాగే 1000 రూపాయలు అద్దె గదులకు అంతే స్థాయిలో 1000 రూపాయలు డిపాజిట్ స్వీకరిస్తున్నారు. ఆపై ధరలున్న అతిధిగృహాలు, విశ్రాంతి భవనాలు అద్దెగదులకు అంతే ధరలతో డిపాజిట్ స్వీకరిస్తారు. ఈ వివరాలన్నీ టిటిడి ఇడిపి విభాగంలో నమోదవుతుంది. ఈ వివరాలు పొందుపరిచిన తరువాత గదులు ఖాళీ అయిన 48గంటల్లో డిపాజిట్ జమచేయాలి. అయితే చాలావరకు భక్తులకు తక్కువ మొత్తంలో డిపాజిట్ నగదు కూడా వారంరోజులు , ఆపై రెండు వారాలు సమయం కూడా పడుతుందని భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. గతంలో డిపాజిట్ నగదు తిరిగి చెల్లించడంలో కొన్ని తప్పిదాలు, బ్యాంకుల ద్వారా జాప్యాన్ని నివారించడానికి టిటిడి ఏకంగా డిపాజిట్ నగదును మినహాయించింది. కేవలం గదుల అద్దెనగదు మాత్రమే భక్తుల నుంచి వసూలుచేసేది. దీనివల్ల ప్రతి భక్తుడు గదిని పొందిన తరువాత ఖాళీచేసిన సమయంలో సంబంధిత విభాగం రిసెప్షన్ కార్యాలయాల వద్ద గది తాళంచెవి ఇచ్చేస్తే అక్కడి సిబ్బంది పరిశీలించి ఖాళీ అయ్యిందని నమోదు చేస్తారు. దీంతో భక్తులు ప్రశాంతంగా తిరిగి వారివారి గమ్యస్థానాలకు చేరుకునేవారు.

**డిపాజిట్‌తోనే భక్తుల సమస్య!:** దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చేభక్తులు ఉన్నంతలో వడ్డీకాసులవాడి మొక్కులు చెల్లించుకుని దర్శించుకుందామని ప్రతి భక్తుడు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వస్తుంటాడు. సామాన్యభక్తుల నుంచి ఉన్నతవర్గం భక్తులు కూడా తమ కష్టాలు తీరిన వెంటనే ముడుపు చెల్లించుకోవడానికి తిరుమలకు వస్తారు. వచ్చిన భక్తులు ఇక్కడ వసతికోసం గదులకు అద్దెతోబాటు ఇప్పుడు డిపాజిట్ కూడా చెల్లించాల్సి ఉంది. గతంలో నగదు రూపంలో స్వీకరించే టిటిడి గత రెండేళ్లుగా డిజిటల్ పేమెంట్ విధానంలో పూర్తిగా భక్తుల నుంచి క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా అవసరమైన నగదు స్వీకరిస్తున్నారు. ఇలా జరిగే లావాదేవీల్లో భక్తులు గదులు ఖాళీచేసిన వారం,రెండు వారాలకు కూడా డిపాజిట్ నగదు జమకావడం లేదనేది భక్తుల నుంచి వినిపిస్తున్న వ్యాఖ్యలు. మరింతగా టిటిడి భక్తులకు వీలైనంత త్వరగా డిపాజిట్ నగదు తిరిగి జమచేసేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

## వైఎస్సార్సీ అరాచకాలతో రాష్ట్ర ప్రజలు విలవిల

### అన్నా క్యాంటీన్లను సైతం తగలబెడుతోంది: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్‌రెడ్డి అండ్‌కో అరాచకాలతో ప్రజలు విలవిల్లాడుతున్నారని ఏపి టిడిపి అధ్యక్షుడు కింజారపు అచె ్చన్నాయుడు విమర్శించారు.మాచర్లలో టిడిపి చేపట్టిన ఇదేం ఖర్మ కార్యక్రమంపై వైసీపీ చేసిన దమనకాండ మరువకముందే చెన్నేకొత్తపల్లిలో మరో దుశ్చర్యకు వైసిపీ నాయకులు ఒడిగట్టడం దుర్మార్గం అన్నారు.తాడేపల్లి నుండి మారుమూల పల్లెల వరకు పులివెందుల ఫ్యాక్షనిజం వైరస్‌లా సోకిందనడానికి ఈ దాడులే నిదర్శనం అన్నారు.గతంలో టిడిపి అధికారంలో ఉండగా వైసీపీ అనేక కార్యక్రమాలు నిర్వహించింది. ఆ కార్యక్రమాలకు టిడిపి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత కల్పించిందన్నారు. కానీ నేడు టిడిపి చేపడుతున్న కార్యక్రమాలపై పాల్గొంటున్న కార్యకర్తలపై వైసీపీ నేతలు,కార్యకర్తలు దాడులు,హత్యలకు దిగడం ఫ్యాక్షనిస్టుల పాలనకు నిలువెత్తు నిదర్శనం అన్నారు.తాజాగా సత్యసాయి జిల్లా,చెన్నేకొత్తపల్లి మండలం,గువ్వల గోందంపల్లిలో మాజీమంత్రి పరిటాల సునీత నిర్వహించిన రైతుకోసం టిడిపి పాదయాత్రలో పాల్గొన్న ఆటోడ్రైవర్ గోపాల్‌కు చెందిన ఆటోను తగులబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.టిడిపి జెండా కట్టినందుకు ఆటోను తగులబెట్టి గోపాల్ కుటుంబ ఆదాయ వనరును నాశనం చేయడాన్ని నిరసిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలోపోలీసు వ్యవస్థ పూర్తిగా ఏకపక్షంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదం అన్నారు.పోలీసులు ఇప్పటికైనా స్పందించి గోపాల్ ఆటోను తగులబెట్టిన వైసీపీ దుండగులను అరెస్టు చేసి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.తెనాలిలో పేదలకు మూడు పూటలా కడుపునింపుతున్న అన్నా క్యాంటిన్లపైన వైసీపీ కార్యకర్తలు,నాయకులు విషం చిమ్ముతు న్నారన్నారు.అదీ చాలక నేడు అన్నా క్యాంటన్‌ను తగులబెట్టి రాక్షసానందం పొందుతున్నారని విమ ర్శించారు.జగన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చిన వెంటనే పేదవాడి కడుపుకొట్టాడని ఆరోపించారు. టిడిపి శ్రేణులు స్వచ్ఛందంగా పెడుతున్న అన్న క్యాంటీన్లను కూడా వైసీపీ నేతలు ఓర్చుకోలేక తెనాలిలోని అనన క్యాంటిన్‌ను తగులబెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తెనాలిలో పోలీసులు నిర్లక్ష్యంవల్లే అన్న క్యాంటిన్ తగులబెట్టడానికి కారణమని స్థానికులు చెబుతున్నారని ఆరోపించారు.పోలీసులకు చిత్తశుద్ది ఉంటే ఇప్పటికైనా అన్నా క్యాంటిన్‌ను తగులబెట్టిన దుండగులను అరెస్తు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.జగన్‌రెడ్డి గద్దెదిగితేనే రాష్ట్ర ప్రజలకు రక్షణ, భద్రత ఉంటుందని అచ్చెన్నాయుడు విమర్శించారు.

## బస్సులు దగ్ధం ఘటనపై విచారణ

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ విద్యాధరపురం ఆర్టీసీ బస్సు డిపోలో రెండు బస్సులు పూర్తి దగ్ధమైన ఘటనపై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఎండి విచారణకు ఆదేశించారు. ఘటనకు కారణాలపై ఈ విచారణలో నిర్ధారిస్తారు, విజయవాడ విద్యాధరపురంలో ఆర్టీసీ డిపోలో నిన్న రెండు బస్సులు దగ్ధమైనాయి.అయితే ఆ సమయంలో బస్సులో ఎవ్వరు లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరుగలేదు.ఈ ఘటన తీవ్ర సంచలనం కలిగించింది.సీఎన్జీ గ్యాస్ లీకేజీతో ఈ బస్సులు దగ్ధమైనట్లు అధికారులు అభిప్రాయ పడ్డారు. సకాలంలో అక్కడ వున్న సిబ్బంది స్పందించడంతో బస్సులు ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా నివారించగలిగారు.ఈ ఘటనతో ఆర్టీసీ వర్గాలు ఉలిక్కిపడ్డాయి,అయితే బస్సులు దగ్ధం కావడంపై ఆర్టీసీ అధికారులు వాస్తవాన్వేష ణలో భాగంగా విచారణకు ఆదేశించారు.డిపోలు గ్యాస్ నింపడం,ఇతరంశాలకుసంబంధించి భద్రత చర్యలు కట్టుదిట్టం చేసారు.ఘటనపై కొన్ని కార్మిక సంఘాలు విచారణ కోరాయి.ఈక్రమంలో అంతర్గత విచారణకు అధికారులు ఆదేశాలు జారీ చేసారు. విద్యాధరపురం ఆర్టీసిడిపోలో కార్మికభద్రతాచర్యలు ముమ్మరం చేయాలని ట్రేడ్ యూనియన్లు కోరుతున్నాయి.

## సకల జీవరాశులు సంక్షేమంగా ఉండాలి

### తిరుమలలో ముగిసిన శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** పలు దేశాల్లో కరోనా మహమ్మారి తిరిగి వ్యాపిస్తున్నట్లు సంకేతాలు అందుతున్న నేపథ్యంలో ప్రపంచ మానవాళితో బాటు సకల జీవరాశులు ఆయురా





రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించి శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం నిర్వహించడం జరిగిందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. కరోనా మహమ్మారి ప్రజలనుంచి దూరంగా వెళ్ళాలని, సకల జీవరాశులు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవదేవుడు ఏడుకొండలవాడిని ప్రార్థిస్తూ తిరుమలలోని ధర్మగిరి వేదవిజ్ఞానపీఠంలో చేపట్టిన విశ్వశాంతి మహాయాగం ఆదివారం మహాపూర్ణాహుతితో ముగిసింది. లోకక్షేమం కోరుతూ తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు 21మంది రుత్వికులతో, 7 హోమగుండాలలో ఈ యాగం నిర్వహించారని పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి ఉద్ఘాటించారు. లోకకల్యాణం కోసం చేసే ఇలాంటి యాగాల వల్ల అద్భుతమైన ఫలితాలు అందుతాయని, ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులందాలని పెద్దజీయర్,చిన్నజీయర్ స్వాములు ఆకాంక్షించారు. విశ్వశాంతి మహాయాగం లో ముందుగా విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, అగ్నిప్రణయనం, కుంభారాధన, ఉక్తహోమాలు, కలశాభిషేకం నిర్వహించారు. ఆ తరువాత రుత్వికులను సన్మానించి తీర్థప్రసాదం అందించారు. అంతకుముందు ధర్మగిరిలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణశేషాచలదీక్షితులు, వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఐటి జిఎం సందీప్, విజిఒలు బాలిరెడ్డి, గిరిధర్, అర్చకులు పాల్గొన్నారు.

**శ్రీవారికి బంగారుకంఠాభరణం సమర్పణ:** ఆదివారం ఉదయం తిరుమల ధర్మగిరిలో జరిగిన శ్రీనివాస విశ్వశాంతి మహాయాగంలో పాల్గొన్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు అనంతరం శ్రీవారి ఆలయం చేరుకున్నారు. ఉదయం వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలతరెడ్డి తయారుచేయించిన 2.12గ్రాముల బంగారు కంఠభరాణాన్ని ఆలయంలోపల డిప్యూటీ ఇఒ రమేష్‌బాబుకు అందజేశారు. ఈ కంఠాభరణాన్ని శ్రీదేవి సమేతబంగారు కంఠాభరణాన్ని స్వామివారికి సమర్పించరు. తిరుమలలో విశ్వశాంతి మహాయాగం విజయవంతంగా ముగియడంతో ఈ కానుక సమర్పించామని ఛైర్మన్ తెలిపారు. తిరుమలలో ఇప్పటి వరకు జరగని ఈ యాగాన్ని తాము నిర్వహించడం తమ అదృష్టమని అన్నారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణానదిలో గల్లంతయిన మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది.నదికి సరదా వెళ్ళి మృత్యువు పాలైన అయిదుగురు విద్యార్థుల మృతదేహాలను ప్రకృతి విపత్తుల నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో నది నుంచి వెలికి తీసారు.ఈ విషాద ఘటనపై సీఎం జగన్ ఆరా తీసారు.ఘటన పట్ల ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయకచర్యలు,నష్టపరిహారం తదితరంశాలపై అదికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నదిలోకి పిల్లలును అనుమతించవద్దని ఆయన ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.తగిన భద్రత చర్యలు లేకుండా విద్యార్థులను నది నీటిలోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిరంతరం ఘాట్‌లు,గట్టులవద్ద నిఘా ఉంచాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలను మానిటరింగ్ చేస్తుంటే ఇటువంటి దురదృష్టకర పరిస్థితులురావని సీఎంజగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం.మృతులకుటంబాలకు సహాయం విష యంలో అధికారులుస్పందించాలని సీఎం ఆదేశించారు.

## ధార్మిక వికాసానికి కృషి చేస్తున్న ప్రధాని మోడీ

### దేశం సురక్షితం,సుభిక్షంగా ఉండాలి: తిరుమలలో కేంద్రమంత్రి రేణుకసింగ్



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రధాని నరేంద్రమోడీ ధార్మిక వికాసానికి ఎంతో కృషి చేస్తున్నారని , దేశం సురక్షితంగా ఉండాలని, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు కేంద్ర గిరిజన వ్యవహారాల సహాయమంత్రి రేణుకసింగ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక గిరిజన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని, గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసి బడ్జెట్ కేటాయించారనే విషయాలు ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర ద్వారా తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయక్రీడా పోటీలు 2022 ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని తిరుమలకు వచ్చానన్నారు. ఈ క్రీడల్లో పాల్గొన్న గిరిజన క్రీడాకారులు ఉత్సాహం చూపడం శుభపరిణామమన్నారు. ఆజాదీకా అమృత మహోత్సవ్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 511 పంచాయతీలు గుర్తించబడ్డాయని, వాటి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాలసమయంలో ఆమె ఆలయంలోనికి చేరుకుని వెంకన్ననుదర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో ఉన్న కేంద్రమంత్రిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్‌నాయక్ ,జిల్లా గిరిజన సంక్షేమ, సాధికార ఇన్‌ఛార్జి అధికారి చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

## బాణాసంచాకు పెట్టిన ఖర్చు భోజనాలకు పెట్టలేరా?

### మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రసాభస



అంబాజీపేటలో జరిగిన ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో వైసీపీ కార్యకర్తను వెనక్కు గెంటుతున్న ఎమ్మెల్యే గన్‌మెన్

**అంబాజీపేట,డిసెంబరు 18, ప్రభాతవార్త:** దక్కించుకున్న పదవుల ప్రమాణ స్వీకారోత్సవంలో నాయకులుండగా,భోజనాలు అందరికీ అందలేదంటూ కార్యక్రమానికి వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు చిందులు తొక్కారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో ఆదివారం జరిగిన స్థానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారో త్సవంలో ఈ ఘటన చోటుచేసుకుంది.నూతన పాలకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులుగా పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,ఛైర్మన్-వేటుకూరి వెంకటరాజు,వైస్ ఛైర్మన్ -నాగవరపు నాగరాజులతో పాటు మరో 18 మంది సభ్యులుగా నియమితులయ్యారు.స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అధ్యక్షతన అట్టహాసంగా జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పినిపే విశ్వరూప్, అమలాపురం ఎంపీ చింతా అనురాధ, రాజ్యసభ సభ్యులు పిల్లి సుబాష్ చంద్రబోస్, అంబాజీపేట,అయినవిల్లి మండ లాలలోని వైసీపీకి చెందిన ప్రజాప్రతి నిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,పాలకవర్గ సభ్యుల బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాలకవర్గంలోని ఎక్కువ మంది డైరెక్టర్లు తమకు మద్దతుగా ఆయా గ్రామాలకు చెందిన వైసీపీ శ్రేణులు, బంధువులు,స్నేహితులతో కలిసి మార్కెట్ యార్డుకు వచ్చారు.దీంతో ఒకరికి తెలియకుండా ఒకరు ఆహ్వానాలు అందించి జన సమీకరణ చేసారు.దీంతో అంచనాలు తారుమారు కావడంతో తొలుత తయారు చేయించిన భోజనాలు సగం మందికే సరిపోయాయి.జనం ఎక్కువంది కావడం ఆహార పదార్థాలు లేకపోవడంతో ఆకలికేకలు వినిపించాయి. చేసేదేమీ లేకపోవడంతో అన్నం (వైట్ రైస్),చింతపండు చారును ఆదరాబాదరగా తయారుచేచి వడ్డించారు.ఆకలిని తట్టుకోలేనివారు కొంత మంది తినగా,కొంతమంది కాళీగా ఉన్న కూర (మాం సం) గిన్నెలను ఊడ్చుకుని తిన్నారు.కొంత మంది నిర్వాహకులను బహిరంగంగానే దుర్భాషలాడుతూ వెనుతిరిగారు.పరిస్థితిని స్వయంగా గమనించిన వైసీపీ కార్యకర్త సభావేదిక వద్దకు వెళ్ళి నాయకులపై చిందులు తొక్కాడు.దీంతో ఆ కార్యకర్తను అడ్డగించబోయిన ఎమ్మెల్యే గన్‌మెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సభావేదినపై నుండి ఆ కార్యకర్తను గన్‌మెన్ బలంగా వెనుకకు తోసివేసాడు.దీంతో మళ్లీ రసాబాస జరగడంతో కార్యక్రమాన్ని కొద్దిసేపు ఆపివేసారు.పిలుపులో అత్యుత్సాహం చూపించి,పెట్టులో పిసినారితనం కనబర్చారని వైసీపీ నాయకులు బహిరంగంగానే విమర్శించారు.



## వారాంతంలో కనిపించని రద్దీ

### సర్వదర్శనానికి 15గంటలు

**తిరుమల,డిసెంబర్ 18 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోభక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. వారాంతపుకావడం ఆదివారం సెలవు అయినా వెంకన్న దర్శనానికి భక్తులు మోస్తరుగా ఉన్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లతో భక్తులు పరిమితంగా చేరుకున్నా సకాలంలో స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. స్వామివారి సర్వదర్శనానికి ఆదివారం మధ్యాహ్నానికి 15గంటలు సమయం కేటాయిస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి నాలుగుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 52వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. లడ్డూల కోసం భక్తులు బారులు తీరారు.




## నటరాజ పూజతో తిరుపతిలో శ్రీకృష్ణదేవరాయ సంగీత, సాహిత్య,నృత్యోత్సవాలు ఆరంభం

**తిరుపతి,డిసెంబర్ 18 ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో సాంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేసేలా రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఆధ్వర్యంలో తిరుపతిలో 32వ వార్షిక శ్రీకృష్ణదేవరాయ సంగీత సాహిత్యనృత్యోత్సవాలు ఆరంభమయ్యాయి. ఆదివారం ఉదయం 11గంటలకు మహతి కళాక్షేత్రంలో నటరాజ పూజ,శ్రీవేంకటేశ్వరస్వామి కళాపూజతో చిన్నారులు నృత్యపోటీలు మొదలయ్యాయి. రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి నేతృత్వంలో కళాకారులు కెఎన్ రాజా, సిద్దేంద్రశర్మ, జిఎన్ కోటి, సుబ్రమణ్యంరెడ్డి, చంగారెడ్డి, ఇరమునిశేఖర్, కళాకారులు పాల్గొన్నారు. తొలుత వందే జగద్గురుం, నమామి శ్లోకంతో, నటరాజ స్వామి ఆరాధనతో ఈ నృత్యోత్సవాలు ప్రారంభించారు. మూడురోజుల పాటు జరగనున్న ఈ శ్రీకృష్ణదేవరాయ సంగీత సాహిత్యనృత్యోత్సవాలులో పెద్దసంఖ్యలో కళాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటిచెప్పనున్నారు. 20వ తేదీ నృత్యోత్సవాల ముగింపు రోజున కళాకారులకు బహుమతులు, సేవామూర్తులకు పురస్కారాలు అందించనున్నట్లు గోపీనాథరెడ్డి తెలిపారు.

## సమస్యలు పరిష్కరించండి

### ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్



**విజయవాడ, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఏపి విఆర్‌వో అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పనిఒత్తిడి కారణంగా చాలామంది రెవెన్యూ అధికారులు గుండెపోటుతో చనిపోవడం, కొంత ఆత్మహత్యలకు పాల్పడడం, విధి నిర్వాహణలో యాక్సిడెంట్‌లకు గురికావడం జరుగుతున్నదని, ఈ విషయాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకురాగా, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడానికి తహాశీల్దారు కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేసి వినతి పత్రాలు అందచేయడం జరిగినది. కానీ కొంతమంది స్వార్థపరులు తప్పుడు నివేదికలు ఇచ్చి గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్‌లు ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించకుండా గ్రామ సచివాలయాల్లో బయోమెట్రిక్ హాజరు వేయడం లేదని సిఎంవో ఆఫీసు నోట్ ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం గతంలో మాకిచ్చిన ప్రమోషన్ చానెల్ జీవో నెం.154, సర్వీస్ రూల్స్ అమెండ్‌మెంట్ జీవో నెం.64, కారుణ్య నియామకాల జీవో నెం.658లు ఇచ్చినందుకు సిఎంకు కృతజ్ఞతలతో ఎన్నో ఇబ్బందులకోర్చి 90శాతం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నప్పటికి కొంతమంది విఆర్‌వోలు సమయంతో సంబంధం లేకుండా విధులు నిర్వర్తించడం జరుగుతోందన్నారు. రైసు మిల్లుల దగ్గర టైమ్‌తో సంబంధము లేకుండా పనిచేస్తున్న విఆర్వోలకు కస్టోడియన్ ఆఫీసర్ విధులు తప్పించాలని కోరుతున్నామన్నారు.

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న విఆర్‌వో పోస్టులను అర్హులైన విఆర్‌ఏలతో వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారానికి మా రాష్ట్ర సంఘాన్ని చర్చలకు ఆహ్వానించి మా సమస్యలు పరిష్కరించవలసినదిగా అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ బిహెచ్.రవీంద్రబాబు, జనరల్ సెక్రటరీ ఎం.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వెల్‌నెస్ కేంద్రాలకు హ్యాండ్ వాష్ స్టాండ్లు

### అల్లూరు జిల్లా వైద్యాధికారి జమాల్ బాషా

**రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో 140 హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో రోగులు శుభ్రత ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా వైద్యాధికారి జమాల్‌బాషా తెలిపారు. హెల్త్‌వెల్‌నెస్ సెంటర్ల(సబ్‌సెంటర్లు) వచ్చే రోగులు చేతులు శుభ్రతకు యూనిసెఫ్ ఆధ్వర్యంలో కేర్ సంస్థద్వారా హేండ్ వాష్ స్టాండ్లు మంజూరు అయ్యి పిహెచ్‌సిలకు చేరాయన్నారు. వాటిని హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు వద్ద ఏర్పాటు చేస్తారన్నారు. సబ్బుతో చేతులు కడుగుదాం.. జబ్బులకు దూరంగా ఉందాం అనే నినాదమే యూనిసెఫ్ లక్ష్యమన్నారు. మండలాల వారీగా వివరాలను డియంఅండ్‌హెచ్‌ఓ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో అనంతగిరి 8, అరకువేలి 4, చింతపల్లి మండలానికి 9, దుంబ్రిగూడ 5, గంగరాజు మాడుగుల 7, జి.కె.వీధి 12, హుంకుంపేట 6, కొయ్యూరు 6, ముంచింగిపుట్టు..6, పాడేరు 9, పెదబయలు 4, రంపచోడవరం 6, రాజవొమ్మంగి 10, గంగవరం 3, దేవీపట్నం 4, మారేడుమిల్లి 3, వై.రామవరం 6, విఆర్ పురం 3, ఎటపాక 3, చింతూరు 6, కూనవరం 2 ఇవ్వడం జరిగిందన్నారు.

రంపచోడవరం డివిజన్‌కు 40 హేండ్ వాష్ స్టాండ్లు మంజూరు అయ్యాయని అడిసినల్ డియంఅండ్ హెచ్‌ఓ అనూష తెలిపారు. ఆశ్రమపాఠశాలలకు 100 కావాలని రంపచోడవరం ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే ప్రతిపాదించారని అనూష వెల్లడించారు.



పిహెచ్‌సిలకు చేరిన హ్యాండ్ వాస్ స్టాండ్లు

## వచ్చే ఫిబ్రవరి 9 నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం ఆరంభం

**విజయవాడ,డిసెంబర్18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పుస్తక మహోత్సవం వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 నుంచి 19 వరకు జరుగనున్నది.ఏటా ఈ ఉత్సవాలు జనవరిలో స్వరాజ్ మైదానంలో జరుగుతాయి.అయితే ఈ ఏడాది వీటిని ఫిబ్రవరి నెలకు మార్చారు.విజయవాడ పుస్తక మహోత్సవం కోసం ఏటా లక్షల సంఖ్యలో ప్రజలు ఎదురు చేస్తారు.విలువైన గ్రంథాల లభ్యతతో పాటు, అనేక మంది ప్రముఖులతో సమీక్షలు,పుస్తకావిష్కరణలు ఈ ఉత్సవాల్లో చోటు చేసుకుంటాయి.హైదారాబాద్ బుక్‌పెస్టివల్ తరువాత అంతటి గుర్తింపును పొందిన ఈ ఉత్సవాలకు పలు ప్రాంతాల నుంచి పుస్తక ప్రియులు తరలివస్తారు.ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చోటు చేసుకుంటాయి.ఏటా నిర్వహించే అంబేద్కర్ స్వరాజ్ మైదానంలో ఈ ఏడాది అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు,స్మృతివనం పనులు జరుగుతున్న దృష్ట్యా ఈ ఉత్సవాలను ప్రభుత్వ పాలిటెక్నిక్ మైదానంలోకి మారి ్చనట్లు పుస్తక మహోత్సవ కమిటీ సమన్వయకర్త ఎమ్మెస్కో విజయ్‌కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు. మహోత్సవంలో స్టాల్స్ ఇతరంశాల గురించి త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బుక్‌పెస్టివల్ కమిటీ అధ్యక్షుడు టి.మనోహర్‌నాయుడు గౌరవాధ్యక్షుడు బి,బాబీ ్జ, ప్రధాన కార్యదర్శి సాయిరాంకోశాధికారి కె,రవి తదితరులు పాల్గొన్నారు.

వార్త


మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం.

-బాబా సాహెబ్

# పుతిన్‌లో పెరుగుతున్న 'అణు'కాంక్ష!

ఉక్రెయిన్‌పై కొనసాగిస్తున్న దండయాత్రలో ఆదేశం రష్యాకు కొరకరాని కొయ్యగా మారడంతో అధ్యక్షుడు పుతిన్‌కు అసహనం పెరుగుతోంది.నగరాలకు నగరాలే ధ్వంసం అయ్యాయి. కీలక నగరాలు కొన్నింటినీ రష్యా స్వాధీనం చేసుకున్నప్పటికీ తిరిగిప్రతిదాడుల్లో ఉక్రెయిన్ తన పరం చేసుకుంటున్నది. ఈ ఏడాది ఫిబ్రవరి 24వ తేదీనుంచి ప్రారంభించిన ఈ యుద్ధకాండ ఎప్పటికి ముగుస్తుందో ఎవ్వరికీ తెలియకుండాఉంది. ఆధునిక నియంత పోకడలతో ఉన్నపుతిన్ తక్షణమే యుద్ధాన్ని విరమించాలని, యూరోపియన్ యూనియన్ దేశాలు, అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి రాజ్యాలు ముక్తకంఠంతో డిమాండ్‌చేస్తున్నా రష్యా తన పట్టును మాత్రం వీడటంలేదు. ఇప్పటికే మారియోపోల్, మెలిటోపోల్, క్రిమియా, డాన్‌బాస్, డొనెట్స్క్, లుహాన్స్క్, ఖెర్సన్,సుమి, ఒడెస్సా, చెర్నిహివ్ వంటి నగరాలను రష్యా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.రాజధాని క్యీవ్‌ను అదుపులోకి తీసుకునేందుకు రష్యా బలగాలు యత్నిస్తున్నా ఉక్రెయిన్‌దళాలు శక్తివంచన లేకుండాపోరాడుతున్నాయి. ఈక్రమంలోనే అనారోగ్యంతో బాధపడుతూ బంకర్లలోకి వెళుతున్నట్లు వెలువడుతున్న వార్తలు ఒకింత పుతిన్‌కు అసహనం పెంచుతున్నాయి. గడచిన పదినెలలుగా కొనసాగుతున్న యుద్ధం ఇప్పటికీ ఒక కొలిక్కిరాకపోవడం,ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకోలేకపోవడం వంటి అంశాలు అంతర్జాతీయంగా తన ప్రతిష్టకు భంగకరం అనిభావించారోఏమోకానీ పుతిన్ ఇపుడు ఏకంగా అణ్వాయుధాన్ని బయటకు తీస్తున్నట్లు విశ్వసనీయ కథనాలు వెలువడుతున్నాయి. ఉక్రెయిన్‌లో కొన్ని నగరాలు తమ చేతికివచ్చినట్లే వచ్చి చేజారిపోవడం కూడా పుతిన్‌లో ఆగ్రహాన్ని, కసిని పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉక్రెయిన్ యుద్ధం పర్యవేక్షిస్తున్న సైనికాధికారిని కూడా మార్చివేసిన పుతిన్ ఇపుడు ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనంకోసం అవసరమైతే తనవద్ద ఉన్న అత్యంతశక్తివంతమైన అణ్వాయుధాన్ని ప్రయోగించాలని యోచిస్తున్నట్లు సమాచారం.ఈ క్షిపణి 1945 మధ్య కాలంలో జరిగిన రెండోప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సైన్యం జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై విడిచిన అణుబాంబుకంటే 12 రెట్లు శక్తివంతమైన అణుక్షిపణిని ప్రయోగించాలని చూస్తున్నట్లు అమెరికా, ఇతర పాశ్చాత్యదేశాల నిఘా వేగులు సమాచారం అందించారు. 1945 ఆగస్టు 6వ తేదీ బి29 బాంబర్ యుద్ధవిమానం ద్వారా హిరోషిమాపై ఈ బాంబును ఆనాడు అమెరికా సైనికులు వదిలారు. 35వేలమంది అక్కడికక్కడే మరణించగా మరో 70వేల మంది అణు ప్రభావానికి గురై చిత్రవధనుఅనుభవిస్తూ మరణించినట్లు నాటి నివేదికలే చెపుతున్నాయి. ఇపుడు కేవలం ఒక చిన్న దేశం స్వాధీనంకోసం రష్యా అధ్యక్షుడు పడుతున్న తాపత్రయం కొలిక్కిరాకపోవడంతో ఆయనలో అనారోగ్యంతోపాటు అసహనం,ఆగ్రహాన్ని పెంచుతున్నట్లు తెలుస్తోంది.రష్యా అణుక్షిపణి బరువు 46వేల టన్నులయితే12వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదిస్తుంది. అంటే రష్యాకనుక ఈ క్షిపణి ప్రయోగిస్తే మొత్తంయూరోపియన్ యూనియన్‌లోని అన్ని దేశాలకు ఈప్రభావం ఉంటుంది. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిపేలోడ్ 500 కిలోటన్నులు. ఇపుడున్న క్షిపణిని ప్రయోగించే సామర్థ్యంతో ఉంటుంది. ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో ఊహించని సవాళ్లు ఎదుర్కొన్న రష్యా అధ్యక్షుడు ఒకేసారి ఈ క్షిపణిని ప్రయోగించి ధ్వంసంచేసే వ్యూహాలకు పదునుపెడుతున్నట్లు సమాచారం. రష్యావద్ద ఇప్పటివరకూ ఆరువేలవరకూ అణువార్‌హెడ్‌లున్నాయి. వాటిలో 1246వరకూ వినియోగించినా మరిన్ని శక్తివంతమైన అణువార్ హెడ్‌లున్నాయి. అణుశక్తితో నడిచే ఆయుధ సంపత్తి రష్యా సొంతం అందుకే నాటోదేశాల కూటమి మొత్తం ఏకమై రష్యాను వ్యతిరేకించినా పుతిన్ ఎక్కడా ఒక్క అడుగుకూడా వెనక్కివేయడంలేదు. అనారోగ్యకారణాలతో రష్యాలోని ఉరల్‌పర్వతాల్లోని తూర్పుప్రాంతంలో ఏర్పాటుచేసిన విశాలమైన బంకర్‌లో గడిపేందుకు నిర్ణయించుకున్న పుతిన్‌ఆరోగ్యమాచారం గోప్యంగాఉంచారు. నిజానికి ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించినప్పటినుంచీ పుతిన్‌ఆరోగ్యం క్షీణిస్తోందన్న మాటనిజమే. ప్రముఖులతో భేటీ సమయంలో ఆయన చేతులు కూడా వణుకుతున్నట్లు అంతర్జాతీయ నిఘాసంస్థలు పసిగట్టాయి. వీటన్నింటిని పుకార్లుగానే కొట్టిపారేసిన రష్యా అధ్యక్షభవనం అధికారులు పుతిన్ బంకర్‌లోకి వెళ్లే అంశాన్ని కూడా గోప్యంగానే ఉంచుతున్నారు. రానురాను ఉత్కంఠ పెంచుకుని, అసహనం పెరుగుతుండటంతోనే అనారోగ్యం పెరుగుతున్నదని గుర్తించిన పుతిన్‌సత్వరమే తానుఉక్రెయిన్‌యుద్ధానికి ముగింపు పలకాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఏకంగా అత్యంత శక్తివంతమైన అణుక్షిపణిని ప్రయోగించి ఒకేసారి ఉక్రెయిన్‌ను ధ్వంసం చేసి తన గుప్పెట్లోకి తీసుకోవడమే అన్న భావనతో ఉన్న పుతిన్‌కార్యాచరణను అమెరికా,బ్రిటన్,ఫ్రాన్స్ ఇతరయూరోపియన్ దేశాలు ఏస్థాయిలో ప్రతిఘటిస్తాయో అంచనాలకు కూడా కష్టమే. ఇప్పటివరకూ ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకపోయినా నాటో,ఇతర అగ్రరాజ్యాల వైఖరి అణుశక్తి వినియోగాన్ని రెచ్చగొట్టేవిధంగా ఉందని ఇటీవల రష్యా మంత్రులు చూచాయగా సంకేతాలిచ్చారు.అందుకు అనుగుణంగా పుతిన్‌ఆలోచనలు కూడా అలాగే ఉన్నాయి. అదేజరిగితే కేవలం ఉక్రెయిన్‌కే కాదు మొత్తంఐరోపాకూటమిలో ఉన్న అన్నిదేశాలకు ఈ అణుశక్తిప్రభావం వ్యాప్తి చెందే ప్రమాదం లేకపోలేదు. చర్చలు, దౌత్యపరంగా పరిష్కరించుకోవాలని సూక్తులు చెపుతున్న దేశాలిప్పుడు భవిష్యత్తులో రష్యా అనుసరించే వ్యూహాలపై కన్నేసి ఆ నిర్ణయాన్ని ఉపసంహరింపచేయకపోతే మరో ప్రపంచ వినాశనానికి దారితీస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే.



అవిలా సెయింట్ థెరిస్సా

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం, ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర తిలక్

# ప్రజావాక్కు



## మద్దతు ఎలా ఇచ్చారు?

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టాన్ని సరిగా తయారు చేయని కారణంగా అనేకప్రశ్నలు సమాధానం లేనివిగా మిగిలిపోయాయని కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ రాజ్యసభలో వ్యాఖ్యానించారు. మరి అంత లోపభూయిష్టంగా తయారు చేసిన బిల్లుకు బిజెపి ఎలా మద్దతు ఇచ్చింది? గత తొమ్మిది సంవత్సరాలుగా ఆ లోపాలను సరిదిద్దకుండా ఇప్పుడు నంగనాచి కబుర్లు చెప్పడం సిగ్గుచేటు కాదా. లోపాలు సరే, ఇచ్చిన హామీలు మాటేమిటి? రాజధాని విషయంలోనూ కేంద్రం వైఖరి పూర్తిగా బాధ్యతారాహిత్యంగాఉంది.విభజనపైనా,విభజన అంశాలపైనా సుప్రీంకోర్టులో పిటిషన్లు విచారణ దశలో ఉన్నాయి. పార్లమెంట్‌లో చెప్పినవిధంగానే సుప్రీంకోర్టుకు చెప్పగలరా? విభజన అంశం, ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన నష్టం విషయంలో ప్రధానమంత్రి నుంచి ప్రతి బిజెపి నాయకుడు బూటకపు వాగ్దానాలు, దాటవేత సమాధానాలు తప్పితే జరిగిన నష్టాన్ని సరిదిద్దే చిత్తశుద్ధి లేశమాత్రం కానరావడం లేదు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అసంబద్ధ వ్యాఖ్యలు!

రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సమైక్య రాష్ట్రం మా విధానమంటూ మీడియా ముందుకు రావడంసరికాదు. వారు కేవలం ప్రభుత్వానికి సలహాదారు మాత్రమే! విభజన హామీలు,నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమై కొత్త కొత్త వివాదాలు అసంబద్ధ అసందర్భ వ్యాఖ్యలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. వారు ఏ హోదాతో ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు? ప్రభుత్వం న్యాయస్థానాలకు ఒక విధంగా చెప్పడం, మరల మీడియా ముందుకు వచ్చి పొంతనలేని వ్యాఖ్యలు,వితండ వాదన చేయడం విచిత్రంగా ఉంది. వీరు ప్రభుత్వ ప్రతినిధా లేక వైకాపా ప్రతినిధా? ప్రజలకు న్యాయస్థానాలకు జవాబుదారీ ఎవరు? సజ్జల గారి వ్యాఖ్యలపై గవర్నర్ ప్రభుత్వం నుంచి వివరణ కోరాలి!.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రజలపై భారం ?

తొంభైఎనిమిది శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్యమంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలు చేయలేదు సరికదా. ప్రజలపై పలురకాల పన్నులు విధించి మోయలేని భారం మోపారు.ఇసుక, మద్యం,డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్‌ఛార్జీలు, ఇంటి పన్నులతోసహా అన్నీ పెంచేశారు. ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాల కంటే చాలా అధికంగా ఉంది.

-ఎన్.సయ్యద్, భూపాలపల్లిజిల్లా

## మానవీయ కోణం ఏది?

రాష్ట్రంలో ముఖ్యమంత్రి అధికార పార్టీ సభలకు సుదూర ప్రాంతాల నుంచి ప్రజలను బలవంతంగా తరలిస్తున్నారు. రాకుంటే అలా రానివారికి సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని మరీ బెదిరిస్తున్నారు. తీరాఆయా సభలకు వచ్చిన వారికి సరైన భోజనం కాదు కదా కనీసం మంచినీళ్లు కూడా సమకూర్చడం లేదు.అలా సభలకు వచ్చిన వారి కుటుంబాల్లో పిల్లలు, వృద్ధుల ఆలనా, పాలనా చూసే వాళ్లు ఉండరు. ఈ సభలకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తాన్ని పురమాయిస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఖర్చుకు లెక్క లేదు. జవాబుదారీ ఎవరో తెలియదు! ప్రజలకు మంచి చేస్తే వాళ్లే తరలివస్తారు! ఇలా బలవంతంగా తరలించితే మొదటికే మోసం వస్తుంది!

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

## గుజరాత్‌లో స్పీడ్, హిమాచల్‌లో బ్రేకు

గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీఎన్నికల ఫలితాలు ఊహించినట్టే ఉన్నాయి. కానీ గెలుపు స్థాయి ఎవరూ ఊహించలేనిది. గుజరాత్‌లో ఆరుసార్లు వరుస విజయాలు నమోదు చేసి అధికారం కొనసాగిస్తున్న బిజెపికి ఏడోసారి కూడా పీఠం ఖాయం అని తెలుస్తూనే ఉన్నా ఇంత ఘన విజయం సాధిస్తుందని బహుశా ఆపార్టీ నేతలు కూడా ఊహించిఉండరు. 182 సీట్లకు 156 సీట్లు కైవసం చేసుకోవడం ఆరాష్ట్ర చరిత్రలోనే తొలిసారి. ప్రధాని మోడీ పట్ల ఆ రాష్ట్ర ప్రజలు చూపిన ఆదరణ. తమ బిడ్డ ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నాడని తమ గ్రామస్తులంతా గంపగుత్తుగా ఓట్లేసిన రీతిలో ప్రధాని వెనుక ఆ రాష్ట్రం బలంగా నిలిచింది. దానికితోడు కాంగ్రెస్ పార్టీ మొదటే చేతులెత్తేసింది. ప్రచారంలో,ఎన్నికల నిర్వహణలోఎక్కడా ప్రభావం చూపలేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## గణాంకాలు వెల్లడించాలి

విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ సమీక్షలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఒక లక్ష మూడువేల కుటుంబాల్లో 80వేల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లు గణాంకాలు వెల్లడించారు. నిజానికి ఇలా గత ప్రభుత్వంలో కూడా పేద కుటుంబాల వారు లబ్ధిపొందారు. అయితే గతంలో లేని విధంగా ప్రభుత్వ పన్నుల బాదుడు మాత్రం మొత్తం లక్షా మూడువేల కుటుంబాలపైన పడింది. ప్రజలకు ఇస్తున్న ఉచితాల కంటే ప్రజల నుంచి వసూలుచేస్తున్న పన్నుల భారం రెట్టింపు పైమాటే. ముఖ్యమంత్రి గారు ఆ గణాంకాలు కూడా వెల్లడిస్తే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి.

-జి.అరవింద్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నత్తనడకలో 'మన ఊరు-మన బడి'

**రాష్ట్ర ప్రభుత్వం సర్కారీ బడుల రూపురేఖలు మార్చాలనుకున్న గొప్ప ఆశయం, సంకల్పం అద్భుతం. కానీ ఆచరణలోకి వచ్చేసరికి క్షేత్రస్థాయిలో పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఈపథకానికి ప్రభుత్వం కల్పించిన ప్రచార స్థాయిలో పనులు జరగకపోవడంతో విద్యార్థుల విలువైన బోధన కాలాన్ని సద్వినియోగం చేయడానికి ఆటంకంగా మారింది. వేసవి సెలవుల్లో పనిచేయకపోవడం భావ్యమా! కనీసం ఇప్పటికైనా ఆ బృహత్తర పథకం నత్తనడకన సాగడానికి ఉన్న అడ్డంకులను అధిగమించేలా ప్రభుత్వం సమీక్షలు జరిపి నిధులను విడుదల చేయాలి. సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తపరచాలి. ఎక్కడ అవినీతికి తావులేకుండా పనుల్లో నాణ్యతను పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు ధీటుగా మెరుగులుదిద్ది లక్ష్యాన్ని చేర్చాలి. ప్రభుత్వబడుల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థుల వారి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.**



మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రం పాఠశాల విద్యలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్ది మరింత ప్రగతి సాధించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా 'మన ఊరు- మనబడి' కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం 2021 మార్చి బడ్జెట్ సమావేశాల సందర్భంగా దీనిని ప్రకటించింది. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో మన ఊరు, మన బడిగాను, పట్టణ ప్రాంతాల్లో మన బస్తీ, మనబడిగాను రూపొందించబడింది. ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తూ పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. గత కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వపాఠశాల విద్యావ్యవస్థను పట్టిపీడిస్తున్న అనేక సమస్యలు పరిష్కారం చేయడానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందనేలా ప్రాచుర్యం కల్పించారు. విద్యావ్యవస్థలో అరకొరగా ఉన్న మౌలిక వసతులు, వనరులను సంపూర్ణంగా అందించడం, పాఠశాల భవనాలు, తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం, విద్యార్థుల అన్ని అవసరాలను తీర్చినప్పుడే విద్యావ్యవస్థ బలోపేతమవుతుందనేది వాస్తవం. అలా సర్వతోముఖాభివృద్ధితో పాఠశాలలో ఆకర్షణీయ వాతావరణం కల్పిస్తే విద్యార్థులను బడివైపు రప్పించుకోవడానికి తోడ్పడతాయని ప్రభుత్వం భావిస్తుంది. అభ్యసన ప్రగతికి, చదువుల్లో మెరుగైన ప్రమాణాలు సాధించుటకు ఇవి ఎంతగానో తోడ్పడతాయని విశ్వసిస్తుంది. ఈ పథకాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో మూడుదశల్లో చేపట్టి, మూడు సంవత్సరాలకు గాను రూ.7,289.62 కోట్ల ఖర్చుతో ఆధునీకరించడానికి నిధులను కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అలా మొదటి విడతలో 2021-22 సంవత్సరంలో ప్రతి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలనుండి అధిక విద్యార్థుల నమోదు కలిగిన 9123 (35 శాతం) పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.3,497.62 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించింది. అదే విధంగా మిగిలిన పాఠశాలలో రెండు, మూడవ విడతలలో ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలనుకుంది. ఈ అభివృద్ధి పనులను పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్.ఎం.సి) చేపట్టాల్సి ఉంది. ఈ పథకం కింద చేయాల్సిన పనులు 12రకాలు అవి నిరంతర నీటి సరఫరాతో మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుదీకరణ, తాగునీరు, ఫర్నిచర్, రంగులువేయడం, పెద్ద,చిన్న తరహా మరమ్మత్తులు చేయడం, గ్రీన్‌బోర్డులు, ప్రహరీ గోడలు, వంటగదుల నిర్మాణం, శిథిల భవనాల స్థానంలో నూతన గదులు, భోజనశాలలు, డిజిటల్ సౌకర్యాలు. ఈ కార్యక్రమం లక్ష్యం 26,065 ప్రభుత్వ బడుల్లో వసతులు మెరుగుపరచడం. తొలివిడతలో ఎంపిక చేసిన పాఠశాలలు 9,123. అందులో కలెక్టర్లు పరిపాలన అనుమతులు ఇచ్చినవి 8,823 (96.8) శాతం పనులు ప్రారంభమైనవి 7,211. పనులు పూర్తి చేసినవి 1200. వీటిని పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ శాఖలు పంచాయతీరాజ్, ఆర్‌అండ్ బి, టిఎస్‌ఈడబ్ల్యు, ఐటిడిఎస్, మున్సిపాలిటీ, సాగునీటి పారుదల శాఖలు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు, మనబడి కార్యక్రమం కింద చేపడుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ కార్యక్రమం ప్రకటించిన నాడు అంటే మార్చిలో ఆ వేసవి సెలవులలో పనులు పూర్తిచేసి, విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే సమయానికి అందించాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరకపోవడం చూస్తుంటిమి. అంతేకాకుండా వచ్చే ఏడాది కూడా సంపూర్ణంగా పనులు పూర్తి చేసే పరిస్థితులు



కనుచూపు మేరలో కనిపించడం లేదు. తక్కువ వ్యయంతో చేసే విద్యుత్ పనులే రాష్ట్రంలో ఎక్కువ చోట్ల పూర్తవుతున్నాయి. ఆ తర్వాత క్రమంలో చిన్న మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. మరుగుదొడ్లు, వంటగదులు, ప్రహరీగోడల నిర్మాణ పనులు ఎక్కువ చోట్ల మొదలే కాలేదు. శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదుల స్థానంలో కొత్తవి వస్తాయని ఆశించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవస్థలు తీరకపోవడంతో నిరాశ తప్పడం లేదు. ఏ ఒక్కచోట పెద్దతరహా పనులు ప్రారంభం కాలేదని తెలుస్తుంది. మన ఊరు, మనబడి అంచనా వ్యయం రూ.30 లక్షల లోపు ఉన్న పాఠశాలలో ఎక్కువ చోట్ల ఏదో ఒక పని మొదలుకావడమో లేదా ఆ ప్రయత్నంలో ఉన్నట్లుగా తెలుస్తుంది.ఈ పనులను పాఠశాల విద్యాకమిటీ చైర్మన్లు లేదా కమిటీ తీర్మానించిన వారికి అప్పగించడం జరుగుతుంది. ఈ పథకం కింద రూ 30 లక్షలకు మించితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్లు పిలవాలి. ఇలాంటి పనులు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండువేల వరకు ఉన్నట్లు తెలుస్తుంది. వాటికి కాంట్రాక్టర్లను పిలిచినా ముందుకు రావడం లేదని తెలుస్తుంది. ఇలా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడానికి కారణాన్ని పరిశీలిస్తే చేసిన పనులకు సకాలంలో బిల్లులు ఇస్తారో, లేదోనని వెనుకాడుతున్నట్లుగా కనిపిస్తుంది. మరోవైపు ప్రభుత్వం, అధికారులు నిధుల కొరత లేదని చెప్తున్నా నష్టపోతామనే ఆలోచనలో పడ్డట్టుగా తెలుస్తుంది. ఒక్కో జిల్లాకు రూ.5 కోట్ల నుంచి రూ.10కోట్ల మేరకు నిధులు వచ్చినట్లు తెలుస్తుంది.మార్చి 9న వనపర్తిలో ఈపథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ప్రచార ప్రకటనల తీరుచూస్తే వేసవి సెలవుల్లో పనులు పూర్తి చేసి జూన్‌లో పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి అందిస్తారని అందరూ భావించారు.కానీ ఈ విద్యాసంవత్సరం 2022-23 ఏప్రిల్‌లో ముగిసే నాటికి కూడా ఈ పథకంలోని పనులు పూర్తి అయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. రాష్ట్రంలోని కొన్ని చోట్ల పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరాయి. టెండర్లు ఖరారు కాకపోవడంతో పనులు మొదలు కాకపోవడంతో చెట్ల కింద తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే చిన్నతరహా పనులైన రిపేర్లు, బండలు పరవడంలాంటి పనులు మూలంగా తరగతుల నిర్వహణకు, బోధనకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదిలావుంటే ప్రాథమిక స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ కృత్యాధార బోధన గుణాత్మక విద్యకోసం తరగతి గదుల అవసరం తప్పనిసరి అయి నప్పటికీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఈ పథకం కింద ఎంపికచేసిన పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్, ప్రధానోపాధ్యాయులచే బ్యాంకులో రెండు ఖాతాలను తీయించారు. ఒకటి ప్రభుత్వ నిధుల నిర్వహణకు, రెండవది ప్రజల భాగస్వామ్యం కల్పించడం కోసం దాతలుఇచ్చే నిధులకోసం తెరిపించారు. కానీ ఎక్కడ కూడా దాతలు ముందుకు వచ్చిన దాఖలాలు లేవు. అంతే కాక బడులకు తమ పూర్వీకుల,తల్లిదండ్రుల పేరు పెట్టుకోవడానికి అవసరమైన విరాళాలు లేదా స్థలాలను ఇచ్చే జీవోకు స్పందన కరువైంది. కేవలం ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 10 దరఖాస్తులు మాత్రమే విద్యాశాఖకు అందాయి. ఇందుకోసం పాత జీవో ప్రకా రం రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలుగా ఉన్న దానిని సవరించిన జీవో 2 మేరకు రూ.25లక్షల నుంచి కోటిరూపాయల వరకు పెంచడంతో పాఠశాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కల్పించాలనే సత్సంకల్పానికి, దాతల ఉత్సాహంపై నీళ్లుచల్లినట్లు అయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కారీ బడుల రూపురేఖలు మార్చాలనుకున్న గొప్ప ఆశయం, సంకల్పం అద్భుతం. కానీ ఆచరణలోకి వచ్చేసరికి క్షేత్రస్థాయిలో పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఈపథకానికి ప్రభుత్వం కల్పించిన ప్రచార స్థాయిలో పనులు జరగకపోవడంతో విద్యార్థుల విలువైన బోధన కాలాన్ని సద్వినియోగం చేయడానికి ఆటంకంగా మారింది. వేసవి సెలవుల్లో పనిచేయకపోవడం భావ్యమా! కనీసం ఇప్పటికైనా ఆ బృహత్తర పథకం నత్తనడకన సాగడానికి ఉన్న అడ్డంకులను అధిగమించేలా ప్రభుత్వం సమీక్షలు జరిపి నిధులను విడుదల చేయాలి. సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తపరచాలి. ఎక్కడ అవినీతికి తావులేకుండా పనుల్లో నాణ్యతను పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు ధీటుగా మెరుగులు దిద్ది లక్ష్యాన్ని చేర్చాలి. ప్రభుత్వ బడుల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థుల వారి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

# రైల్వే రాయితీల పునరుద్ధరణకై పునరాలోచన!

చెన్నుపాటి రామారావు

భారతీయ రైల్వేలు ప్రయాణ ప్రగతికి మార్గాలు కాదనలేని నానుడి. అయితే తాజాగా కేంద్రప్రభుత్వ ప్రకటన ప్రధానంగా వయోవృద్ధులను తీవ్రంగా కలచివేసింది. గతంలో అమలైన సీనియర్ సిటిజన్స్ రాయితీలను కొనసాగించలేమని, ఇప్పట్లో సాధ్యంకాదని పార్లమెంటు సాక్షిగా ప్రభుత్వం వెల్లడించింది. ప్రజాక్షేమమే పరమావధిగా ప్రకటిస్తూ, ముందుకెళ్తున్న పాలకులు ఈతరహా రాయితీల విషయమై పట్టించుకోకపోవడంతో సకల జనులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సాధారణ ప్రజానీకానికి ప్రయాణ వాహన నౌకగా కీర్తించబడే రైళ్లలో సీనియర్ సిటిజన్లకు రాయితీలు ఎత్తేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దూరాన్ని, ప్రయాణానుభూతి చౌకగా లభించే సౌకర్యం చేజారటం నివ్వెరపరచింది. సమాజంలోని రకరకాల వర్గాలకు ఎన్నెన్నో మార్గాల్లో రాయితీలు కల్పిస్తున్న ప్రభుత్వం ప్రజలందరికీ ఉపయుక్తమైన చర్యలను నిలిపివేయడమేమిటని ప్రశ్నిస్తున్నారు. రైళ్లలో గతంలో సాధారణ ప్రయాణికుల్ని దృష్టిలో ఉంచుకుని 58ఏళ్లు నిండిన మహిళలకు 50శాతం,60ఏళ్లు నిండిన పురుషులకు 40శాతం రాయితీలు ఇస్తున్నారు. ఈ సౌకర్యం ఎన్నోఏళ్ల నుంచి అమలవుతోంది. కరోనా పుణ్యమాని సీనియర్ సిటిజన్స్‌రాయితీలను నిలిపివేశారు. ఆ పిమ్మట అంతటా సాధారణ పరిస్థితులు నెలకొన్నా రాయితీల పునరుద్ధరణ జరగలేదు. ఇక ఈ రాయితీలవల్ల ప్రభుత్వానికి ఎంతో భారమవుతోందంటూ నిన్నటికి నిన్న రైల్వే మంత్రి సెలవచ్చారు.అయితే ఈభారం కరోనా ముందు కూడా ఉన్నదే అంటూ వయోవృద్ధులు పేర్కొంటున్నారు. ప్రతిమనిషీ ఏదో ఒకరోజున సీనియర్ సిటిజన్ కావడం తప్పదంటున్నారు. ప్రయాణికుల సేవల కోసం ప్రభుత్వం గత యేడాది రూ.59వేల కోట్లు రాయితీ ఇచ్చిందని కేంద్రం చెబుతోంది. అదే సమయంలో ఎప్పటికప్పుడు కొత్త సదుపాయాలు సమకూరుస్తున్నట్లు రైల్వేశాఖ వివరిస్తోంది. అయితే రాయితీల అంశం ప్రయాణికుల సదుపాయాల్లోకి రాకపోవడం శోచనీయమని సీనియర్ సిటిజన్లు సంఘాలు నివేదిస్తున్నాయి. అంతులేని,హద్దుల్లేని కోట్లాది రూపాయలు వెచ్చించి తీసుకొచ్చే ఉచితపథకాల కన్నా ప్రజా బాహుళ్యాన్ని ఆకట్టుకునే, ఆదరించే రాయితీకల్పన మేలని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజలకు లభిస్తున్న రాయితీలు పూర్తిగా రద్దుచేస్తే ప్రజలు ఏం కోల్పోతారో మనకు స్పష్టమవుతోంది. సగటు జీవికి అందుతున్న రైల్వే రాయితీలు భారమవుతున్నాయంటున్న పాలకులు కార్పొరేట్లు, బహుళజాతి సంస్థలకు దేశ సంపదను అప్పనంగా కట్టబెట్టడం లేదా? అనే ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. దీన్ని మేధావులు, మీడియా తులనాత్మకంగా ప్రస్తావించకపోవడం దురదృష్టకరమన్న వ్యాఖ్యలూ వినిపిస్తున్నాయి. గరీబ్ రథ్ పేరిట అప్పట్లో సరికొత్త రైళ్లను సాధారణ, మధ్యతరగతి ప్రయాణికుల కోసం ప్రవేశపెట్టారు. ఎసి బోగీల్లో ప్రయాణిస్తూ చౌకగా గమ్యాలను చేరుకునేలా ప్రణాళికలు రూపొందించారు. జనం కూడా కాస్తంత తక్కువ ధరలోనే టిక్కెట్లుకొని ప్రయాణ అనుభూతిని పొందారు. ఈ తరహాలో వయోవృద్ధులకు రాయితీలిచ్చే సమగ్ర ప్రణాళికను రూపొందించాల్సిన ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇటీవలే వందే భారత్ రైళ్లను దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రధాన మార్గాల్లో ప్రవేశపెట్టింది. రోజూ నడిచే వందలాది రైళ్లలో లక్షలాది మంది సీనియర్ సిటిజన్లు ఉంటారు. అందుకేవారికి దక్కే రాయితీలకోసం ఎదురుచూస్తున్నారు. కరోనా అనంతరం ఈరాయితీల పునరుద్ధరణ కోసం అందరూ డిమాండ్ చేస్తున్నారు. ఆ మధ్య రాయితీల ప్రకటనపై తర్జనభర్జనలు జరు గుతున్నాయని వార్తలొచ్చాయి. వయోపరిమితిని 60 నుంచి 70 ఏళ్లకుపెంచడం, జనరల్ క్లాస్, స్లీపర్ క్లాస్‌లకు మాత్రమే వర్తించేలా ప్రకటన రావచ్చంటూ ఊదరకొట్టారు. అయితే వారం లోనే సీనియర్ సిటిజన్ల రాయితీ ఇప్పట్లో లేదని రైల్వే మంత్రి ప్రకటనలోస్పష్టత ఇచ్చారు. ఏతావాతా పలువురికి ఉపకరించే సీనియర్ సిటిజన్స్ రాయితీల పునరుద్ధరణపై కేంద్రం పెద్ద మనసుతో వ్యవహరించాలి. ●

# మహిళా బిల్లుకు మోక్షం ఎప్పుడు?

ఆడపా నాగ దుర్గారావు

ఆజాదీ కా అమృత్ మహోత్సవం భారతావని కీర్తి చాటుతుంటే ఆకాశంలో సగమైనా అతివలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్న తీరును ప్రభుత్వాలు, పార్టీలు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాయి. లింగ వివక్షకు తావులేకుండా మహిళలకు సమాన హక్కులు కల్పించాల్సిన చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లును దశాబ్దాల తరబడి కుహనా పార్టీలు అడ్డుకోవడం ఆజాదీ అమృత్ మహోత్సవం వేళ చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 17వ లోక్‌సభ శీతాకాల సమావేశాల్లోనైనా మహిళా రిజర్వేషన్ బిల్లు చర్చకు వస్తుందా? ఆమోదం పొందుతుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. దేశంలోని శతాబ్దాల సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతున్న ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఈ బిల్లుపై ఎందుకు ఏకాభిప్రాయం తీసుకురాలేకపోతుందో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. మళ్లీ మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొస్తే మద్దతు ఇస్తామని బలమైన ప్రతిపక్ష పార్టీలు గొంతు విప్పుతున్న వేళ ఆశలు చిగురిస్తున్నాయి.1952 నుండి నేటి వరకు 17లోక్‌సభ ఎన్నికలు పూర్తి చేసుకొని ఘనంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకున్న భారతీయ ప్రజాస్వామ్యంలో మహిళలకు అన్ని రంగాల్లో ఎదురవుతున్న వివక్ష మాదిరిగానే రాజకీయాల్లో మరింత వివక్షను ఎదుర్కొనేలా చేస్తున్నాయి. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిగా మహిళలకు పార్లమెంట్, రాష్ట్రశాసన సభల్లో 33.3 శాతం సీట్లు రిజర్వ్ చేయడానికి ప్రతిపాదిత చట్టం రూపొందించింది.ఈ బిల్లును 12 సెప్టెంబర్ 1996న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అప్పటి నుండి మొదలైన కథ రాజకీయ ఏకాభిప్రాయం లేక అనేకసార్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన మోక్షం కలగలేదు. 2010లో ఎట్టకేలకు రాజ్యసభలో ఆమోదం పొందింది. 15వ లోక్‌సభ కాలపరిమితి ముగిసిపోవడంతో ఆ బిల్లు మనగడలో లేదని చెబుతున్నారు. అయితే 11 ఏళ్ల క్రితం రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లు అప్పటి నుండి రాజ్యసభ రద్దు కానందున మనగడలోనే ఉందని లోక్‌సభలో ప్రవేశపెడితే తాము మద్దతు ఇస్తామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేష్ ప్రకటించారు. గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన కొన్ని పార్టీలు తమవైఖరిలో మార్పు తీసుకోవడం శుభపరిణామంగా చెప్పవచ్చు. సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నేతలు కూడా మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో వ్యతిరేకించగా వారి వైఖరిలో సానుకూలత రావడంతో బిల్లు ముందడగు వేయడానికి దోహదం కలిగే అవకాశం కనిపిస్తోంది. మొదటి లోక్‌సభ కాలంలో మొత్తం 474మంది సభ్యులలో 24 మంది మహిళ సభ్యులు (5 శాతం మాత్రమే ) ఉంటే 15వ లోక్‌సభ-2009 నాటికి 58 మంది మహిళలు ప్రాతినిధ్యం వహించారు.అంటే పెరుగుదల 10.68 శాతం మాత్రమే. దాదాపు ఐదు దశాబ్దాలు దాటిన తర్వాత కానీ లోక్‌సభలో వారిప్రాతినిధ్యం రెట్టింపు కాలేదు. కారణం రాజకీయంగా మహిళలకు రిజర్వేషన్లు లేకపోవడం. మన పార్లమెంట్ ఉభయసభల్లో మహిళా 15 శాతం లోపు ఉంటే అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల సగటు సంఖ్య 8



శాతం లోపు మాత్రమే. ఇటీవల జరిగిన గుజరాత్ ఎన్నికల్లో కేవలం 139 మంది మహిళ అభ్యర్థులు బరిలోకి దిగితే వీరిలో మూడు ప్రధాన పార్టీల నుంచి 38 మందికే టికెట్లు కేటాయించారు. వీరిలో 14 మంది మాత్రమే గెలవగా హిమాచల్‌ప్రదేశ్ ఒకే ఒక్క మహిళ ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. జనాభాలోనూ, ఓటర్ల సంఖ్యలోను సగం దరిదాపు వరకు ఉన్న మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే మరింతగా చట్టసభల్లో వారి ప్రాధాన్యం పడిపోయే అవకాశం ఉంది. మనదేశంలో పాతుకుపోయిన పితృస్వామిక వ్యవస్థ మూలాలు మహిళా బిల్లు గ్రహణానానికి కారణాలుగా కూడా కనిపిస్తుంది. రిజర్వేషన్ల రొటేషన్ విధానాన్ని అవలంభిస్తే పురుష ఎంపిలు తర్వాత పోటీచేయరు. కాబట్టి నియోజకవర్గాల్లో అభివృద్ధిపై దృష్టిసారించరని ఈ బిల్లు వ్యతిరేకులవాదన. మహిళా బిల్లు వలన ఉన్నత వర్గాలకు చెందిన మహిళలు సీట్లు పొందేందుకు దోహదం చేస్తుందని దీనితో పేద, వెనుకబడిన వర్గాల తరగతులు మరింత వివక్షకు గురవుతారనే వాదనలు బలంగా కొందరు వినిపిస్తూ వస్తున్నారు. అయితే అంతిమంగా ఏబిల్లు అయినా చట్టమైనా మెజారిటీ శాతంగా సమాజానికి జరిగే లాభాన్ని అంచనా వేసుకోవాలి.ఆ దిశగా ఆలోచిస్తే మహిళా రిజర్వేషన్ బిల్లు భారతీయ ప్రజాస్వామ్యానికి శోభను చేకూరుస్తుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2021 నాటి జెండర్ గ్యాప్ ఇండెక్స్‌లో 156దేశాల్లో మనదేశం 140వ స్థానంలోఉంది. మహిళా మంత్రుల వాటా 9.1 శాతానికి తగ్గిపోయింది. ఇంటర్‌పార్లమెంట్ యూనియన్ లెక్కల ప్రకారం ప్రపంచంలో మూడు దేశాల్లో మాత్రమే జాతీయ అసెంబ్లీలో కనీసం 50శాతం మంది మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మనదేశానికి ఆను కొని ఉన్న నేపాల్‌లో 34శాతం, పాకిస్థాన్‌లో 20 శాతంలోపు,బంగ్లాదేశ్‌లో 21 శాతం, భూటాన్‌లో 17 శాతం జాతీయ పార్లమెంట్‌లో మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.అఖండ భారతా వనిగా ఘనంగా చెప్పుకొనే మనం మహిళకు చిన్నదేశాలకు ఇస్తున్న కనీసం ప్రాతినిధ్యంకూడా ఇవ్వలేకపోవడం శోచనీయం. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలపాలి. అవసరమైతే బిల్లుతో సంబంధం లేకుండా చట్టసభల్లో రిజర్వేషన్ల బదులు స్వచ్ఛందంగా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి. దక్షిణాఫ్రికా లాంటి దేశంలో పార్టీలు చట్టా లతో సంబంధం లేకుండా నైతిక బాధ్యతను గుర్తెరిగి సగానికి పైగా మహిళలకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తున్నారు.ఈ విషయంలో దేశానికి ఎపి రోల్ మోడల్‌గా నిలుస్తుంది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనమండలి, స్థానిక సంస్థలు, దేవాలయ కమిటీలతో పాటు నామినేటెడ్ పనుల్లో సగానికిపైగా మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడం హర్షణీయ పరిణామం.వీటిలో ఎస్సీ,ఎస్టి, బిసి మైనారిటీ మహిళలకు సింహభాగం కేటాయిస్తూ నామినేటెడ్ పదవులు, ఇతర అవకా శాలు దక్కేలా ముఖ్యమంత్రి జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అవని నుండి ఆకాశం వరకు అన్నింటా వార్డుమెంబర్ నుండి రాష్ట్రపతి వరకు మహిళలు తమ ప్రతిభ కనబరుస్తుంటే ఇంకా మహిళా రాజకీయ రిజర్వేషన్ల బిల్లుపై మీనమేషాలు లెక్కించడం భారతావనికి శోభాయమానం కాదు. క్షేమకరం అంతకంటే కాదు. ●

అమరావతి వార్త



## ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం

విజయవాడ, డిసెంబరు 18, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఏపి వీఆర్‌వో అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పనిఒత్తిడి కారణంగా చాలామంది రెవెన్యూ అధికారులు గుండె పోటుతో చనిపోవడం, కొంత ఆత్మహత్యలకు పాల్పడడం, విధి నిర్వహణలో యాక్సిడెంట్‌లకు గురికావడం జరుగుతున్నదని, ఈ విషయాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకురాగా, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడానికి తహశీల్దారు కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేసి వినతి పత్రాలు అందచేయడం జరిగిందన్నారు. కానీ కొంతమంది స్వార్ధపరులు తప్పుడు నివేదికలు ఇచ్చి గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్‌లు ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించకుండా గ్రామ సచివాలయాల్లో బయోమెట్రిక్ హాజరు వేయడం లేదని సిఎంవో ఆఫీసు నోట్ ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. మా రాష్ట్ర సంఘాన్ని చర్చలకు ఆహ్వానించి మా సమస్యలు పరిష్కరించవలసినదిగా అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ బిహెచ్.రవీంద్రబాబు, జనరల్ సెక్రటరీ ఎం.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే సంక్రాంతి నుండి ఉద్యమం

గుంటూరు అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : జీతాల కోసం ప్రభుత్వ ఉద్యోగులు వేచిచూడాల్సిన దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సంక్రాంతి నాటికి పరిష్కరించకుంటే మరో ఉద్యమానికి శ్రీకారం చూడతామని అమరావతి జేఏసి అధ్యక్షుడు బొప్పరాజు



వేంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఆదివారం ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్రసంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి.ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు,కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ,12వ పిఆర్‌సి అమలు,డిఏ,పిఆర్సి బకాయిలు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.మంత్రులు ఉద్యోగుల సమస్యలపై ఇచ్చిన స్పష్టమైన హామీ నిలబెటుటకోవాలని విజ్ఞప్తి చేశారు.13మంది గల నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఎస్.మల్లేశ్వరరావు,ప్రధాన కార్యదర్శిగా తోట చెన్నప్ప,ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం,ఈగల శ్రీనివాసరావు,బి.వెంకటేశ్వరరావు,ఏఎస్ శ్రీనివాస్,గౌరవాధ్యక్షులుగా మద్దిలేటి,కోశాధికారిగా ఆర్.శ్రీనివాసరావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## సిపి క్రాంతి రాణా టాటా ఆకస్మిక తనిఖీ

విజయవాడ క్రైం,డిసెంబరు 18,ప్రభాతవార్త : భవానీ దీక్షా విరమణల సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేసి పెరిగిన భక్తుల రద్దీ దృష్ట్యా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి అప్రమత్తం చేసారు. ఈ నెల 19వ తేదీ వరకు నగరంలో జరుగుతున్న భవానీ దీక్షా విరమణల సందర్భంగా సీతమ్మవారి పాదాలు,పద్మావతి ఘాట్,భవానీ ఘాట్,పున్నమీ ఘాట్‌లతో పాటు హోమగుండాలు,మాల,ఇరుముడి విరమణ,ప్రసాదం కౌంటర్ ప్రదేశాలను, క్యూలైన్‌లను,ట్రాఫిక్ డైవర్షన్ ప్రదేశాలను శనివారం రాత్రి సిపి క్రాంతి రాణా టాటా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ప్రదేశాల్లో విధులు నిర్వహించే అధికారులను,సిబ్బందిని అప్రమత్తం చేసి ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జర్గకుండా ఉండేందుకు తగు సూచనలు,సలహాలను సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల విరమణ చేసే భవానీ భక్తులకు ఎటువంటివ అసౌకర్యం కల్గకుండా అందరికీ అమ్మవారి దర్శనమయ్యేలాగా,గిరిప్రదక్షణ,హోమగుండాలు,మాల,ఇరుముడి విరమణ ప్రశాంత వాతావరణంలో చేసే విధంగా,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు,తొక్కిసలాటలు జరుగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధుల్లో ఎక్కడా అలసత్వం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. తెల్లవారుజాము వరకు తిరుగుతూ అన్ని బందోబస్తు సెక్షన్‌లలో ఏర్పాటు చేసిన సిసి కెమేరాల ద్వారా భవానీల రద్దీని పర్యవేక్షిస్తూ అవసరమైన సెక్టార్లలో సిబ్బందికి ఆయన తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డిసిపి విశాల్ గున్ని,అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు,ఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి,సెంట్రల్ ఏసిపి ఖాదర్ భాషా,సౌత్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# వైకాపాను అధికారంలోకి రానివ్వం

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



సత్తెనపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టీ అధికారంలోకి రాకుండా చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్ అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ళ గ్రామంలో ఆదివారం జరిగిన కౌలు రైతు భరోసాయాత్ర సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైకాపాను అధికారంలోకి రానివ్వమన్నారు. వైకాపా అధికారంలోకి రాకుండా చూసే బాధ్యత తనదేనన్నారు. రాష్ట్రంలో మళ్ళీ వైకాపా ప్రభుత్వం వస్తే అరాచకాలు ఎక్కువవుతాయన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం తగ్గాలన్నారు. కొంత మంది వైకాపా గాడిదెలు తనపై విమర్శలు చేస్తున్నారని, ఆ గాడిదెల గాండ్రింపులకు తాను భయపడనన్నారు. సత్తెనపల్లిలో ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి నుండి అధికారపార్టీ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఎవరికైనా పెన్షన్ రావాలన్నా, కౌలు రైతు మరణిస్తే ఇన్సూరెన్స్ రావాలన్నా అధికారపార్టీ నాయకులు లంచాలు అడుగుతున్నారన్నారు. ఇటీవల విజయవాడలో వైకాపా నిర్వహించిన బిసి సదస్సు వల్ల బిసిలకు ఒరిగింది ఏమి లేదన్నారు. బిర్యానీకి, రొయ్యల వేపుడికి బిసిలు అమ్ముడుపోరన్నారు. బిజెపి, టిడిపికి అమ్ముడుపోయే కర్మ తనకు లేదన్నారు. నేను తప్పు చేస్తే నా చొక్కా పట్టుకొని అడిగే హక్కు మీకు ఇస్తున్నానన్నారు. నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రి



కావాలనుకుంటే సరిపోదని రాష్ట్ర ప్రజలందరూ అనుకుంటే తాను ముఖ్యమంత్రి అవుతానన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఒక దగ్గరికి చేర్చడమే తన కర్తవ్యమన్నారు. అక్రమాలకు పాల్పడే వైకాపా ప్రభుత్వాన్ని తప్పక ఓడిస్తామన్నారు. జనసేన పార్టీకి అధికారం ఇస్తే అవినీతి జరగకుండా పాలన అందిస్తామన్నారు. తనను తొక్కాలని చూస్తే పైకి లేస్తానన్నారు. తన వారాహి వాహనాన్ని అడ్డుకుంటే తన సత్తా చూపిస్తానన్నారు. 2014 ఎన్నికల్లో మాదిరిగా 2019లో కూడా ప్రతిపక్షాలు అన్ని కలిసి పోటీ చేసినట్లయితే వైకాపా అధికారంలోకి వచ్చేది కాదన్నారు. వైకాపా ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు, రౌడీయిజం పెరిగిపోయాయన్నారు. ఇప్పటివరకు అధికారం అన్నది అణగారినవర్గాలకు అధికారం అందించాలనేదే తన లక్ష్యమన్నారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన పల్నాడులో పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. తాను సమావేశానికి వెళ్తుంటే రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నుండి పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు సైతం అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అదే విధంగా రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుంటే పోలీసులు, అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారన్నారు. సభకు ముందు సత్తెనపల్లి పట్టణానికి వస్తున్న పవన్‌కళ్యాణ్‌ను నందిగం అడ్డరోడ్డు నుండి ధూళిపాళ్ళ గ్రామం వరకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలవర్షం కురిపిస్తూ తీసుకువచ్చారు. సత్తెనపల్లి పట్టణంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. అదే విధంగా ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన బొర్రా వెంకట అప్పారావు పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సాంబశివరావు, నాయకులు తవిటి భవన్నారాయణ, తోట నరసయ్య, గ్రంధి సదాశివరావు, రాజు శ్రీను, కేదారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఉద్యోగుల భవన ఛైర్మన్‌గా రాజుబాబు

విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్త: రవాణా శాఖ ఉద్యోగులు ఏర్పర్చుకున్న సంక్షేమ భవన్‌కు నూతన ఛైర్మన్‌గా యం.రాజుబాబును రవాణా శాఖ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఐ.రఘుబాబు నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆయనతో పాటు కమిటీ సభ్యులు తమ చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని రాజుబాబుకు అందించి అభినందనలు తెలిపారు. స్థానిక బందరు రోడ్డులోని డిటిసి కార్యాలయం సమీపంలో రవాణా శాఖ ఉద్యోగుల సంక్షేమ భవన్‌లో ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు. కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న విషయాలను కూడ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళే విధంగా త్వరలోనే కార్యాచరణ చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు రఘుబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉద్యోగుల సంఘ భవన్‌కు సంబంధించి నూతన ఛైర్మన్‌గా సంఘ జోన్-2 అధ్యక్షులు రాజుబాబును నియమించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారని ఆయన తెలిపారు.వివిధ పనుల నిమిత్తం విజయవాడకు వచ్చిన ఉద్యోగులు ఉండటానికి వీలుగా ఈ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వరి,సహాధ్యక్షులు డి.శ్రీనివాస్,కోశాధికారి ఎం.ఆనంద్‌కుమార్,కార్యనిర్వాహణ కార్యదర్శి జయ ప్రకాష్,ఉపాధ్యక్షులు ఎన్ఆర్ యం రాజు,రాకేష్ మధుకర్,బాలరాజు,సంయుక్త కార్యదర్శి రమాదేవి,అనూరిధ,బినాకుమారి,అనిత,జోనల్‌అధ్యక్ష,కార్యదర్శులు కృష్ణమోహన్ ,శ్రీనివాసరావు ,లక్ష్మీకర్‌రెడ్డి,పైడిరాజు,జోనల్ నాయకులు రాజశేఖర్,రాధాకృష్ణ,భరత్‌కుమార్‌లు పాల్గొన్నారు.



## సేంద్రియ వ్యవసాయంపై అవగాహన అవసరం

### --నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

గుంటూరు విద్య, డిసెంబర్ 18, ప్రభాతవార్త : ప్రజల్లో సేంద్రీయ వ్యవసాయ పద్దతిపై అవగాహన అవసరమని నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.స్థానిక విద్యానగర్‌లోని ఆర్గానిక్ స్టోర్‌ను శ్రీకృష్ణదేవరాయలు,పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావుతో కలసి సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ జీవితం ఎంతో విలువైనదని ప్రజలు ఆనందంగా ఉండాలంటే ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు.సేంద్రీయ పద్దతిలో పండించిన పంటలు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని ప్రజలు సేంద్రీయ వ్యవసాయానికి ఎక్కువ మొగ్గచూపుతున్నారన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్దతుల ద్వారానే మానవ మనుగడ ఆరోగ్యవంతంగా ఉంటుందని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ ఆయోధ్యరామిరెడ్డి తెలిపారు.అత్తులూరి ఆర్గానిక్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ నూతలపాటి సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య పరిరక్షణకు సేంద్రీయ వ్యవసాయమే శరణ్యమన్నారు.వ్యవసాయం అతి ప్రాచీనమైన వృత్తి,మానవాళికి జీవనాధారమైన ఆహారాన్ని అందిస్తుంది.ప్రపంచ దేశాల్లో ఆధునిక వ్యవసాయం రసాయనిక ఎరువులు పురుగుమందులు,తెగుళ్ళ మందులు కలుపు మందులు హార్మోన్లు మరియు జీవ సాంకేతికతోమార్పు చేయబడిన పంటలతో ఆహార పదార్ధాలు పూర్తిగా కలుషితమైన పోయాయి.కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా ప్రజలు క్యాన్సర్,ఊపిరితిత్తులు,కిడ్నీ,రక్తపోటు,గుండెపోటు,మధుమేహం, వంటి అనేక రకమైన వ్యాధులతో బాధపడుతున్నారు.అనారోగ్యకరమైన పరిస్థితుల నుండి రక్షించుకోవడానికి ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ సేంద్రీయ వ్యవసాయంవైపు మొగ్గుచూపుతున్నాయని,ప్రపంచమంతా రోజు రోజుకి సేంద్రియ ఆహారం యొక్క గిరాకీ పెరుగుతుందన్నారు.కార్యక్రమంలో పారిశ్రామికవేత్త చుక్కపల్లి రమేష్,చేబ్రోలు నరేంద్రనాథ్,ఎమ్మెల్సీ డొక్కామాణిక్యవరప్రసాద్,మాజీ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి,నాబార్డ్



ఈడిఎం కార్తీక్,డిపిఎం జెడ్ బి ఎంఎఫ్ పల్నాడు జిల్లా అమలకుమారి,మాజీ హుడా ఛైర్మన్ వణుకూరి శ్రీనివాస్‌రెడ్డి,మధమంచి సతీష్‌బాబు,రేళ్ళ రవి,ఎం.ఆదినారాయణ,రెస్టారెంట్ నిర్వాహకులు యడ్లపల్లి నేతాజీ, జగదీష్ మరియు అత్తలూరు నూతలపాటివారి పాలెం రైతులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలు పార్లమెంటరీ వ్యవస్థకు పెను విఘాతం





గుంటూరు కల్చరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : దేశమంతటా ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే అది పార్లమెంటరీ వ్యవస్థకు పెనువిఘాతం గా మారు తుందని సమైఖ్యస్ఫూర్తిని ప్రమాదం లోనికి నెట్టివేస్తుందని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చాగోష్టిలో వక్తలు అభిప్రాయపడ్డారు.చర్చలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ భారత సమైఖ్య స్ఫూర్తికి సమాధికట్టి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించే వివాదాస్పద జమిలి ఎన్నికల అంశం మరోమారు తెరపైకి వచ్చిందన్నారు.ఒకే దేశం-ఒకే విధానం అంటూ దేశాన్ని క్రమక్రమంగా కేంద్రీకృతంవైపు తీసుకెళ్ళాలని చూడటం మంచిది కాదన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, మల్లేశ్వరరావు, సుబ్బారెడ్డి,మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.




విజయవాడలోఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

పెదనందిపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త : దివంగత డాక్టర్ నందమూరి తారక రామారావు నూతన విగ్రహావిష్కరణ ఆదివారం నర్రా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలోమాజీ మంత్రి మాకినేని పెద్దరత్తయ్య మాటా్లడుతూ నిత్యం రాష్ట్ర పరిస్థితి రావణ కాష్టంలో మారింది ఏ వర్గం కూడా సుఖసంతోషాలతో లేరని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారు.ఎవరికి న్యాయం చేయలేని ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి భ్రష్టు పట్టించారు.ఎవరు మన రాష్ట్రాన్ని కాపాడేది ఎవరు మన గురించి ఆలోచిస్తున్నారని తెలుసుకోవాలన్నారు.టిడిపి జిల్లా పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తిని విజయలక్ష్మి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ సమాజమే దేవుళు్లరా కదలిరా అని పిలుపునిచ్చిన గొప్ప మహానుభావుడు మన ఎన్టీఆర్ నారా చంద్రబాబు నాయుడు 2014ఎలక్షన్‌లో అమరావతి



ప్రాంతాన్ని రూపురేఖలు మారే్చ ప్రయత్నంలో 2018ఎలక్షన్‌లో ఒక్కచాన్స్ ఒక్క చాన్స్ అని అమరావతి అనేది ఒక బ్రాండ్ దానిని చెడగొట్టడం కోసం బాధుడే బాదుడు లాగా మార్చారన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సీఎం జగన్ లేక సజ్జల అసలు ఎవరు సీఎం అని మన బాధలు ఎవరికి చెప్పుకోవాల్లో కూడా తెలియదన్నారు. ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, .తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు బాపట్ల నియోజకవర్గ పరిచారకులు ఇనగంటి జగదీష్ బాబు , మాజీమంత్రి మాకినేని పెద్దరత్తయ్య,నర్రా బాలకృష్ణ,ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు,ఎనగంటి జగదీష్ బాబు,శ్రీకాంత్,రాజేష్,తెలుగు యువత అధ్యక్షులు హర్ష,చినబాబు,వినోద్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వైద్య సేవలు అభినందనీయం: మేయర్ కావటి


గుంటూరు మెడికల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : శివారు ప్రాంతకాలనీల్లో నివసించే నిరుపేదల ఆరోగ్య సంరక్షణకు విశేష కృషి చేస్తున్న యువనారీస్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయమని గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు పేర్కొన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి జన్మదిన వారోత్సవాలను పురస్కరించుకొని యువనారీస్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్,హోప్‌విన్ హాస్పటల్ సంయుక్తాధ్వర్యంలో స్థానిక బాలాజీ నగర్‌లోని శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్యశిబిరం జరిగింది.ఈ సందర్భంగా మనోహర్ నాయుడు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం జగన్ బడ్జెట్లో అత్యధిక శాతం నిధులు కేటాయించి,ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లక్షలాది మంది పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారన్నారు.యువనారీస్ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ నిర్వాహకురాలు,సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ షమా సుల్తానా మాట్లాడుతూ జీవనశైలి మార్పులతో ఆరోగ్యసమస్యలు తలెత్తుతున్నాయన్నారు.ఈ క్రమంలో మహిళలు తమ ఆరోగ్య



పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్ నజీరుద్దీన్ దంపతులను ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల,వైకాపా తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి నూరి ఫాతిమా,డాక్టర్ నజీరుద్దీన్,డాక్టర్ రాహుల్‌రెడ్డి,డాక్టర్ సాంబశివరావు,3వ వార్డు కార్పొరేటర్ పోలవరపు జ్యోతి,9వ వార్డు వైకాపా ఇన్‌చార్జి రాచమంటి భాస్కర్,హోప్‌విన్ హాస్పటల్ మేనేజర్ నాగేశ్వరరావు పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త

## తెదేపా నేత ఖాదర్‌కు 'ప్రత్తిపాటి' పరామర్శ



చిలకలూరిపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త: టిడిపి సీనియర్ నాయ కుడు ఖాదర్ ఇటీవల అనారోగ్యా నికి గురయ్యారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రతి_పాటి పుల్లారావు ఆదివారం కృష మహల్ సెంటర్‌లో ఉన్న ఖాదర్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి తెలుసు కొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేశారు. అనంతరం ఖాదర్ ఏ చికిత్స చేయించుకుంటే ఆరోగ్యంగాఉంటారో తెలుసుకోని ఆ ఆసుపత్రి వైద్యునికి ఖాదర్ ఆరోగ్యం గురించి తెలియపరిచి డాక్టర్ గారి చేత ఖాదర్ ఆరోగ్యం గురించి పలు సూచనలు, జాగ్రత్తలు చెప్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లి కోటి, 10వ వార్డు అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని పరిరక్షణ సమితి నిరసనలో ఎంపిలు 'గల్లా', రఘురామ

చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీలో అమరావతి రాజదాని పరిరక్షణ ఆధ్వర్యలో జరుగుతున్న కార్యక్రమంలో పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. గుంటూరు ఎంపి గల్లా జయదేవ్, రఘురామకృష్ణంరాజు, తాడికొండ మాజీ శాసనసభ్యులు తెనాలి



శ్రావణకుమార్, సిపిఐ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, పరిరక్షణ సమితి నాయకురాలు రావిపాటి శైలజ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు, హార్టీకల్చర్ మాజీ సభ్యులు పోపూరి శివరామకృష్ణ, ఇంటూరి శేషగిరి, పోపూరి నాగ్‌చౌదరి తదితర రైతుకూలీలు మహిళలు పాల్గొన్నారు.

## 'పార్టీలకు అతీతంగా వడ్డెరలు పోరాడే సమయం ఆసన్నమైంది'

చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: వడ్డెరలు పార్టీలకు అతీతంగా పోరాడే సమయ ం ఆసన్నమైంది అని ఎపి సమైక్య వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు పల్లపు శివయ్య అన్నారు. ఆదివారంవడ్డెర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాచర్లలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమన్నారు. సంక్షేమ సంఘం తరుపున ఈ



ఘటనను ఖండిస్తున్నామని, అధికార, ప్రతిపక్ష పార్టీ ఏ పార్టీల వలన అయినా వడ్డెరలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కుటుంబంలో ఏమైన జరిగితే ఆ నష్టం కోలుకోలేని విధంగా ఉంటుందని తెలిపారు. వడ్డెరలు అందరూ కలిసికట్టుగా పోరాడే సమయం ఆసన్నమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కారి ్మక సంఘం అధ్యక్షుడు కె శ్రీనివాసరావు, యువజన సంఘం అద్యక్షుడు పల్లపు తిరుగేంద్ర, ఎన్టీఆర్ జిల్లా కారి ్మక సంఘం అధ్యక్షులు బత్తుల వెంకటేష్, హనుమయ్య, జిల్లా దేరంగుల వెంకటేష్ చిత్తూరు జిల్లా బండి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆకలిగొన్నవారికి ఆహారం అందించటం ప్రతిఒక్కరి బాధ్యత: జాన్‌సైదా

చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించి సహాయం చేస్తే దేశంలో ఆకలిచావులు ఉండవని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు.



ఆదివారంపట్టణంలోని వీధులలో బిక్షాటన చేసుకునేవారికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకుడు షేక్ అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ జాన్‌సైదా తను కష్టపడి సంపాదించిన దానిలో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందిని ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైసిపి నాయకులు గొంటు శ్రీనివాసరెడ్డి, విగ్నేశ్వర్‌రెడ్డి, షేక్ కరిముల్లా, ఎంవి రత్నారెడ్డి, కారసాల బాస్కరరెడ్డి, మానుకొండ శేషిరెడ్డ బేరింగ్ కాలేషావలి, యూసూబ్, వలి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన స్టాల్ ప్రారంభం

చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: మండలంలోని పోతవరం గ్రామంలో హజరత్ మౌలాని మౌల్వి మొహమ్మద్ అబ్దుల్లా భాష 71వ ఉరుసు కార్య క్రమం నిర్వహించారు. శనివారం రా త్రి జ్ఞానేశ ్వర ఫౌండేషన్ అధినేత షేక్ జాన్‌సైదా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు బాబా



మనువడు అబ్దుల్ ఖుద్దుస్, పోతవరం గ్రామ పెద్దలు జాన్ సైదాకు ఘనస్వాగతం పలికారు. అనంతరం దర్గా లో జాన్‌సైదా ప్రతే ్యక ప్రార్ధనలు నిర్వహిం చారు. అనంరం అన్న దాన స్టాల్‌ను ప్రారం భించారు. ఈ కార్య క్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ షేక్ అబ్దుల్ రవూఫ్, మైయస్‌ఆర్‌సిపి నాయకులు చల్లా విగ్నేశ్వరరెడ్డి, గొంటు శ్రీనివాసరెడ్డి, కారసాల బాస్కర్‌రెడ్డి, షేక్ కరిముల్లా, బేరింగ్ కాలేషవలి, శ్రీకాంత్ రెడ్డి, యూసూబ్, వలి తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ ట్రస్ట్ సేవలు

గుంటూరు విద్య, డిసెంబర్ 18, ప్రభాతవార్త : ఎంపవర్‌తో భాగస్వామ్యం చేసుకొని ఆదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ట్రస్టు విశేషంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సంస్థ అనుభవజ్ఞులైన మానసిక ఆరోగ్య నిపుణుల సహాయ సహకారాలతో అత్యుత్తమ విధానంలో ఆరోగ్య సేవలను అందిస్తుందన్నారు. శాస్త్రీయంగా నిరూపితమైన సాంకేతికతలను సైతం అందిస్తూసేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎంపవర్ మరియు మెడిక్స్‌లు సమగ్రమైన, అత్యాధునిక టెక్ పరిష్కారాలను అందిస్తూ భారతదేశంలో ఆరోగ్య సేవలను మరింతగా అందుబాటులోకి తీసుకురానున్నాయని పేర్కొన్నారు.

## నూతన నియామకం

గుంటూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త : ఫెర్నాడ్ రికార్డు ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా పాల్ రాబర్ట్ బౌహియార్ ను నియమించింది. వచ్చే ఏడాది జనవరి 1నుంచి ఈ నియామకం అమల్లోకి వస్తుంది. వారి కొత్త ఉద్యోగంలో పాల్ రాబర్ట్ ఫెర్నోడ్ రికార్డు ఆసియా చైర్మన్, సీఈవో ఫిలిప్ గ్వెట్టాట్‌కు రిపోర్ట్ చేస్తారు. ఫెర్నోడ్ రికార్డ్ ఆసియా ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

# పట్టణాల్లో రీసర్వేను ప్రజలు మూకుమ్మడిగా వ్యతిరేకించాలి: 'ప్రత్తిపాటి'




చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: అవినీతికి కరప్షన్ హాలిడే ప్రకటించిన ముఖ్యమంత్రి ఇప్పటిదాకా ఎంత అవినీతికి పాల్పడ్డాడో ప్రజలకు చెప్పాలని మాజీమంత్రి ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పట్టణాలలో జరగబోయే రీ సర్వేను ప్రజలు అడ్డుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి ఓటమి ఖాయమని మాజీమంత్రి ప్రత్తిపాటి అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని 25,26 వార్డులలో వార్డు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రసంగించారు. వార్డు టిడిపి నాయకులు, మహిళలు, యువకులు ప్రత్తిపాటికి ఘన స్వాగతం పలికారు. ప్రత్తిపాటి వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం వలన పడుతున్న భాదలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని నమోదు చేసుకున్నారు. ఇదేంఖర్మ క్యాలెండర్‌ను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో నిత్యావసర వస్తువలు ధరలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్, ఇంటిపన్నులు, కరెంటు చార్జిలు, విపరీతంగా పెరిగాయని, చెత్తపన్ను విధించి అసమర్థపు పాలన చేస్తున్నాడన్నారు. ప్రజలకు



10రూపాయిలు ఆశ చూపించి రూ 100 పన్నుల రూపంలో వసూలు చేస్తున్నాడని వివరించారు. నమ్మించి మోసం చేయడం జగన్మోహన్‌రెడ్డి నైజం అన్నారు. తాను అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేదం అమలుచేస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం దరలు పెంచి దోపిడికి పాల్పడుతున్నాడని, మహిళలను మద్యపాన నిషేదంపేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చాడన్నాడు. తమ ప్రభుత్వ హయంలో 6000 ఇళ్ల 95శాతం పనులు పూర్తి చేశామని, మూడున్నర సంవత్సరాల కాలం గడిచినా మిగిలిన 5శాతం పనులు కూడా పూర్తి చేయలేక పోయారన్నారు. మున్సిపాలిటిలో శానిటేషన్ లేదన్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించలేకపోయారని, ఇదే పరిస్థితి రాష్ట్రమంతాటా ఉన్నదన్నారు. రాష్ట్రంలో అవినీతికి కరప్షన్ హాలీడే ప్రకటించానన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకూ ఎంత అవినీతికి పాల్పడ్డాడో చెప్పాలని ప్రశ్నించారు. స్థానిక మంత్రి కుటుంబ సభ్యుల అవినీతికి అంతం లేదన్నారు. గడిచినమూడున్నర సంవత్సరాల కాలంలో మంత్రి విడదల రజిని కోట్లాది రూపాయిలు దోపిడికి పాల్పడ్డారని అన్నారు. టిడ్కో ఇళ్ల కేటాయింపులో జరిగిన జాప్యానికి లబ్దిదారులకు నష్టపరిహారం చెల్లించా లని డిమాండ్‌చేశారు. నియోజకవర్గంలో మద్యం షాపులన్నీ మంత్రి విడదల రజినీ కుటుంబసభ్యులవేనని ఇక్కడ అమ్ముతున్న మద్యం ధరలు రాష్ట్రంలో ఎక్కడాలేవని అన్నారు. పట్టణ ప్రాంతాలలో జగన్‌మోహన్‌రెడ్డి చేయబోయే రీ సర్వేని ప్రజలు మూకుమ్మడిగా వ్యతిరేకించాలన్నారు. రీ సర్వేలో ఒక్క గజం తేడా ఉన్న వైసిపి నాయకులు డబ్బులు వసూలుచేస్తారన్నారు. రీ సర్వే అనేది అధికార పార్టీ నాయకులు జేబులు నింపుకునే కార్యక్రమమేనని అన్నారు మాచర్ల ఘటనతో రాష్ట్రంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసు_న్నారన్నారు. ఈ రాష్ట్రంలో ఎవ్వరూ ప్రశాంతంగా బ్రతికే పరిస్థితి లేదన్నారు. మాచర్లలో వైసిపి నాయకులు మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల ఇళ్లపై పడి లూటీచేసి ఇళ్లను తగులబెట్టారన్నారు. అక్కడ కొన్ని కార్లను కూడా తగులబెట్టి మాచర్లలో మారణహోమం సృష్టించారన్నారు. ప్రతిపక్ష నాయకుడు జూలకంటి బ్రహ్మారెడి ్డపై కేసులునమోదు చేశారని, అధికార పార్టీ అరాచకాలను ప్రజలు భరించే స్థితిలో లేరన్నారు. ప్రజా సమస్యలపై పోరాడు తున్న మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు అభినందన తెలియచేశారు. తెలుగుదేశం పార్టీకష్టకాలంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న 8మంది టిడిపి కౌన్సిలర్లనుమాజీమంత్రి ప్రత్తిపాటి అభినందించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తీరును కూడా ప్రత్తిపాటి హర్షించారు. ఈ కార్యక్రమంలో షేక్ నజీరున్నీసా బేగం, బోనం శ్రీనివాసరావు, మిద్దెల పూర్ణసింగ్, మస్తాన్‌వలి, దామర్ల అనితాబాయి, వనితాబాయి, అన్నపురెడ్డి లక్ష్మీ, మాధవ్‌సింగ్, అంజిరాజు, అహ్మద్, వంశీ, బాలాజీసింగ్, ఉదయ్‌సింగ్ చేజర్ల లక్ష్మణ్‌సింగ్, చేజర్ల మాధవ్‌సింగ్, నజీర్ అహ్మద్, రొట్టెల జానీ, గరికపాటి సుభాని సింగ్, బి కిరణ్‌సింగ్, చింతకాయల కోటేశ్వరరావు, టిఆశోక్, మద్దిబోయిన చంద్రశేఖర్, కొండెబోయిన బుజ్జి, ముత్యాల శ్రీనివాసరావు, కంబలూరి మహేష్, వేముల అశోర్, రుద్ర మణికంఠ, లక్ష్మీ ప్రసాద్, శివయ్య, యమధర్మరాజు, బద్రి, వార్డు నాయకులు, వార్డు మహిళలు, మరియు రాష్ట్ర, జిల్లా, ముఖ్యనాయకలు, పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూ హక్కు-రక్షా పథకంతో రైతులకు మేలు: ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ,డిసెంబర్18,ప్రభాతవార్త: జగనన్న శాశ్విత భూ హక్కు రక్షా పథకం ద్వారా ప్రభుత్వం చేస్తున్న భూముల రీసర్వే ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు.



మండలంలోని శివాపురం, నాగులవరం గ్రామాల్లో భూముల రీసర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల రీసర్వే పనులను ప్రభుత్వం వేగవంతంగా చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నాటి రికార్డుల వల్ల భూ యజమానులు, రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని సమస్య లేకుండా చేసేందుకే ఈ సమగ్ర సర్వే కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. రైతులు అవకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞా నంతో సర్వే చేయడం జరుగుతుందని దీని వల్ల భూ యజమానులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లాకు ఘన సన్మానం

వినుకొండ,డిసెంబర్18,ప్రభాతవార్త: సేవాలాల్ సుగాలి వినుకొండ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా పూలమాలలతో సన్మానించారు. ముఖ్యమంత్రి



వై.ఎస్ జగనోహ్మాన్‌రెడ్డి చేపట్టిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడంలో వినుకొండ ఎమ్మెల్యే బొల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండటం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. వినుకొండ అభివృద్ధికి చేస్తున ్న కృషిని కొనియాడారు. సేవాలాల్ మేరమ్మయాడి ఆలయాల నిర్మాణాల గురించి పలు అంశాలపై ఎమ్మెల్యేతో చర ్చించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు అభివృద్ధి చేసేందుకు పూర్తి సహాయ, సహకారాలు, అండదండలు ఉంటాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## కృష్ణ బలిజ సంఘీయులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి: ఏడుకొండలు

వినుకొండ,డిసెంబర్18,ప్రభాతవార్త: కృష్ణబలిజ సంఘీయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి



చేయడం జరుగుతుందని వినుకొండ పట్టణ కృష్ణబలిజ సంఘం నూతన అధ్యక్షులు పొదిలి ఏడుకొండలు అన్నారు. ఆదివారం స్థానిక డబ్బాస్తంభం సెంటర్‌లోని కృషబలిజ సంఘం రామాలయం వద్ద జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొదిలి ఏడుకొండలు మాట్లాడుతూ కృష్ణబలిజ సంఘీయులు అందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం పని చేయాలన్నారు. విద్య, ఉదో ్యగ, వ్యాపార రంగాల్లో రాణించి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలపడాలన్నారు. సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఇటీవల హనుమాన్ నగర్‌లో మృతి చెందిన సంఘీయురాలు బత్తుల నాగరత్తమ్మ మృతికి నివాళులర్పించి మట్టి ఖర్చుల నిమిత్తం సంఘం తరుపున రూ. 5వేలు కుటుంబసభ్యులకు అందజేయడం జరిగిందని చెప్పారు. సంఘీయులకు ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. యువత, మహిళలు సంఘాభివృద్ధిలో భాగస్తులు అయ్యే విధంగా చైతన్యవంతులు కావాలన్నారు. సంఘ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కౌలురైతుల కుటుంబాలను ఆదుకున్న పవన్‌కళ్యాణ్ అభినందనీయులు: రాజారమేష్

చిలకలూరిపేటటౌన్,డిసెంబర్18,ప్రభాతవార్త: కౌలురైతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేసిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్ ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం సత్తెనపల్లిలో జరిగిన రైతుభరోసాయాత్ర సభలో చిలకలూరిపేటకు చెందిన 9మంది కౌలురైతు కుటుంబాలకు పవన్ కళ్యాణ ఒక్కో కుటుంబానికి 1లక్ష చొప్పున ఆర్థిక సహాయం



అందచేశారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ మాట్లాడుతూ చనిపోయిన కౌలురైతుల కుటుంబాలకు రూ7లక్షలు ప్రభుత్వం ప్రకటించిన విధంగా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాష, ఎడ్లపాడు మండల అధ్యక్షుడు గల్లా వెంకట్రావు, మునీర్‌హసన్, పత్తి సాంబశివరావు, బాష, హేమలేశ్వరరావు, రామారావు, హనుమంతరావు, నాని తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు సమావేశం

చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: విజయవాడలో ఆంధ్రరత్న భవన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా



పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రగారు, పిసిసి మీడియా సెల్ ఛైర్మన్ డాక్టర్ ఎన్ తులసిరెడ్డి తోపాటు పట్టణానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గడ్డంపాల్ విజయకుమార్ పాల్గొని ప్రసంగించారు.

## రాష్ట్ర గిల్లిదండి రాష్ట్ర జట్టు ఎంపిక

చిలకలూరిపేట, డిసెంబర్18, ప్రభాత వార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిల్లిదండి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ పురుషుల రాష్ట్ర జట్టు ఎంపికలు చిలకలూరిపేట ఎస్‌కెకెసి వివిఎస్ జూనియర్ కళాశాలలో నిర్వ హించారు. ఈ పోటీలను ఎస్‌కెసివిఎస్ కళాశాల ప్రిన్సిపల్ మదమంచి



వెంకటేశ్వర్లు ఆదివారం ప్రారంభించారు. ఈ ఎంపికలకు రాష్ట్రంలోని షుమారు 120మంది విద్యార్థులు పాల్గొన్నట్లు అసోసియేషన్ కార్యదర్శి ఎస్ సుధాకర్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కలిగిన పురుషులలో 20మందిని, మహిళలలో 20మందిని ప్రాబబుల్స్‌గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన వారిని జనవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ఆఫిసర్ ఈ శ్యామూల్, ఎస్‌కేకేసివిఎస్ కళాశాల పిడి మురళి, మోడరన్ హైస్కూల్ పిఈటి ప్రసన్న, వేద స్కూల్ పిఈటి మనోహర్, డీఆర్‌ఎన్‌ఎస్‌ఎస్ కళాశాల పిడి ప్రవీణ్ పాల్గొని సెలక్షన్ కమిటి సభ్యులుగా వ్యవహరించారు.

## క్రిస్మస్ పాటల పోటీలు

చిలకూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: పవిత్ర క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని పట్టణంలో క్రైస్తవ పాటల పోటీలు నిర్వహిస్తున్నటు ్ల నిర్వాహకులు అందెల శౌరి తెలిపారు. ఆదివారం విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన మంగళవారం అర్బన్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ఆంబేద్కర్ భవన్‌లో ఉదయం 10 గంటలకు ఈ పాటల పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. క్రైస్తవ పాటలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న స్త్రీలు, పురుషులు ఎవరైనా ఈ పోటీలలో పాల్ ్గన తమ ప్రతిభ నిరూపించుకోవచ్చన్నారు. విజేతలకు బహుమతిప్రధానం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరములకు అందెల శౌరి 9951197170, ఫాస్టర్ రాజారత్నం 8019330300 గారిని సంప్రదించవలసినదిగా నిర్వాహకుడు అందెల శౌరి తెలిపారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం జగన్‌దే: ఎమ్మెల్యే 'కిలారి'

పొన్నూరు, డిసెంబర్ 18,ప్రభాతవార్త: సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 19వ వార్డులో ఆదివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన గడప గడపకు తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరించారు.



ప్రజా సంకల్పయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకొని, వారి అభ్యున్నతికి నవరత్నాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత జగన్‌దేనన్నారు. గత పాల కులు సంక్షేమ పథకాలను, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. వార్డుల్లో తిరుగుతుంటే ప్రజలు రోడ్లు, కాలువలు రకరకాల సమస్య లను చెప్పుకున్నారన్నారు. గత పాలకులు 25సంవత్సరాలు ప్రతినిధ్యం వహించి కనీస మౌళిక వసతులను కూడా కల్పించకపోవడం విచారకరమన్నారు. ఈ మూడున్నరేళ్ళలో పట్టణంలో ఎన్నో రోడ్లు, కాలువల నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. గత పాలకులు సక్రమంగా వ్యవహరించినట్లయితే పట్టణం ఎంతో అభివృద్ధిని సాధించి ఉండేదన్నారు. అన్ని వార్డుల్లోని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు కూడా గత ప్రభుత్వాలు చేసిన ప్రగతిని, ప్రస్తుత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రగతిని పరిశీలించి రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్‌కే అధికారాన్ని ఇచ్చే విధంగా ఆలోచన చేయాలని ఎమ్మెల్యే కిలారి కోరారు. తాను ఎమ్మెల్యేగా అయ్యాక శక్తివంచన లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. 19వ వార్డులోని అంగన్‌వాడి కేం ద్రంలోని చిన్నారులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నేలమలపు రాధ, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ టిబిఎస్ఎస్ ప్రసాద్, నాయకులు యండేటి వెంకటసుబ్బయ్య, యర్రంశెట్టి రామకృష్ణ, ఆకుల వెంకటేశ్వరరావు, దేగల శ్రీరామమూర్తి, అల్లం సాంబయ్య, అమిరినేని సాంబశివరావు, ఆకుల రామమోహన్, వట్టిప్రోలు రంగారావు, నయూంబాషా, దేవరకొండ గోపి,పుట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.==

# 'యజ్ఞాల నిర్వహణతో స్వర్గాది ఫలాలు'

-పరాశరం రఘునాథబాబు

పొన్నూరు, డిసెంబర్ 18,ప్రభాతవార్త: మనం చేసే చిన్న చిన్న యజ్ఞాల ద్వారానే స్వర్గాది ఫలాలు వస్తాయని అర్చకస్వామి పరాశరం రఘునాథబాబు అన్నారు. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్స వాలను పురస్కరించుకొని ఆయన ధనుర్మాసంలో మూడవ రోజు పాశురము యొక్క ప్రాధాన్యతను, ఫలితాన్ని భక్తులకు వివరించారు.



మూడవ రోజు వ్రతం ఆచరించినవారికి మంచి సంతానం, భవనాలు, దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం లభిస్తాయని చెప్పారు. మనం చేసే ధనుర్మాస వ్రతం దేవాది దేవుడు సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మకోసం చేసేది కావడం చేత ఇవన్ని సమకూరుతాయని శాస్త్ర ప్రమాణమన్నారు. సకల దేవతలు శ్రీకృష్ణపరమాత్మరూపంలో ఒదిగి ఉంటారన్నారు. ఆయన అనుగ్రహిస్తే అందరూ అనుగ్రహించినట్లేనన్నారు. శ్రీకృష్ణపరమాత్మ చెప్పినట్లు నారాయణ మంత్రం ఒక్కటి అనుష్టిస్తే మిగతా మంత్రాలన్నీ అనుష్టిస్తే వచ్చే ఫలం సమకూరుతుందన్నారు. "ఓంగి ఉలగళంద ఉత్తమన్ పేర్ పాడి"అనే పాశురాన్ని దేవాలయం పఠించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. అనంతరం శ్రీ గోదాదేవి అమ్మవారికి విశేషాలంకరణ చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలోకి వేంచేపుచేసి పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# సౌపాటి ప్రభాకర్‌కు సత్కారం



పొన్నూరు, డిసెంబర్ 18,ప్రభాతవార్త: మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామానికి చెందిన సౌపిటి ప్రభాకర్‌కు గుర్రం జాషువా సాహితీరత్న అవార్డు దక్కింది. శ్రీశ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో ఒంగోలులో ఎన్టీఆర్ కళాక్షే త్రంలో ఈ నెల 18న జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్‌కు అతిథులు చేతుల మీదుగా సత్కరించారు. ప్రభాకర్ గతంలో కూడా అనేక కవి సమ్మేళనాలలో పాల్గొని తనదైన శైలిలో అవార్డులను సొంతం చేసుకొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌ను మండలంలోని పలువురు ప్రముఖులు, గ్రామస్తులు ఘనంగా అభినందించారు.

# బిసిలకు న్యాయం జరగాలంటే కులగణన చేపట్టాలి'

కొల్లూరు, డిసెంబరు 18, ప్రభాతవార్తః రాష్ట్రంలో బిసిలకు న్యాయం జరగాలంటే కుల గణన జరగాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరావు అన్నారు. ఆదివారం మండలంలోని చింతలలంక, పెద్దలంక గ్రామస్థాయి నుంచి బలోపేతముగా బిసి సంక్షేమ సంఘం వేమూరు నియోజకవర్గంలో మండల స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని



వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు మురాల వాసుదేవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇడబ్ల్యుఎస్ 10 శాతంపై సుప్రీంకోర్టు తీర్పును పునఃపరిశీలన చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు, యువజన అధ్యక్షుడు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగమల్లేశ్వరరావు, యువజన ఉపాధ్యక్షుడు ద్వారకశ్రీను, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి మేక వెంకటేశ్వర్లు, యుజన అధ్యక్షుడు పోతార్లంక రాజేష్, వేమూరు మండల అధ్యక్షుడు తొలుసూరి సాయినిరంజన్‌యాదవ్, గ్రామసర్పంచ్ తొండేటి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొల్లూరు మండల గౌరవాధ్యక్షురాలిగా కారుమూరి నాగమల్లేశ్వరి, కొల్లూరు మండల మహిళాధ్యక్షురాలిగా కానుమూరి శ్రీలక్ష్మి, పోతార్లంక, సుగ్గుణలంక, ఈపూరులంక, పెదలంక, చింతలలంక, తదితర పలు గ్రామాల కమిటీలకు నియామక పత్రాలను అందజేశారు.

బాపట్ల జిల్లా వార్త



# నిరుపేదలకు ఉన్నత విద్య అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

కొల్లిపర,డిసెంబరు 18 ప్రభాతవార్త: నిరుపేదలకు కూడా ఉన్నత విద్య అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రధాన్యత ఇచ్చినట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధిలోని వల్లభాపురం హైస్కూల్‌లో ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి ఆద్వర్యంలో రూ.40 లక్షలతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పౌండేషన్ ఇంక్-అమెరికా గుదిబండి నారాయణరెడ్డి ఆదనపు తరగదుల భవనాన్ని ఎమ్మెల్యే శివకుమార్,జెడ్పీ చైర్మన్ హెనీక్రిస్టీనాలు నాటా సేవాడేస్ ప్రతినిధులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ



వల్లభాపురం హైస్కూల్‌లో ప్రభుత్వ సహాయంతో పాటు గ్రామ పెద్దలు,నాటా సహాయ సహకారాలతో పాఠశాల అభివృద్ధి చెందటం ముదావహమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్ధుల భవితకు బంగారు బాటలు వేసారన్నారు.పేద విద్యార్ధులకు సరైన వసతులు లేక విద్యను కోల్పోతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.జెడ్పీ చైర్మన్ హెనీ క్రిస్టియానా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పరమైన పధకాలు విద్యార్ధులకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు.ప్రభుత్వం సహాయం తోపాటు దాతలు సహకారంతో విద్యార్ధులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.అనంతరం మున్నంగి స్మశానవాటికలో నాటా సహకారంతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లభాపురం నిర్మల,ఎంపిపి భీమవరపు పద్మావతి,తెనాలి మార్కెయార్డు చైర్మన్ అవుతు సీత,తహశీల్ధార్ నాంచారయ్య,ఎంపిడిఓ శ్రీనివాసులు,ప్రధానోపాధ్యాయురాలు శ్రీమన్నారాయణ,ప్రముఖ పారిశ్రామికవేత్త గుదిబండి రమేష్‌రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,నాటా సంస్థ అద్యక్షుడు ఆళ్ళ రామిరెడ్డి,నాటా సంస్థ ప్రతినిధులు,గ్రామపెద్దలు బొమ్మారెడ్డి సాంబిరెడ్డి,కొండా చెంచారెడ్డి,లంకిరెడ్డి అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం వ్యాయామం చేయాలి

కొల్లిపర,డిసెంబరు 18 ప్రభాతవార్త: ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయటాన్ని అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.ఆదివారం



మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పౌండేషన్ ఆద్వర్యంలో నాటా సంస్థ ప్రతినిధులు ఆరిమండ రవీంద్రారెడ్డి, బొంతు మల్లిఖార్జునరెడ్డి,ఏర్పాటు చేసిన జాగింగ్ ట్రాక్‌ను ఎమ్మెల్యే శివకుమార్, ఎంపిపి భీమవరపు పద్మావతి,కళాశాల కార్యదర్శి అవుతు కృష్ణారెడ్డి,కోశాధికారి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డిలతో కలసిప్రారంబించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జాగింగ్ చేయటం వలన గుండుజబ్బుల,మధుమేహం,అధిక రక్తపోటు కూడా తగ్గే అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో ఆరిమండ వెంకటకృష్ణారెడ్డి,కళ్ళం సుదర్శనరెడ్డి,ఆరిమండ శివశంకరరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 'శాంతి, పరమత సహనం సూఫీయిజం సిద్ధాంతం'

వేమూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త : సౌది అరేబియాలో ప్రపంచ ముస్లింలకు ఎంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన మక్కా, మదీనా షరీఫ్‌ల తర్వాత ముస్లింలకు, ముస్లీమేతరులకు మక్కా, మదీనా అంతటి పవిత్ర పుణ్య క్షేత్రంగా భావించే రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ షరీఫ్‌లో వేంచేసి ఉన్న హిందల్ వలీ హజరత్ ఖ్వాజా గరీబ్‌నవాజ్ (ర.అ) దర్గా షరీఫ్‌కు, నఖీబుల్ ఔలియా, హజరత్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీబాబా వారి దివ్య ఆశీస్సులతో వేమూరు మండలం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ నుండి అతా మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరీ బాబా వారి భక్తులతో అజ్మీర్ షరీఫ్ యాత్రకు బయలుదేరి వెళ్లారు. నిజాంబ కుటుంబ సభ్యులు బాబా వారి భక్తులతో బయలుదేరి వెళ్ళడంతో హిందు ముస్లీం క్రైస్తవ సోదరులు నిజాంబకు ఘనంగా వీడ్కోలు పలికి అజ్మీర్ షరీఫ్ యాత్ర విజయవంతం కావాలని అల్లాని దైవ ప్రవక్తను, బడేపీర్ మహాత్ములకు వేడుకున్నారు. ఈ జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్‌లో కులమతాలకతీతంగా లంగర్ షరీఫ్ (మహా అన్నదానం) నిర్వహిస్తూ అన్నిదానాల్లో కంటే అన్నదానం మిన్న అని మానవసేవే మాధవ సేవగా నిజాంబ, కుటుంబ సభ్యులు బాబా వారి భక్తులకు వివిద రూపాల్లో సేవలందిస్తుండడంతో ఈ దర్బార్ విశ్వమానవ కళ్యాణానికి వేదికగా విరాజల్లుతూ దైవచింతన ఆధ్యాత్మిక సామాజిక రంగాల్లో సూఫీయిజాన్ని, ప్రేమ, శాంతి, సహనం, సమైక్య జీవనం వంటి దైవభీతిని నిజాంబా పాదుగొలు ్పతుండడం పట్ల సర్వత్రా హర్షం వ ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్ధులకు ఉపకార వేతనాలు అందించిన మాగులూరు ఫౌండేషన్

పెదకూరపాడు, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు పేద విద్యార్ధులకు ఉపకార వేతనాలు అందజేశారు. జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.ముంతాజ్ చేతుల



మీదుగా పాటిబండ్ల గ్రామానికి చెందిన రత్తయ్య కుమార్తె రోఫా ఫలీమా బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థిని కి నగదు అందజేశారు. పెదకూరపాడు క్లస్టర్ ఇన్‌చార్జి వడ్లమూడి అప్పారావు చేతుల మీదుగా పదవ తరగతి చదువుతున్న విజయ విద్య విహార్ విద్యార్థిని శరణ్యకు మాగులూరి ఫౌండేషన్ వారు ఉపకార వేతనాలు అందించారు. ఈ కార్యక్రమంలో రామ్‌గోపాల్‌రావు, గంగినేని లీలావతి, మోదుగుల చంద్రశేఖర్, అజుముల్లా, సుజాత, కొండవీటి ప్రసాద్, హరిబాబు, కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# బాబూజీ నగర్‌లో ఉచిత ఆయుర్వేద వైద్యసదుపాయం

తాడేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని బాపూజీ నగర్‌లో ఆదివారం ఉదయం ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఎండిసి ఆసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల విజయవాడ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో నిర్వహించి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.డివైన్



మెర్సీ ధ్యానాశ్రమం ఫాతిమా మాత చర్చి ఆవరణలో జరిగిన ఈ మెడికల్ క్యాంపులో బిపి,షుగర్, కీళ్ళవాతం,మోకాళ్ళ నొప్పులు పక్షవాతం, బొల్లి,పార్కినోసోనిజం, సయాటికా,సోరియాసిస్, మానసిక సమస్యలు,తదితర సమస్యలకు రక్త పరీక్షలు నిర్వహించి సుమారు 300మందికి ఉచితంగా మందు లను డాక్టర్ కూరపాటి శ్రీనివాస్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఫాదర్ థామస్,సుపీరియర్ అండ్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా థామస్ 85వ జయంతి

తాడేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఎర్రబాలెం డాన్‌బోస్కో పాఠశాల వ్యవస్థాపకులు స ్వర్గీయ ఫాదర్ థామస్ 85వ జయంతి వేడుకలు ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు డాన్‌బోస్కో అనాధ,వికలాంగుల



శరణాలయం పూర్వ విద్యార్ధుల ఆద్వర్యంలో జరిగాయి.థామస్ ఆధ్వర్యంలో మంగళిగిరిలో నిర్మాణం చేసిన ఈ డాన్‌బోస్కో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిది.నాలుగున్నర దశాబ్దాల క్రితం డాన్‌బోస్కో చుట్టుపక్కల గ్రామాల పేద తల్లిదండ్రులు తమ పిల్లలకు కూడా ఇక్కడ విద్యావకాశం కల్పించాలని ఫాదర్ థామస్ ని కోరగా హాస్టలు విద్యార్ధులతో పాటు బయట పిల్లలకు ఉచితంగా విద్యావకాశం కల్పించారు.ఒకరు కాదు ఇద్దరు కాదు వందల సంఖ్యలో హాస్టల్ విదా ్యర్థులు వేల సంఖ్యలో బయట విద్యార్థులు ఉచితంగా విద్యావకాశం పొంది ఎంతోమంది ఉన్నత శిఖరాలకు ఎదిగారు.ఇక్కడ చదువుకున్న విద్యార్థులు చిన్నచిన్న ఉద్యోగాలనుండి అంతరి క్ష పరిశోధనా కేంద్రాల్లో ఉద్యోగాలుచేసే స్థాయికి ఎదిగారన్నారు.

అభిమానంతో 1991-92 బా ్యచ్ విద్యార్థులు

ఫాదర్ థామస్ పుట్టినరోజు వేడుకల్లో 1991-92బ్యాచ్ విద్యార్థులు ప్రత్యేకంగా తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తొలుత థామస్ విగ్రహానికి పూలమాలల వేసి దండం పెట్టుకున్నారు.అనంతరం డాన్‌బోస్కో హాస్టల్ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఫాదర్ సెబాస్టియన్,సీనియర్ జర్నలిస్టు ఈపూరి రాజారత్నం,బిట్రా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# .రైస్ మిల్లు కేంద్రంగా రేషన్ మాఫియా

## --432 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

మంగళగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగర పరిధిలోని ఆత్మకూరు పరిధిలోని గుంటూరు చానల్ సమీపంలో ఉన్న ఓ రైస్ మిల్లుపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేశారు.గత కొద్దికాలంగా ఆత్మకూరు రైస్‌మిల్లులో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో విజిలెన్స్ అధికారులను సదరు రైస్‌మిల్లుపై నిఘా పెట్టిన రేషన్ బియ్యం ఓ వాహనం లోనికి వెళుతుండగా వెంబడించి తనిఖీ



చేశారు.అందులో రేషన్ బియ ్యం ఉండడంతోపాటు రైస్‌మిల్లులోని రికార్డులు కంటే అధిక మొత్తంలో బియ్యం ఉండడంతో సుమారు 402క్వింటాళ్ళ బియ్యాన్ని,ఆటోలో ఉన్న 30క్వింటాళ్ళ బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు.ఈ ఆత్మకూరు రైస్‌మిల్లు కేంద్రంగానే రేషన్ బియ్యాన్ని సేకరించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది.సదరు రైస్‌మిల్లు నిర్వాహకుడిపై విజిలెన్స్ అండ్ పోలీసు శాఖ ఇప్పటికే అక్రమ రేషన్ తరలింపు వంటి చర్యలపై పలుసార్లు కేసులు కూడా నమోదు చేసిన సంగతి తెలిసిందే.సదరు రైస్ మిల్లు నిర్వాహకుడు అక్కడక్కడ గోడౌన్లను అద్దెకు తీసుకొని పలువురు యువకులను నియమించి రేషన్ బియ్యాన్ని సేకరించి రైస్ మిల్లులో పాలిష్ పట్టించి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నాడని స్థానికులు అంటున్నారు.ఇటీవల కాలంలో మంగళగిరి పట్టణ రూరల్ తాడేపల్లి వంటి ప్రాంతాల్లో స్థానిక పోలీసులు భారీగా రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేసిన ఘటనలు చాలానే ఉన్నాయి.తనీఖీల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు,తహసీల్ధార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికి నోటిఫికేషన్

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయం ధర్మకర్తల మండలి సభ్యుల నియామకాలకు నోటిఫికేషన్ వెలువడినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి ఆదివారం తెలియజేశారు. గుంటూరు దేవాదాయ, ధర్మాదాయశాఖ ఉప కమిషనర్ ఈ నెల 16న నోటిఫికేషన్ జారీ చేసినట్లు వివరించారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ చట్టం లోబడి ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం జరుగునన్నారు. ఆసక్తి గల అభ్యర్ధులు ప్రకటన తేదీ నుండి 20 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలని ఈఓ వేమూరి గోపి కోరారు.

# మహంకాళి అమ్మవారి దేవస్ధానానికి ఏస్రి బహూకరణ

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయానికి రూ.65 వేల ఖరీదు చేసే ఏ/సి ని ఇస్సపాలెం గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు గరికపాటి గోపాలరావు జ్ఞాపకార్థం డాక్టర్ గరికపాటి సురేష్ - శిరీష దంపతులు బహూకరించారు. ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డికి ఏసికి సంబంధించిన పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఈఓ టి.సుధాకరరెడ్డి మాట్లాడుతూ ఆలయ ఆవరణలో నిర్మించబడిన కళ్యాణ మండపం నందు మెరుఐన సౌకర్యాల నిమిత్తం భక్తులు విరివిగా విరాళాలు అందించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# నేడు మండల పరిషత్ సమావేశం

అమృతలూరు, డిసెంబరు 18, ప్రభాతవార్తః ఈ నెల 21న చుండూరు మండలం యడ్లపల్లి జడ్‌పి ఉన్నతపాఠశాలలో జరగనున్న సిఎం జగన్మోహనరెడ్డి పర్యటన గురించి, తదితర అంశాలను చర్చించేందుకు ఈనెల 18న మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని ఎంపిడిఓ మహబూబ్ సుబానీ షేక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, సమావేశానికి మండలప్రత్యేక అధికారి బి అర్జునరావు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి జడ్‌పిటిసి సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తహశీల్ధార్, పంచాయితీరాజ్, పోలీస్, పంచాయితీ కార్యదర్శులు, విఆర్‌ఓలు, మహిళా పోలీస్‌లు, వెలుగు సిసిలు, ఎపిఓ, టిఎ, ఫీల్డ్ అసిస్టెంట్లు, హాజరుకావాలన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులందరికి సమాచారం తెలియజేసి సమావేశానికి హాజరయ్యేలా చూడాలని ఆయన పంచాయితీ కార్యదర్శులను కోరారు.

# ఆలయంలో వెండి ఆభరణాలు బహూకరణ

కొల్లూరు, డిసెంబరు 18, ప్రభాతవార్తః మండలకేంద్రమైన కొల్లూరు ఉత్తర వీధిలో వేంచేసియున్న శ్రీ సువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామికి స్వర్గీయ కనగాల సుబ్బారావు జ్ఞాపకార్థం కుమారులు అమరావతి రూఫింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు కనగాల మధుసూధనప్రసాద్(తెదెపా రాష్ట్ర యువత అధికారప్రతినిధి) , కనగాల సురేంద్రనాధ్‌చౌదరిలు రూ.35వేల విలువైన వెండి ఆభరణాలను గుడి చుట్టూ ప్రదక్షిణల నిమిత్తం టైల్స్ , షెడ్డు నిర్మాణం చేయించారు. ఈ సందర్భంగా వాస్తు హోమం, విశ్వక్షేనసపూజ, విశేషపూజ, కార్యక్రమాలు నిర్వహించి ఆభరణాలు అందజేశారు. కోగంటి శివ వెంకటశ్వరావు, దుళ్ళిపూడి కృష్ణ, క్రోసూరి అప్పయ్య, తోట సాంబశివరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## నంద్యాల హాస్పటల్...ఊపిరితిత్తులపై అవగాహన సదస్సు

రొంపిచర్ల, డిసెంబర్ 18 ప్రభాతవార్త : నరసరావుపేట నంద్యాల హాస్పిటల్ ఆధ్వర్యంలో రొంపిచర్లలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు ఊపిరితిత్తుల వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఊపిరితిత్తుల వ్యాధి లక్షణాలు, నివారణ చర్యల గురించి వివరించారు. ప్రముఖ కేరళ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ నరసరావుపేట డివిజన్ సభ్యులు డి.రమేష్, మౌలాలి, నాసరయ్య, మండల సభ్యులు అంకిరెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సభ్యులు శ్రీధర్, ఆర్ఎంపి పిఎంపి వైద్యులు పాల్గొన్నారు.

## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిధులతో పెవిలియన్, డ్రస్సింగ్ రూమ్ ప్రారంభం

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : స్థానిక కాసు బ్రహ్మానందరెడ్డి కళాశాలలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిధులతో నిర్మించిన పెవిలియన్, డ్రస్సింగ్ రూములకు ఆదివారం ప్రారంభోత్సవం



జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెనక రోహిత్‌రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రికెట్ గ్రౌండ్ క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కె.వి.పురుషోత్తమరావును అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.రాకేష్, ఎం.వెంకటశివారెడ్డి, ఆంధ్రా ఉమెన్ క్రికెట్ అకాడమి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాపూజీ, గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎస్‌పివి రమణమూర్తి, గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ మెంబర్ రామ్‌శర్మ, గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ మైదానం పాలనాధికారి సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

## వేదా హాస్పిటల్ ప్రారంభం



నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : స్థానిక పల్నాడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వేదా హాస్పటల్‌ను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యశాలలోని గదులను, పరికరాలను పరిశీలించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో ఆసుపత్రులు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వైద్యశాలలో రోగులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందుబాటు ఉండి మెరుగైన వైద్యం అందించాలన్నారు.

## పెట్రోల్ బంకు ప్రారంభం



దుర్గి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : అడిగొప్పల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఓబులేశునిపల్లెకు చెందిన వైసిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మీ ఆంజనేయ ఫిల్లింగ్ స్టేషన్‌లోని వివిధ భాగాలను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, మాచర్ల మున్సిపల్ చైర్మన్ బోయా రఘురామిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, సాయిమార్కొండారెడ్డి, కటకం చిన్నవెంకటయ్య, యొనుముల మురళీధర్‌రెడ్డి, ఎగటీల బుచ్చిబాబు, కపలవాయి శ్రీనివాసరావు, శెట్టిపల్లి కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, రామినేడి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మజ్ఞానం కలవారే ఇందువులు

దుర్గి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : ఆత్మజ్ఞానం కలవారే ఇందువులని త్రైత సిద్ధాంతం ఇందు జ్ఞానవేదిక ప్రభోధ సేవాసమితి అధ్యక్షులు కటికం సైదారావు అన్నారు. ఆదివారం ధర్మవరం, శ్యామరాజుపురంలో త్రైత సిద్ధాంతం ఇందు జ్ఞానవేదిక ప్రభోద సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందు ధర్మ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్రైత సిద్ధాంత ఆది ధర్మకర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరవారి ఆశీస్సులతో గీతాజయంతి మాసాన్ని పురస్కరించుకొని ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆదిలో భారతదేశంలో ఆత్మజ్ఞానులు సంపూర్ణంగా ఉండేవారని ఆత్మజ్ఞానం కలవారిని ఇందువులని, ప్రపంచ జ్ఞానం కలవారని ఇంగితజ్ఞానం కలవారని అందుకే ఇతర దేశాలు మన దేశాన్ని ఇందు తత్వమును బోధించు దేశంగా ఇందుదేశంగా పిలిచేవారన్నారు. త్రైత సిద్ధాంత, భగవద్గీత అనుబంధాలు చదివి స్వామివారి ప్రసంగాలు విని ఆత్మజ్ఞానాన్ని తెలుసుకొని భారతదేశానికి పూర్వ వైభవం తేవాలని ఉద్దేశంతో త్రైత సిద్ధాంతం ఇందు జ్ఞానవేదిక ప్రభోధ సేవాసమితి ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమ ంలో ప్రభోధ సేవాసమితి సభ్యులు కె.అరుణ, కె.కోటేశ్వరరావు, సురేష్, బి.సాయి, కె.నారాయణమ్మ, కె.గోపి, యస్‌కే సైదా, డి.శ్రీను, యం.వీరయ్య, వెంకటలక్ష్మి, అనురాధ, మంగమ్మ, చక్రధర్, వెంకటగణేష్, రాఘవ, అమర్, చిరంజీవి, రాజేశ్వరి, శివ తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

గురజాల, డిసెంబరు 18 ప్రభాతవార్తః మండలంలోని పులిపాడు రాళ్ల వాగు వద్ద బైకు అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పిడుగురాళ్లకు చెందిన చల్లా వీరాజు (35) తన బంధువుల శుభకార్యంలో పాల్గొనేందుకు ద్విచక్ర వాహనంపై దుర్గి మండలం అడిగొప్పులకు బయలుదేరారు. మార్గ మధ్యంలోని రాళ్లవాగు వద్ద బైకు అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోయాడు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన వీర్రాజు అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల పట్టణంలోని వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనంతకృష్ణ తెలిపారు.

## కార్యకర్తలు మనో ధైర్యంతో ఉండండి: మాజీ ఎమ్మెల్యే యరపతినేని



గురజాల, డిసెంబరు 18 ప్రభాతవార్తః టీడీపీ కార్యకర్తలు మనో ధైర్యంతో ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని గురజాల మాజీ శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. కార్యకర్తలెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. 1991లో రాజీవ్‌గాంధీ మరణించినప్పుడు పిన్నెల్లి సుందరరామిరెడ్డి కూడా టీడీపీ నేతల గృహాలను తగులబెట్టారన్నారు. వీరి దాడులను తిప్పికొడుతూ 1994 ఎన్నికల్లో మాచర్లలో టీడీపీ గెలుపొందిందని గుర్తు చేశారు. మాకు ఎదురు రావొద్దు.. వ్యతిరేఖంగా చేయొద్దు అంటే ప్రజాస్వామ్యంలో కుదరదన్నారు. జూలకంటి బ్రహ్మారెడ్డి ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మాచర్లలో టీడీపీ బలం పుంజుకుందన్నారు. టీడీపీ కార్యకర్తల్ని తిరగనివ్వరా.. మాచర్ల మీ జాగిరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వైసీపీ నేతలకు కొమ్ము కాస్తున్నారు తప్పితే బాధితులకు న్యాయం చేస్తున్నట్లు కనిపించడం లేదన్నారు. ఫ్యాక్షనిస్టులకు, నియంతలకు కాలం చెల్లిందని హెచ్చరించారు. పల్నాడులో ఫ్యాక్షనిస్టులు లేకుండా చేస్తామన్నారు. గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 155 సీట్లకు పైగా గెలుచుకొని టీడీపీ అధికారం చేపట్టడం తథ్యమన్నారు. ఫ్యాక్షనిస్టులకు వంతపాడిన పోలీసులు రేపు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఏవైనా సమస్యలుంటే పార్టీ కార్యకర్తలు తమ దృష్టికి తీసుకురావాలని యరపతినేని కోరారు.

## దుప్పట్లు పంపిణీ



మాచర్ల, డిసెంబరు 18 ప్రభాతవార్తః పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలోని దివ్యాంగులు, అనాధలకు బెతనీ పల్నాడు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత దృష్ట్యా 50 మందికి దుప్పట్లు అందించినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల అప్పారావు, యరగొర్ల సాంబశివరావు, మోహన్‌రావు, ఇమా న్నియేలు, రాంబాబు, రంగానాయక్, దశరథరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగరమాత ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు

మాచర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్తః మండలంలోని విజయపురిసౌత్ సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ మాట్లాడుతూ సర్వ మానవ పాపాలను తొలగించేందుకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవ రూపాన్ని ధరించి సమస్త జీవకోటి ఆచరించాల్సిన విధి, విధానాలను వెలుగులోకి తెచ్చారని వెల్లడించారు. ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ఆలయంలో దివ్య బలిపూజ జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో తేరు ప్రదిక్షణ గావించారు.

## జాతీయ సైకిల్ పోలో పోటీలకు ఆంధ్రజట్టు ఎంపిక

గుంటూరు స్పోర్ట్స్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : స్థానిక బి.ఆర్.స్టేడియంలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్,జూనియర్,సీనియర్ బాలుర విభాగంలో సైకిల్ పోలో ఎంపికలు జరిగాయి.పోటీలను తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా ప్రారంభించి మాట్లాడుతూ అతి చిన్నవయస్సులో రాష్ట్ర సైకిల్




పోలో క్రీడా సంఘానికి పి.అరవింద్ ఎంపికై పోటీలను గుంటూరులో నిర్వహించడానికి 13జిల్లాల క్రీడాకారులందర్ని తీసుకొచ్చి విజయవంతంగా పోటీలు నిర్వహించినందుకు అరవింద్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.
సబ్ జూనియర్ విభాగంలో కడప ప్రథమస్థానం,గుంటూరు ద్వితీయ,నెల్లూరు తృతీయ స్థానాలు కైవశం చేసుకున్నారు. జూనియర్స్ విభాగంలో గుంటూరు ప్రథమ,కర్నూలు ద్వితీయ, కడప




తృతీయ స్థానాలు, సీనియర్స్ విభాగంలో ప్రకాశం ప్రథమ,కడప ద్వితీయ,వైజాగ్ తృతీయ స్థానాలు కైవశం చేసుకున్నారు.ఈ పోటీలకు అన్ని జిల్లాల నుండి 127మంది బాలురు పాల్గొన్నారు.

## వృద్ధులు,దివ్యాంగులను ఆదుకోవాలి

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : స్థానిక కొత్తపేటలోని గిరిధారిమిత్రమండలి కార్యాలయంలో 30మంది వయోవృద్ధులకు,దివ్యాంగులకు అధ్యక్షులు భవిరిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బియ్యం,నిత్యావసరాలు ఉచితంగా పంపిణీ జరిగింది.కార్యక్రమానికి దాతలు శేషం ఏడుకొండలు జ్ఞాపకార్థం ఆయన కుమార్డు చం ద్రశేఖర్,శివాలయం చైర్మన్ మొగిలి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## గుండెజబ్బులకు జీవనవిధానమే కారణం

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : గుండెజబ్బులకు దూరంగా ఉండాలంటే ముఖ్యంగా మన జీవనవిధానం మారాలని,ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ఒత్తిడి,ఆందోళన లేని జీవనంతో గుండెజబ్బులను రాకుండా చూసుకోవచ్చని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ నాగార్జున గొట్టిపాటి అన్నారు.గుండెజబ్బులకు ప్రథమ చికిత్స



అవసరమని గుండెసంరక్షణ ఆహారానికి కల సంబంధం గురించి తెలుసుకుని ఉండాలన్నారు.ఛాతీలో అసౌకర్యంగా ఉండటం వీపు,మెడ,దవడ పొట్ట ఒక చేయి లేదా రెండుచేతుల్లోను నొప్పి,కొద్దిపాటి తలనొప్పి వంటివి గుండెపోటు వచ్చేందుకు చిహ్నాలుగా చెప్పుకోవచ్చన్నారు.సభలో డాక్టర్ నాగార్జునను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రరావు,కె.పి.రెడ్డి,సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

## క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపించడమే నిజమైన క్రిస్మస్

గుంటూరు విద్య, డిసెంబర్ 18, ప్రభాతవార్త : క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపించడమే నిజమైన క్రిస్టమస్ అని సెంట్రల్ గుంటూరు సినడ్ బిషప్ ఎస్ జోహాన్ బాబురావు అన్నారు.ఆదివారం సాయంత్రం క్రిస్మస్ సందర్భంగా నార్త్ ప్యారిష్ చర్చిలో "బేబీ ఆఫ్ బెత్లెహెమ్" పేరిట జరిగిన చర్చి యూత్ ఆధ్వర్యంలో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.ఈ సందర్భంగా సెంట్రల్ గుంటూరు



సినడ్ బిషప్ ఎస్ జోహాన్ బాబురావు క్రిస్మస్ సందేశాన్ని అందిస్తూ పాపులను రక్షించడానికి మానవునియొక్క పాపముల నుండి విముక్తి కలిగించి పరలోక రాజ్యంలో చోటు కల్పించేందుకు రక్షించడానికి ఏసుక్రీస్తు మానవుని రూపంలో ఈ లోకంలో జన్మించాడని సమాజంలో ఇతరుల పట్ల ప్రేమ కరుణ దయ చూపించేందుకు మానవ అవతారములో ఈ లోకములో ఏసుక్రీస్తు జన్మించారని దాని యొక్క సందర్భమే ఈ ఒక్క క్రిస మ్స్ వేడుక అన్నారు.మానవుడు చేసే ప్రతి పాప పరిహారం కోసం మానవుని అవతారంలో క్రీస్తు తానే స్వయంగా ఈ లోకంలో జన్మించి తన ప్రాణాన్ని అర్పించి శాశ్వతమైన పరలోక రాజ్యానికి మార్గం చూపించారని అటువంటి క్రీస్తు ప్రేమను క్రియలో చూపిస్తూ సమాజంలో ఇతరుల పట్ల ప్రేమ దయ కరుణ కలిగి ఉండాలని తెలియజేశారు.ఏసుక్రీస్తు లోకరక్షకుడని ఆయన పుట్టుకతోనే సమస్త మానవాళికి రక్షణ వచ్చిందని అన్నారు.క్రీస్తు భూమిమీద పుట్టడమే మానవాళి చేసుకున్న గొప్ప భాగ్యమని క్రీస్తు ప్రతి ఒక్కరి జీవితాల్లో జన్మించడమే నిజమైన క్రిస మ్స్ అని తెలియజేశారు.ఈ సందర్భంగా చిన్నపిల్లల ద్వారా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన క్రిస్మస్ కేక్‌ను కట్ చేసిన అనంతరం క్రిస్మస్ క్యాండిల్ లైట్ సర్వీస్ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ క్రిస్మస్ వేడుకల్లో ప్యారిష్ పాస్టర్ ఎం.రత్నపాల్,ఎం.శామ్యూల్ జాన్,ఎన్.ఎస్,సుధీర్,రెవ.సిహెచ్ పురుషోత్తం చౌదరి,యువకులు సంఘ విశ్వాసులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మాచర్ల ఘటన వైకాపా అరాచక పాలనకు నిదర్శనం

గుంటూరు అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : రాష్ట్రంలో వైకాపా ఆరాచక పాలనకు మాచర్లలో తెదేపా నేతలపై దాడి నిదర్శనంగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య విమర్శించారు.శనివారం మీడియా



సమావేశంలో డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ మాచర్లలో టిడిపి శ్రేణులపై వైసీపీ గూండాల దాడులు,పార్టీ నేతల ఇళ్ళు,పార్టీ కార్యాలయాలకు నిప్పుపెట్టిన ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అధికార పార్టీ రౌడీయిజానికి పోలీసులు కొమ్ము కాయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు.అందులోను సాక్షాత్తూ ఎస్పీ కూడా వైసీపీ నాయకుల్ని రక్షిస్తూ తెదేపా నేతలపై నిందలు వేయడం అత్యంత దారుణమన్నారు.రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితికి ఇది అద్దం పడుతుందని మండిపడ్డారు.ఇలాంటి చర్యలకు వైసీపీ నేతలు ఇంతకింత మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.టిడిపి వర్గీయుల కార్లు తగులపెట్టి..దాడులకు పాల్పడిన వైసీపీ గూండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## సాహిత్యాన్ని సినీరంగాన్ని సుసంపన్నం చేసిన బాపు

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : తెలుగు సాహిత్యాన్ని సినీరంగాన్ని సుసంపన్నం చేసిన బాపు కళారంగానికి తన జీవితాన్ని అంకిత చేశారని తెలుగుదనానికి పర్యాయపదం బాపు అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో చలన చిత్రకారుడు "బాపు" జయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో మేధావుల ఫోరం కార్యదర్శి పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ గొప్ప చిత్రకారుడు,గొప్ప చలనచిత్ర దర్శకుడని ఆయన తీసిన ప్రతిచిత్రం గొప్ప కళాఖండమని అన్నారు.తెలుగునేల మీద కుంచె పట్టే ప్రతివాడు బాపుకి రుణపడి ఉంటాడన్నారు.తొలుత బాపు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో తిరుపతయ్య,జయకుమార్,సాంబయ్య,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## బాలల రక్షణ శిక్షణా కార్యక్రమం

పెదనందిపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త : బాలల పరిరక్షణ విభాగం చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సహకారంతో పెదనందిపాడు గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్లో జిల్లా మహిళా,శిశు అభివృద్ధి సంస్థ ప్రతిగ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామాలుగా ఉండేందుకు మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సేవల విభాగం రాష్ట్ర బాలల పరిరక్షణ ప్రోగ్రామ్ మేనేజర్ సిహెచ్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామం,వార్డు స్థాయి బాలల పరిరక్షణ కమిటీల విధివిధానాల గురించి ఏవిధంగా పనిచేస్తాయి, సమస్యలను గుర్తించే విధానం వాటిని ఏ విధంగా పరిష్కరించాలి,సమస్యలు రాకుండా ముందుగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి,భవిష్యత్తులో కూడా ఉత్పన్నం కాకుండా ఎటువంటి ప్రణాళికా విధానంతో ముందుకెళ్ళాలి అనే అంశాల గురించి వివరించారు. చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి మాట్లాడుతూ గ్రామాలు బాలల స్నేహపూర్వక గ్రామాలుగా ముందుకు తీసుకెళ్ళే కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ అధికారులు,గ్రామస్థాయి అధికారుల చొరవ,బాధ్యతల గురించి వివరించారు.కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ టి.దుర్గా,విజయ్‌కుమార్,పర్యవేక్షణ కమిటీ బి.వసంతి,పారా జిల్లా కో-ఆర్డినేటర్ మంగయ్య,అంగన్‌వాడి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు,చీరల పంపిణీ

గుంటూరు విద్య, డిసెంబర్ 18, ప్రభాతవార్త : ఆపదలో అవసరతలో ఉన్న పేదవారికి సహాయం చేస్తే,దేవునికి సహాయం చేసినట్లని పేరాల ఏంజల్ అన్నారు.ఫిరంగిపురం మండలం,నుదురుపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలోని 18మంది పేదవృద్ధులు,విధవరాండ్రకు పేరాల ఏంజెల్ వితరణ చేశారని డబ్లుపిజిఎ సంస్థ డైరెక్టర్ తురకా వీరయ్య తెలిపారు.ఈ చలికాలంలో ఏంజెల్ చేసిన సహాయం ఎంతో మేలుకరంగా ఉంటుందని ఆమెకు భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. తురకా బాబురావు,తురకా ప్రసాదు,మంచాల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీ ఫార్మా డి విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య, డిసెంబర్ 18, ప్రభాతవార్త : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఫార్మా డి కోర్సులోఉత్తీర్ణత సాధించిన 4గురు విద్యార్థినులకు యుఎస్ఎ లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందినటుల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.లక్ష్మిఅపర్ణ ఇండియానా యూనివర్సిటీలోను, కె.సుప్రియ యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లె , కె.హరిణి శాక్రిడ్ హార్ట్ యూనివర్సిటీ ,పి.ప్రణతి శాక్రిడ్ హార్ట్ యూనివర్సిటీలో ఎంఎస్ లో ప్రవేశం పొందినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్.మదుసూదనరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,అధ్యాపకులు,విద్యార్థినులు తమ అభినందనలు తెలియజేశారు.

## విద్యాభ్యున్నతికి చేయూత పూర్వజన్మ సుకృతం



గుంటూరు కల్చరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : తాను ఉన్నత విద్యావంతుణ్ని కాలేకపోయినా తన భార్య కీర్తిశేషులు "సువర్ణ" జ్ఞాపకార్థం ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినుల కోసం ఆర్థిక సహకారం అందించే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతమని ప్రముఖ పారిశ్రామికవేత్త మిట్టపల్లి రమేష్‌బాబు పేర్కొన్నారు.మిట్టపల్లి ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.25లక్షల వ్యయంతో స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) ఆవరణలో కామర్స్ బ్లాక్‌లో తరగతి గదులు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్,రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వి.రమాజ్యోత్స్నకుమారి మాట్లాడుతూ 8దశాబ్దాల ప్రభుత్వ కళాశాల అభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు దాతలు తమ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని చెప్పారు.తద్వారా మహిళలు తమ విద్యావంతులై కుటుంబాలను తీర్చిదిద్దుకోవడంతోపాటు ఉద్యోగాల్లో స్థిరపడి దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని తెలియజేశారు.కార్యక్రమంలో అమర్నేని నరేష్ ప్రియాంక,పూజిత,కొణిజేటి జయశ్రీ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల,కామర్స్ విభాగాధిపతి డక్టార్ ఎన్ త్యాగరాజు,జెకెసి కో-ఆర్డినేటర్ అపర్ణ,అధ్యాపకులు,విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

## వీనుల విందుగా చిన్నారుల దేశభక్తి గీతాలు

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ పద్మావతి కళ్యాణమండపం వేదికగా ఆదివారం ఉదయం సంస్కార భారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న



భరతమాత పూజా దినోత్సవ వేడుకల్లో భాగంగా 1నుంచి 10వ తరగతి వరకు పలు ప్రాంతాల నుండి వచ్చిన పాఠశాల విద్యార్థులు తెలుగు సామెతలు వాటి ఆర్థాల పోటీలు,బుర్రకథ పోటీలు,సంస్కృత,హిందీభాషల్లో విద్యార్థి బృందాలు పాల్గొని వీనుల విందుగా గానం చేశారు.తొలుత జరిగిన సభా కార్యక్రమంలో ఇండ్ల శ్రీధర్‌బాబు,లంక విజయబాబు పలువురు టీచర్స్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెదేపా నిరసన

ప్రత్తిపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త : ప్రత్తిపాడులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ రావడానికి సహకరించిన రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్సీసెల్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.గుంటూరు



పర్చూరు పాతమద్రాస్ రోడ్డుపై నిలబడి ధర్నా నిర్వహించారు.డౌన్ డౌన్ సీఎం అంటూ నినాదాలు చేశారు.ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ రద్దుచేసి సరైన విచారణ చేసి అనంతబాబును ఉరితీయాలంటూ నినాదాలుచేశారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మైనర్‌బాబు,ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు డొక్కుమళ్ళ భాగ్యరావు,ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మాకినేని పెద్దరత్తయ్య,రాష్ట్ర రైతు మీడియా కో-ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు,ప్రత్తిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరామ్‌ప్రసాద్,తెలుగు యువత ప్రత్తిపాడు మండల అధ్యక్షులు చిన్నం శ్రీకాంత్ ఎస్సీసెల్ నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు, బిసిసెల్ నాయకులు, ముస్లీం మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, డిసెంబరు 18 ప్రభాతవార్తః వెల్దుర్తి మండలం కండ్లకుంటకు చెందిన వైసీపీ నేత బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి కుమార్తె వివాహ వేడుకను పట్టణంలోని వీవీఎన్ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకకు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ



యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ చైరమన్ బోయ రఘురామిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్

# ఒకేరోజు 76 క్షిపణులతో ఉక్రెయిన్‌పై రష్యా భీకరదాడి

**క్యీవ్, డిసెంబరు 18:** ఉక్రెయిన్‌పై రష్యా భీకరరీతిలో దమనకాండను కొనసాగిస్తోంది. మాస్కో దాడులతో ఉక్రెయిన్ ధ్వంసం అవుతోంది. క్రెమ్లిన్ యుద్ధోన్మాద చర్యలనుంచి తమదేశాన్ని పరిరక్షించుకునేందుకు ఉక్రెయిన్‌సైనికులు తీవ్రంగాపోరాడుతున్నారు. రెండురోజులనుంచి ఉక్రెయిన్‌రాజధాని కీవ్‌పై రష్యా భీకరదాడులుచేస్తోంది. కీవ్‌లక్ష్యంగా తెల్లవారుఝామునుంచి క్షిపణులతో రష్యా సైన్యం విరుచుకుపడుతోంది. 70కిపైగా క్షిపణులుప్రయోగించింది. ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలైన తర్వాత ఇంతటి భారీ స్థాయిలో క్షిపణిదాడులు ఇదే మొదటిసారి. రష్యా చర్యలతోకీవ్‌లో మౌలికసదుపాయాలు దెబ్బతిన్నాయి. నీటిసరఫరాకు తీవ్ర అంతరాయ ఏర్పడింది. మెట్రోసర్వీసులునిలిపివేసి స్టేషన్లను షెల్టర్లుగా వినియోగించుకునేందుకు



ప్రజలకు పిలుపునిచ్చారు. కీవ్‌లోని సెంట్రల్ జిల్లాలు, డెస్న్యాన్‌జిల్లాలో పేలుళ్ల మోతమోగుతున్నాయి. దేశం మొత్తంగా విద్యుత్‌సరఫరానిలిచిపోయింది. ఉక్రెయిన్ నివాసితప్రాంతాలపై రష్యా క్షిపణిదాడుల్లోప్రాణాలు కోల్పోయిన వారిలో ఏడాదిన్నరచిన్నారికూడా ఉన్నట్లు బలగాలు గుర్తించాయి. క్రివ్యీరీ నగరంలో ఇళ్లశిథిలాలకింద అత్యవసర బృందాలు గాలిస్తుండగా శిశువుతోపాటుమూడు మృతదేహాలు లభించాయి. రష్యా ప్రయోగించిన 76 క్షిపణుల్లో 16 తమ గగన తలరక్షణ వ్యవస్థల్ని తప్పించుకుని రాగలిగాయని, మిగిలినవాటిని అడ్డుకున్నట్లు ఉక్రెయిన్ రక్షణ దళాలు వెల్లడించాయి. నివాసభవనాలు, విద్యుత్ సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నట్లు తెలిపారు. క్యీవ్‌పై ప్రయోగించిన 40 క్షిపణుల్లో 37 క్షిపణులను ఉక్రెయిన్ కూల్చివేసిందని కీవ్ మిలిటరీ ప్రతినిధి మైఖైలో షమనోవ్ తెలిపారు. రష్యాదాడులు అత్యంత హేయకరమని రష్యన్‌సమాఖ్య లక్ష్యం ఉక్రేనియన్లను నిరంతరం ఒత్తిడిలో ఉంచడమేనని ఆర్థికమంత్రియులియా స్విరిడెండో సోషల్‌మీడియా పోస్ట్‌లో రాసారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ వీడియోప్రసంగం విడుదలచేసారు. రష్యా తదుపరిదాడులకోసం ఇంకా అనేక క్షిపణులను నిల్వచేసుకుందని, కీవ్‌కు మరింత మెరుగైన గగనతల రక్షణ వ్యవస్థలను సరఫరాచేయాలని పాశ్చాత్యమిత్రదేశాలను అభ్యర్థించారు. ఉక్రెయిన్ తిరిగిపుంజుకునేంత బలంగా ఉందని జెలెన్స్కీ వెల్లడించారు. మాస్కో రాకెట్ ఆరాధకులు దేనిపై ఆధారపడుతున్నారో అది ఎప్పటికీ ఈ యుద్ధంలో శక్తి సమతుల్యతను మార్చలేదని ఆయన అన్నారు. రష్యా ఆక్రమిత నగరంలో ఉక్రెయిన్ జరిపిన దాడుల్లో 12 మంది మాస్కో అధికారులు హతమయ్యారు. ఉక్రెయిన్‌పై రష్యా 76 క్షిపణులతో దాడులు జరిపింది. విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని రష్యా చేసిన దాడులతో పలు నగరాలు అంధకారంలో మగ్గిపోయాయి. గడ్డకట్టించే చలిలో విద్యుత్ సదుపాయం లేకుండా చేస్తే ఆ చలిని తట్టుకోలేక సైనికులు, పౌరులు ఉక్రెయిన్ వీడి వెళ్లిపోతారన్న వ్యూహంతో రష్యా ఈ దాడులకు దిగింది. 76 క్షిపణుల్లో ఎన్నింటిని ఉక్రెయిన్ వాయుసేన అడ్డుకోగలిగిందో స్పష్టమైన అంచనాలు లేవు. క్రివీయ్ రియా ప్రాంతంలో రాకెట్ దాడిలో ఒక ఇల్లు పూర్తిగా ధ్వంసం కావడంతో అందులో ఉన్న కుటుంబసభ్యులు నలుగురు మరణించారు. వారిలో ఏడాదిన్నర వయసున్న బాలుడు ఉండడం అందరినీ కంటతడిపెట్టిస్తోంది. నికోపోల్, మార్హానెట్స్, చెర్వోనోహ్రిగివ్కా వంటి నగరాల్లో విద్యుత్ లైన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. చాలా నగరాల్లో జీరో కంటే తక్కువకి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. విపరీతమైన చలి వణికిస్తూ ఉన్న సమయంలో విద్యుత్ లేకపోవడంతో హీటర్లు పనిచేయక ప్రజలు గడ్డకట్టుకుపోతున్నారు. ప్రస్తుతం అధికారులు విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. మరోవైపు రష్యా మరిన్ని క్షిపణి దాడులు చేస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చెప్పారు.

# ఎనిమిదేళ్ల అవినీతి, అశాంతిని కట్టడి చేసాం



## ఈశాన్య భారత్ పర్యటనలో ప్రధాని మోడీ

**షిల్లాంగ్(మేఘాలయ), డిసెంబరు 18:** ఈశాన్యభారత్‌లో ఎనిమిదేళ్లుగా అశాంతికి కాలం చెల్లిందని, అవినీతినికూడా కట్టడిచేసి అభివృద్ధివైపు నడిపించామని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఈశాన్యమండలి స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రసంగించిన మోడీ ఈశాన్యభారత్‌లో ఎదురయిన అన్ని అడ్డంకులకు రెడ్‌కార్డ్‌వేసామని అవినీతి, అశాంతి, రాజకీయ అభిమానాలకు తావులేకుండా నిష్పక్షపాతమైన అభివృద్ధికి బాటలువేసినట్లు తెలిపారు. ఫుట్‌బాల్‌గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన సభలో ప్రధాని మాట్లాడుతూ ఫుట్‌బాల్‌లో అయితే కొందరు క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఆడతారని వారికి రెడ్‌కార్డువేసి బయటికి పంపించేస్తారని, అదేవిధంగా ఈశాన్యంలో గడచిన ఎనిమిదేళ్లుగా ఉన్న అవినీతి, అశాంతికి రెడ్‌కార్డ్‌వేసామని, అభివృద్ధికి విగాతంగా ఉన్న అన్ని అడ్డంకులకు రెడ్‌కార్డ్‌వేసి అభివృద్ధిని పరుగులుపెట్టించామన్నారు. ఈశాన్యప్రాంతంలోక్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. దేశంలోని మొట్టమొదటి క్రీడా యూనివర్సిటీ ఏర్పాటయిందని, 90 ప్రధాన క్రీడా ప్రాజెక్టులు ఈప్రాంతంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈరోజు ఖతార్‌లో ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ఫైనల్స్ జరుగుతున్నాయని, తానుసైతం ఆదివారం షిల్లాంగ్‌లో ఒక ఫుట్‌బాల్ క్షేత్రంలో ఉన్నానని అన్నారు. అక్కడ ఫుట్‌బాల్ ఫైనల్‌పోటీలు జరుగుతుంటే ఇక్కడ మనం అభివృద్ధిలో పోటీపడుతున్నామని అన్నారు. నేడు ఖతార్‌లో ప్రపంచకప్ కొనసాగుతోందని, విదేశీ టీమ్‌లను అభినందిస్తున్నామన్నారు. త్వరలోనే భారత్‌కూడా అలాంటి ప్రపంచస్థాయి క్రీడా ఈవెంట్లను నిర్వహించేస్థాయికి వస్తామని, మన మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేస్తామని అన్నారు. మనం మన సొంత టీమ్‌లను సొంత గడ్డపైనేఅభినందించుకునే రోజులు వస్తాయన్నారు. ఈశాన్య ప్రాంతాన్ని మొత్తం దేశంతో కనెక్టివిటీని పెంచామన్నారు. 2014కు ముందు వారానికి 900 విమాన సర్వీసులు ఉండేవని ఇపుడు 1900 విమానసర్వీసులు నడుస్తున్నాయన్నారు. కృషి ఉడాన్ యోజన కింద ఈశాన్యంలోని రైతులకు ఈ విమానయానం సులువయిందన్నారు. 2020 ఆగస్టులోప్రారంభించిన కృషి ఉడాన్‌యోజన స్కీం రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల రవాణలో ఉపయోగపడుతుందన్నారు. జాతీయ అంతర్జాతీయ రూట్లలో సరుకురవాణాకు కృషి ఉడాన్ యోజన ఎంతో మేలయిందిగా నిలిచిందన్నారు. ఈశాన్యప్రాంతంలో ఇపుడు ఆరువేల మొబైల్ టవర్లను ఏర్పాటుచేసామని, సుమారు ఐదువేల కోట్లు ఇందుకోసం ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. ఈప్రాంతంలో 150 ఏకలవ్య మోడల్ స్కూళ్లు రానున్నాయన్నారు. పర్వత్‌మాలా స్కీం, పిఎం దేవ్‌ఐఎన్ఇ ప్రాజెక్టు వంటివి ఈశాన్యంలో త్వరలోనే అమలుకువస్తాయన్నారు. ఈశాన్యప్రాంతంలో విభజించి పాలించేపద్ధతిని గత ప్రభుత్వాలు అనుసరించాయని ఈ ప్రాంతాన్ని దేశంనుంచే వేరుచేసాయని విమర్శలు గుప్పించారు. ప్రస్తుత ప్రభుత్వం శాంతి, అభివృద్ధివైపే అడుగులు వేస్తున్నదన్నారు. ఈశాన్యప్రాంతంలోని సరిహద్దుప్రాంతాలు చివరిమైలు కాదని, మనకు ప్రధాన పిల్లర్లని గుర్తించాలన్నారు. ప్రస్తుతం కేంద్రం సరిహద్దుగ్రామాల ప్రాజెక్టును చేపట్టిందన్నారు. గతప్రభుత్వాలుచేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు పొరుగుదేశం ప్రభుత్వాలకు మేలుజరుగుతున్నదన్నారు. ఇపుడు సరిహద్దు గ్రామాల్లో మంచి కనెక్టివిటీకి ప్రాధాన్యం ఇస్తున్నామని, రోడ్లు, రైలు, విమానసర్వీసులను కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. గత ఏడాది తాను వాటికన్ నగరాన్ని సందర్శించానని, పోప్‌ను భారత్‌కు రావాలని ఆహ్వానించానన్నారు. ఆ నాటి భేటీ తనపై ఎంతోప్రభావం ఉందని, జీవనశైలిలో మానవాళి ఐక్యత ఎంతముఖ్యమో తనకు తెలిసివచ్చిందన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షా, ఎనిమిది ఈశాన్యరాష్ట్రా మంత్రులు, గవర్నర్లు హాజరయ్యారు. 1972లో ఏర్పాటయి ఈశాన్య ఆర్థిక మండలి ఎనిమిది రాష్ట్రాల్లోని అభివృద్ధి పనులనుపర్యవేక్షిస్తుంది. షిల్లాంగ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోప్రధాని అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసారు. సుమారు 2450 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆయన భూమిపూజచేసారు. షిల్లాంగ్‌నుంచి ప్రధాని త్రిపుర అగర్తలకు వెళ్లారు. త్రిపురలోకూడా 4350 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనచేసారు. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద గృహ్‌ప్రవేశ్ పథకాన్ని కూడా ప్రారంభించి లబ్ధిదారులకు ఇళ్లతాళాలను అందచేసారు. ఈ గృహపథకం 3400 కోట్లతో నిర్మించామని, రెండు లక్షల కుటుంబాలకు మేలుజరుగుతున్నదని పేర్కొన్నారు. అలాగే త్రిపురలోని అగర్తలా బైపాస్‌రోడ్డును ప్రారంభించారు. ఎన్‌హెచ్08 ప్రారంభం వల్ల అగర్తల నగరంలోని ట్రాఫిక్ తగ్గుతుందని మోడీ,అమిత్‌షా పేర్కొన్నారు.

# మాజీ టెన్నిస్ సూపర్‌స్టార్‌కు జైలు నుంచి విముక్తి



**లండన్, డిసెంబరు 18:** మాజీ టెన్నిస్ సూపర్‌స్టార్ బోరిస్ బెకర్‌ను లండన్‌జైలునుంచి విడుదలచేసారు. 2017లోని దివాలా కేసుకు సంబంధించి ఆయన జైలుశిక్ష అనుభవించిన సంగతి తెలిసిందే. 55 ఏళ్ల జర్మన్ అయిన బోరిస్ బెకర్ ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్‌గా నిలిచారు. జైలునుంచి విడుదలయిన తర్వాత ఆతడిని బ్రిటన్‌నుంచి జర్మనీకి అప్పగిస్తారు. రుణాలు చెల్లించడాన్ని ఎగవేసేందుకుగాను బెకర్ 2.5 మిలియన్ పౌండ్లు అంటే 3.1 మిలియన్ డాలర్ల ఆస్తులు, ఇతర రుణాల వివరాలను దాచిపెట్టారని అభియోగాలునమోదయ్యాయి. విచారణలో రుజువు కావడంతో బోరిస్‌బెకర్‌కు రెండున్నరేళ్లపాటు జైలుశిక్షను విధించారు. 2017లో ఆయన దివాలా తీసినట్లు ప్రకటించారు. రుణదాతలకు 50 మిలియన్ పౌండ్ల రుణాలు బకాయిలుపడ్డారు. మజోర్కాలోని స్పానిష్ దీవుల ఎస్టేట్‌పై ఉన్న రుణాన్ని కూడా చెల్లించలేదని తేలింది. దక్షిణ లండన్‌లోని సౌత్‌వార్క్‌కోర్టు జడ్జి సగం శిక్షను జైలులో అనుభవించారని 2012నుంచి బ్రిటన్‌లోనే ఉంటున్న బోరిస్ శిక్షాకాలం సగం పూర్తిచేసినట్లు ప్రకటించారు. రెండురోజుల క్రితమే ఆయన్ను విడుదలచేసారు. ఆయన్ను జర్మనీకి అప్పగిస్తారని అధికార వర్గాలు తెలిపాయి. నైరుతి లండన్‌లోని వాండ్స్‌వర్త్‌జైలులో తొలినాళ్లలో శిక్షను అనుభవించారు. అక్కడికి సమీపంలోనే ఉన్న ఆల్ ఇంగ్లండ్ క్లబ్‌లోని వింబుల్డన్ మైదానంలోనే మూడుసార్లు ఆయన వింబుల్డన్ టైటిళ్లు గెలిచారు. ఆ తర్వాత తక్కువ సెక్యూరిటీ ఉన్న హంటర్‌కోంబ్ జైలుకు తరలించారు. దక్షిణ ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ సమీపంలో ఈ జైలు ఉంది. నేరస్తుల కింద వివిధ దేశాలకు అప్పగించే నేరగాళ్లను ఇక్కడకు తరలిస్తారు.

# అబ్‌కీ బార్ 200 పార్

## మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి నినాదం

**భోపాల్, డిసెంబరు 18:** గుజరాత్‌లో వచ్చిన అనూహ్యవిజయంతో భారతీయ జనతాపార్టీ పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లో ఈసారి మరింతగా విజయం సాధించే కసరత్తులు ఇప్పటినుంచే మొదలుపెట్టింది. మధ్యప్రదేశ్‌లో 2023లో జరిగే అసెంబ్లీఎన్నికలకు పార్టీ నినాదాన్ని కూడా సిద్ధంచేసుకుంది. అబ్‌కీబార్ 200 పార్ అనే నినాదంతో ఎన్నికలకు వెళ్లాలనినిర్ణయించింది. 230 మంది సభ్యులున్న అసెంబ్లీలో 200కిపైగా స్థానాలు సాధించే లక్ష్యంతో ఉండాలని పార్టీ హైకమాండ్ ఇప్పటికే రాష్ట్రానికి సంకేతాలిచ్చింది. 20ఏళ్లుగా మధ్యప్రదేశ్‌లో కాషాయం పార్టీ అధికారంలో ఉంది. ఈసారి 51శాతం ఓట్లను సాధించాలని నిర్ణయించింది. 51శాతం ఓట్లవాటాతోపాటు 200స్థానాలు గెలుచుకోవాలనినిర్ణయించినట్లు రాష్ట్ర బిజెపి చీఫ్ విడిశర్మ మీడియాకు తెలిపారు. పార్టీ ఎగ్జిక్యూటివ్‌కమిటీ సమావేశం కాంతిజిల్లాలో జరిగిన తర్వాత ఆయన మీడియాతోమాట్లాడుతూ అబ్‌కీబార్200పార్ అన్న ఎన్నికల నినాదంతో



వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతామని ఆయన అన్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 53శాతం ఓటుబ్యాంకును సాధించామని మధ్యప్రదేశ్‌లో ఈసారి 51శాతం ఓట్లుసాధిస్తామని ఆయన ధీమా వ్యక్తంచేసారు. కార్యవర్గసమావేశంలో ఎంపి ముఖ్యమంత్రిశివరాజ్‌సింగ్ చౌహాన్ ఇతర సీనియర్‌నాయకులు అందరూ పాల్గొన్నారు. 15ఏళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కమల్‌నాథ్ ఆధ్వర్యంలో స్వతంత్రు మద్దతు, సమాజ్‌వాదిపార్టీ, బహుజన్‌సమాజ్‌పార్టీ ఎమ్మెల్యేలతో ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అయితే జ్యోతిరాదిత్యసింధియాకు విధేయులైన 24మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటుచేయడంతో బిజెపి మళ్లీ అధికారంలోకి వచ్చింది. శివరాజ్‌సింగ్‌చౌహాన్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. 2018 ఎన్నికల్లో కాషాయం పార్టీకి 41.02 శాతం ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌పార్టీ 40.89శాతం ఓట్లుసాధించింది. 15నెలలపాటు బిజెపి విపక్షంలోనే ఉంది. తర్వాత 22 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సింధియాతోసహా తిరుగుబాటుప్రకటించి కూటమిగా బిజెపికి మద్దతుపలకడంతో మళ్లీ అధికారంలోకి రాగలిగింది.

# ఫిలిప్పీన్స్ మావోయిస్టు ఉద్యమనేత సిసాన్ కన్నుమూత

**మనీలా, డిసెంబరు 18:** ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘకాలంపాటు మావోయిస్టు కల్లోలిత ఉద్యమంనిర్వహించిన కీలక ఫిలిప్పీన్స్‌నేత జోస్ మారియా సిసన్ తన 83వ ఏట తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం ఆయన ఆశ్రయం పొందుతున్న నెదర్లాండ్స్‌లో అంతిమశ్వాస విడిచినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్‌కూడా అయిన సిసాన్ ఫిలిప్పీన్స్‌లో సుదీర్ఘకాలం పాటు మావోయిస్టు ఉద్యమాన్ని కొనసాగించారు. 1987లో శాంతిచర్చలు విఫలం అయనప్పటినుంచి సిసాన్ నెదర్లాండ్స్‌లోనే నివసిస్తున్నారు. పిలిప్పీన్స్ కాలమానం ప్రకారంరాత్రి 8.40 గంటలకు చనిపోయినట్లు తేలింది. ఉట్రెచ్‌లోని ఆసుపత్రిలో రెండువారాలపాటు చికిత్సపొందిన జోస్‌మారియా చివరకు కన్నుమూసారు. ఆయన మరణంపై ఫిలిప్పీన్స్ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటన విడుదలచేసింది. జోస్‌మారియా మరణంతో ఫిలిప్పీన్స్‌లో హింసకు ముగింపుపలికినట్లయిందని, శాంతిచర్చలకు ప్రధాన అడ్డంకి జోస్‌మారియా మాత్రమేనని ప్రకటించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో వారసత్వాన్ని కూడా సిసాన్ మరణంతో తుడిచేసిందని పిలిప్పీన్స్ ప్రభుత్వంప్రకటించింది. ఇపుడు ఫిలిప్పీన్స్‌లో సిసాన్‌లేని కొత్తయుగం నడుస్తుందని శాంతికాముక దేశంగా కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టంచేసింది. అమెరికా సామ్యవాద పాలనను అంతంచేసేందుకు సిసాన్ సుదీర్ఘ కాలంపాటు మావోయిస్టు ఉద్యమం నిర్వహించారు. అమెరికా అధీనంలోని ప్రభుత్వాన్ని కూలదోసి మావోయిస్టు ప్రభుత్వ స్థాపనకు అహరహం శ్రమించారు. అయితే అమెరికా సిసాన్‌తోపాటు ఆయన నాయకత్వంలోని కమ్యూనిస్టు పార్టీని విదేశీ ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చింది. ఫిలిప్పీన్స్‌లో సాయుధ తిరుగుబాటు 1969నుంచి ప్రారంభం అయింది. ఫెర్డినాండ్‌మార్కోస్ ప్రభుత్వం పతనానికి కారణమయ్యే స్థాయికి సాయుధ కమ్యూనిస్టు తిరుగుబాటు నడిచింది. 1980లో పతాకస్థాయికి ఉద్యమం నడిచేసమయానికి ఈ గ్రూప్‌లో 26వేల మంది సాయుధ పోరాటయోధులు తయారయ్యారు. ఆసంఖ్య రానురాను అణిచివేతతో అతితక్కువమందికి తగ్గిపోయింది. 1986నుంచి ఫిలిప్పీన్స్ నెదర్లాండ్స్ కేంద్రంగా ఉన్న ఎన్‌డిఎఫ్‌తో



శాంతిచర్చలు కొనసాగిస్తూనే ఉంది. ఒకప్పటి సిసాన్ విద్యార్థి అయిన రోడ్రిగో డ్యుటరెట్టీ 2016లో అధికారంలోకి వచ్చినతర్వాత తనకుతాను సోషలిస్టు నేతగా ప్రకటించుకుని శాంతి చర్చలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. తర్వాత చర్చలు రానురాను హెచ్చరికలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకునేస్థాయికి వెళ్లింది. డ్యుటరెట్టీ అధికారికంగానే మావోలతో కటీఫ్‌చేసుకున్నారు. 2017లో ఈగ్రూపును ఒక ఉగ్రవాదసంస్థగా ప్రకటించారు. శాంతిచర్చలుజరుగుతున్న తరుణంలోనే ఈగ్రూపు పోలీసులు, సైనికులను హత్యచేసిందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే వందలాది మంది కమ్యూనిస్టు తిరుగుబాటు దారులు ప్రభుత్వానికి లొంగిపోయారని, స్వేచ్ఛాజీవితంకోసం వారికి ఆర్థికసాయం కూడాప్రకటించినట్లు ఫిలిప్పీన్స్ సర్కారు ప్రకటించింది. దేశంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో తీవ్రస్థాయి ఘర్షణలు జరుగుతున్నాయి. ఇస్లామిస్టు వేర్పాటువాద గ్రూపులు, మరికొన్ని తీవ్రవాద గ్రూపులు తరచూ కిడ్నాప్‌లకు పాల్పడుతుండటంతో ఘర్షణలు తీవ్రస్థాయిలో జరుగుతున్నట్లు చెపుతున్న ప్రభుత్వం తీవ్రంగా అణిచివేస్తామన్నారు.

# 65.76 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ కేసులు

## 66.71 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**జెనీవా, డిసెంబరు 18:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి 65.76 కోట్ల మందికి కరోనా సోకి 66.71 లక్షలమందిచనిపోయారు. మరో 38,134 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.96 కోట్లమంది వరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాకేసులు 24.14కోట్లకుపైగా నమోదుకాగా 19.73 లక్షలమందిచనిపోయారు. 7757 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.51 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.05 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.73 లక్షలమందిచనిపోయారు. మరో 9362 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.83 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.34 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.05 లక్షలమంది చనిపోయారు. మరో 9824 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.22కోట్లకుపైగా నమోదుకాగా మరో 97.47లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.61 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.39 లక్షలమందిచనిపోయారు. మరో 10,199 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.36 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 10.94 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

ఆఫ్రికాదేశాల్లో మొతట్టం 1.27 కోట్లకుపైగా బాధితులుండగా వారిలో 2,58,284 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,44,181 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగా మొత్తం 1.33 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 22,884 మందిచనిపోయారు. రికవరీలు 1.28 కోట్లవరకూ ఉన్నాయి. మరో 5,45, 876 మంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోచేరి సతమతం అవుతున్నారు.

# ఉత్తర కొరియా మిసైల్ ప్రయోగం

## జపాన్‌లో ఎమర్జెన్సీ అలర్ట్

**టోక్యో, డిసెంబరు 18:** కిమ్ జోంగ్ ఉన్ నిరంకుశ పాలనకు పెట్టింది పేరు. ఎప్పటికప్పుడు క్షిపణి పరీక్షలు చేపడుతూ తన పొరుగుదేశాలతో పాటు అగ్రరాజ్యం అమెరికాకు సైతం హెచ్చరికలు చేస్తుంటారు. తాజాగా మరోమారు క్షిపణిపరీక్షలు చేపట్టి జపాన్‌లో అలజడి సృష్టించారు. తాజాగా మరోమారు క్షిపణి పరీక్షలు చేపట్టి జపాన్‌లో అలజడి సృష్టించారు. తూర్పు తీరంలోని సముద్ర జలాల్లోకి ఉత్తర అనుమానిత బాలిస్టిక్ మిసైల్ ప్రయోగం చేపట్టినట్లు దక్షిణ కొరియాతో పాటు జపాన్‌అధికారులు వెల్లడించారు. నేటి తెల్లవారుజామున ఈ ప్రయోగం జరిగిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ అఫ్‌స్టాఫ్ తెలిపారు. మరోవైపు జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా సైతం ధృవీకరించారు. ఈ క్రమంలో ఎమర్జెన్సీ అలర్ట్ ప్రకటించారు జపాన్ ప్రధాన మంత్రి. కొరియన్ ద్వీపకల్పం, జపాన్ మధ్యలోని సముద్ర జలాల్లోఈ మిసైల్‌పడినట్లు జపాన్ రోణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. అయితే జపాన్ తీరానికి ఎంత దూరంలో పడిందనే విషయాన్ని వెల్లడించలేదు. మరోవైపుజపాన్ ఎక్స్‌క్లూసివ్ ఎకనామిక్ జోన్‌కు వెలుపల పడినట్లు ఆ దేశ జాతీయ టెలివిజన్ పేర్కొంది. అమెరికాను చేరుకునేంత అత్యాధునిక ఖండాంతర బాలిస్టిక్ మిసైల్ పరీక్షలను నిర్వహించబోతున్నామని ఉత్తర కొరియా ప్రకటించిన మూడో రోజే ఈ ప్రయోగం జరగటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఐర్లాండ్ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన లియో ఎరిక్ వారద్కర్

**న్యూఢిల్లీ,డిసెంబరు 18:** ప్రపంచంలోని ఈ ప్రాంతంలో సంకీర్ణ ఒప్పందాల్లో మధ్యలోనే అధికారాన్ని సునాయాసంగా అప్పగించడమనేది ప్రమాదకర ప్రతిపాదనే అయినప్పటికీ ఐర్లాండ్‌లో మాత్రం ఆ దేశ ప్రధానమంత్రిగా లియో ఎరిక్ వారద్కర్ (43) శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ప్రధానిగా ఆయనకు ఇది రెండోపర్యాయం. 2017లో తొలిసారి దేశ ప్రధానిగా వారద్కర్ బాధ్యతలు నిర్వర్తించారు. గత ప్రభుత్వం వారద్కర్ 2020 నుంచి డిప్యూటీ పిఎంగా, వాణిజ్య మంత్రిగా సేవలందించారు. ఇప్పటివరకు ప్రధాని బాధ్యతలు నిర్వర్తించిన మైఖేల్ మార్టిన్.. లియో ఎరిక్ వారద్కర్ మంత్రివర్గంలో డిప్యూటీ ప్రధానమంత్రిగా కొనసాగుతారు. ఐరిష్ పార్లమెంట్‌లో వారద్కర్‌ను పిఎంగా ఎన్నుకునేందుకు 87 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా 62 మంది ఆయనకు వ్యతిరేకంగా ఓటేశారు. 2020 జూన్ 26న గ్రీన్‌పార్టీ, ఫియాన్నా ఫాయిల్, ఫైన్ గాయెల్ పార్టీలతో కూడిన మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటయింది. అయితే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఫియాన్నా ఫాయిల్ పార్టీ నాయకుడు మైఖేల్ మార్టిన్ ఈ యేడాది డిసెంబరు 16 వరకు ప్రధానమంత్రిగా దేశానికి సేవలంది ఆ తర్వాత ప్రధానమంత్రి పదవిని లియో ఎరిక్ వారద్కర్‌కు అప్పగించాలి. ఇదిలా ఉండగా ఐర్లాండ్‌కు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వారద్కర్‌కు భారతీయ మూలాలున్నాయి. ఆయన తల్లిదండ్రుల్లో తండ్రి అశోక్ భారత్‌లోని మహారాష్ట్రకు చెందిన వారు కాగా, తల్లి ఐరిష్ మహిళ. ఇక్కడ చెప్పుకోవాల్సిన అంశమేమంటే తాము స్వలింగ సంపర్క నాయకులమని బహిరంగంగానే ప్రకటించిన కొద్దిమందిలో వారద్కర్ ఒకరు. క్వాలిఫైడ్ మెడికల్ ప్రాక్టీషనర్ అయిన మాథ్యూబారెట్‌తో కలిసి వారద్కర్ సహజీవనం చేస్తున్నారు. వారద్కర్ కూడా వైద్యుడే. 2015, జనవరి 18 తన 36 జన్మదినం సందర్భంగా రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వారద్కర్ తాను స్వలింగసంపర్కుడినని బహిరంగపరిచారు. ఇదిలా ఉండగా.. వారద్కర్ వైద్యవిద్య పూర్తి చేసిన తర్వాత ముంబైలోని కెఇఎం ఆస్పత్రిలో తన ఇంటర్న్‌షిప్ పూర్తి చేశారు. ఆయన తరుచుగా భారత్‌ను, ప్రత్యేకంగా మహారాష్ట్రను సందర్శిస్తుంటారు. ఆయన చివరిసారిగా తన భాగస్వామితో కలిసి 2019లో భారత్‌కు వచ్చారు. వారద్కర్ జి-20 సమావేశాల్లో పాల్గొనేందుకు సాధ్యమైనంత త్వరలో భారత్‌కు వచ్చే అవకాశం ఉందని ఐరిష్ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ప్రధానిగా బాధ్య తలు చేపట్టిన వారద్కర్‌ను చాలా అంశాలు చుట్టుముట్టాయి. అందులో ప్రధానంగా చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉత్తర ఐర్లాండ్ ప్రోటోకాల్ అంశం ఒకటి. అలాగే దేశంలో పౌరుల జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతున్నది. మరోవైపు ఉక్రెయన్ నుంచి వస్తున్న శరణార్థుల తాకిడి, ఇప్పటికే పెరిగిపోయిన ఇంధన బిల్లులు వంటి వాటిపై ప్రధాని వారద్కర్ దృష్టి కేంద్రీకరించాల్సి ఉన్నది.



# ఇంధన ట్యాంకర్ పేలి 19 మంది మృతి, 32 మందికి గాయాలు

**కాబూల్, డిసెంబరు 18:** ఆఫ్ఘన్ రాజధాని కాబూల్‌కు ఉత్తర ప్రాంతంలోని ఒక ఇంధన ట్యాంకర్‌సొరంగంలో పేలడం వల్ల 19 మంది చనిపోగా మరో 32 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సలాంగ్ సొరంగం కాబూల్‌కు ఉత్తరంవైపు 80 మైళ్లదూరంలో ఉంది. 1960లో ఈ సొరంగాన్ని నిర్మించారు. సోవియట్ దండయాత్రకు సాయం చేసేందుకు ఈ సొరంగాన్ని అప్పట్లో నిర్మించారు. ఆఫ్ఘనిస్తాన్ ఉత్తర దక్షిణప్రాంతాలను ఈ సొరంగం కలుపుతుంది. పర్వాన్‌ప్రావిన్స్‌కు చెందిన ప్రతినిధి హిమాతుల్లా షమీమ్ మాట్లాడుతూ ముందురోజురాత్రి ఈ సొరంగంలోజరిగిన పేలుడు వల్ల 19 మందిచనిపోయారని వారిలో మహిళలు చిన్నపిల్లలు కూడా ఉన్నట్లు తెలిపారు. శిధిలాల కింద చిక్కుకున్నవారిని వెలికితీసి ఆసుపత్రికితరలించినట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని దర్యాప్తుకొనసాగుతున్నట్లు తెలిపారు. రాత్రి 8.30 గంటలప్రాంతంలో ఈపేలుడు సంభవించిందని అన్నారు. పరవాన్ ఆరోగ్యశాఖ ఇప్పటివరకూ 14 మంది మృతదేహాలు, 24 మంది తీవ్రంగా గాయపడినట్లు ప్రకటించింది. వారిలో ఐదుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నారు. మిగిలినవారు పూర్తిగా కాలిన గాయాలతో గుర్తుపట్ట లేకుండా ఉన్నట్లు వైద్య అధికారులు తెలిపారు. అంతకుముందు ఈ సొరంగంలో పొగలు రావడంచూసి సిబ్బంది అప్రమత్తం అయ్యారు.

# మొదటి భార్య వ్యతిరేకించిందని రెండో భార్యను చంపి ముక్కలు చేసిన భర్త!

**రాంచీ, డిసెంబరు 18:** జార్ఖండ్ సాహెబ్‌గంజ్‌లో అత్యంత పాశవిక ఘటన వెలుగుచూసింది. రెండో భార్యను భర్త దారునంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని 50 ముక్కలుచేశాడు. వాటిని తీసుకెళ్లి వివిధ ప్రదేశాల్లో పడేశాడు. నూతనంగా నిర్మిస్తున్న ఓ భవనం వెనుక మృతురాలి కాలు దొరకడంతో పోలీసులు శునకాలను రంగంలోకి దింపి ఆ ప్రాంతమంతా వెతికారు. మొత్తం 18 శరీర భాగాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా కొన్ని లభించాల్సి ఉందన్నారు. భర్తను అదుపులోకి తీసుకున్నారు. అతని కుటుంబసభ్యుల ప్రమేయం కూడా ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఆదివాసి తెగకు చెందిన మృతురాలి పేరు రూబిక పహాడిన్ (22). దిల్దార్ అన్సారీ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. అతనికి అప్పటికే పెళ్లి అయింది. అయినా ఇద్దరూ రెండేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. ఈ విషయం మొదటి భార్యకు తెలియడంతో గొడవపెట్టుకుంది. దీంతో రూబికతో వాగ్వాదానికి దిగడంతో ఆమెను హతమార్చాడు అన్సారి.



# ఒక్కరోజులో కరోనా కేసులు 172, ఒకరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,952

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 172 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మతి, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,952కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,728 మంది కోలుకోగా 3552మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,672కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

# గణనాథుని సన్నిధిలో పలువురు ప్రముఖులు


అయ్యప్ప భక్తులతో కిటకిటలాడుతున్న కాణిపాకం ఆలయం

**కాణిపాకం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈమేరకు అమరరాజా గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు గల్లా రామచం ద్రనాయుడు, గుంటూరుకు చెందిన శివస్వామీజీ, టీటీడీ బోర్డు సభ్యులు మురంశెట్టి రాములు, తెలంగాణా శాసన మండలి సభ్యులు దయానంద్‌లు వేర్వేరుగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ పాలకమండలి సభ్యులు ముప్వల నరసింహులు శెట్టి పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి రాకతో వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తల్లో జోష్

## మంత్రి హామీతో అసమ్మతి నేతలంతా మిలాఖత్

## ఎమ్మెల్యే సిద్ధారెడ్డి నాయకత్వానికి నీరాజనాలు పట్టిన వైఎస్సార్సీ శ్రేణులు

**కదిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** కదిరి పట్టణంలోని అమృత ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన కదిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, రాష్ట్ర విద్యుత్, ఆటవీ, భూగర్భగనులు శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాకతో వైసిపి నాయకులు, కార్యకర్తల్లో సరికొత్త జోష్ నింపింది. స్థానిక అమృత పంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశానికి వైసిపి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మాలగుండ్ల శంకరనారాయణ అధ్యక్షతన ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పి చైర్మెన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి హజరుకాగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసిపి శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ధరికి చేర్చడంలో నిరంతరం శ్రమిస్తున్నాడన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు అన్నారు. ఏపిలో గతంలో ఎన్నడూలేని విధంగా సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విరివిగా చేపట్టి జనరంజక పాలనను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు పాటు పనిచేసి ప్రజలకు ఏమి ఒరగబెట్టారో వివరించాలని తేల్చి చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అనాడు ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన విదానానికి తోడ్పాటు నందించి అండగా నిలిచాడన్నారు. తండ్రి చూపించిన బాటలోనే తనయుడు జగన్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకవచ్చి గ్రామ వార్డు, సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే పాలనను తీసుకువచ్చాడన్నారు. భారతదేశం మొత్తం ఏపిని రోల్‌మాడల్‌గా తీసుకునే విదంగా జగన్ పరిపాలన సాగిస్తున్నాడన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. బిసి వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి 82వేల పైచిలుకు నాయకులకు ప్రభుత్వ శాఖలలో పదవులను కట్టబెట్టి బిసిలను అగ్ర స్థానంలో కూర్చో బెట్టారన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుని ఎటువంటి ప్రాధాన్యత కల్పించకుండా మోసం చేశాడన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సిపి శ్రేణులు తిరగులేని శక్తిగా ఎదగాలని వైఎస్ జగన్ లక్ష్యం మేరకు 175



అసెంబ్లీ స్థానాలకు అందచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నిరంతర కృషి, శ్రమతో కార్యకర్తలు నాయకుల శ్రమతో కదిరి నియోజకవర్గం నుండి వైసిపిని గెలిపించాలన్నారు. 2019 ఎన్నికల్లో స్థానిక ప్రతిపక్ష నేతకు బుద్ధి చెప్పే విదంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిషలు కష్టపడి తనకు 28 వేల మెజార్టీతో ఎమ్మెల్యే పదవిని ఇచ్చారన్నారు. కదిరి నియోజకవర్గంలో 30 సంవత్సరాల కలను సాకారం చేస్తూ ముఖ్యమంత్రి సాకరంతో 3 నేలలోనే మనకు అందచేశాడన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చలవ వల్ల జలయజ్ఞంలో బాగంగా క్రిష్ణా మిగులు జలాలను హంద్రీనీవా సుజలస్రవంతి ద్వారా తనకల్లు, నల్లచెరువు, కదిరి మండలాల్లోని చెరువులకు 3 సంవత్సరాలుగా నింపుతూనే ఉన్నామన్నారు. తలుపుల, గాండ్లపెంట మండలాలకు కూడా నీటిని అందిస్తామని మరో 15 రోజుల్లో మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభిస్తామన్నారు. రాయచోటి కదిరి డబుల్‌రోడ్డు నిర్మాణం త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రానికి 16 నెలలు కాలం మాత్రమే సమయం ఉందని ప్రతి వైసిపి కార్యకర్త సైనికుల్లా పనిచేసి కదిరి నియోజకవర్గానికి 50 వేలు మెజార్టీ సాధించి ముఖ్యమంత్రి జగన్‌కు కానుకగా ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎంపి షాకీర్, కర్నల్ నిజాం, సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, జక్కల ఆదిశేషు, వాల్మీకి పాఠశాల అధినేత పవన్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పరికి నజిమున్నిసాసాదిక్, ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# 21న రాప్తాడులో ప్రజా సంకల్ప సభ

## - వెయ్యి మందితో రక్తదాన శిబిరం, వేలాది మందికి అన్నదానం

**అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో** .వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర రాప్తాడుకు చేరుకుని ఐదేళ్లయిన నేపథ్యంలో ఆ రోజును గుర్తు చేసుకుంటూ ఈనెల 21న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిరోజు సందర్భంగా రాప్తాడు ప్రజా సంకల్ప సభ ఏర్పాటు చేయనున్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా అప్పట్లో రాప్తాడులో జరిగిన బహిరంగ సభ హైలెట్‌గా నిలిచింది. తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఉద్వేగభరితంగా చేసిన ప్రసంగం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాప్తాడు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరిస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత నాలుగు రిజర్వాయర్ల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. త్రాగు సాగు నీటి విషయాల్లో ఇచ్చిన మాట నెరవేర్చుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రజా సంకల్ప సభకు రాప్తాడు నియోజకవర్గం వేలాది మంది తరలిరావాలని ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈనెల 21న రాప్తాడులో వెయ్యి మందితో రక్తదాన శిభిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. .పేద బడుగు, బలహీన వర్గాల వారికి నేనున్నానంటూ భరోసానిస్తూసంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జననేత జగనన్న పుట్టిన రోజు సందర్భంగా రాప్తాడులో వేలాది మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# కోనసీమలో దారుణం

## భార్య మృతి.. భర్త ఆత్మహత్య



**అమలాపురం,డిశెంబర్ 18, ప్రభాతవార్త:** జీవితంలో కలిసి నడవాల్సిన భార్య విగతజీవిగా కనబడడంతో తట్టుకోలేనిభర్త ఆత్మహత్య చేసుకున్న ఉదంతం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో చోటుచేసుకుంది.స్థానిక కొంకాపల్లికి చెందిన బోణం తులసి (53) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెలవారుజామున మృతి చెందారు.విగతజీవిగా పడి ఉన్న భార్యను చూసి తట్టుకోలేని భర్త శ్రీరామ విజయకుమార్ (54)మేడమీద నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.పట్టణంలో తీవ్ర విషాదం అలుముకున్న ఈ సంఘటనలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓఎన్జీసీలో కాంట్రాక్టులు చేసే దివ్యాంగుడైన శ్రీరామ విజయకుమార్ భార్య తులసి కొంతకాలంగా నరాలకు చెందిన వ్యాధితో భాదపడుతున్నారు.ఇటీవల ఆమెకు శస్త్ర చికిత్స కూడా చేసారు.వీరి కుమార్డు విజయవాడలో ఇంటర్ చదువుతుండడంతో అన్నీతానై భార్యకు తోడుగా ఉంటూ చూసుకుంటున్నాడు.అయితే ఆదివారం ఉదయం తులసి మృతిచెందారు.దీంతో మనోవేదనకు గురైన భర్త విజయకుమార్ తన చేతులను బ్లేడుతో కోసుకుని తాము కాపురం ఉంటున్న రెండో అంతస్తు భవనం నుండి క్రిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.ఇలా భార్యాభర్తలిద్దరూ ఒకే సారి అనంతలోకాలకు వెళ్ళిపోవడంతో స్థానికంగా విసాదఛాయలు అలుముకున్నాయి.గతంలో హిమ్మత్ డ్రింక్స్ కంపెనీ యజమాని అయిన విజయకుమార్ హోటల్ గ్రీన్‌లాండ్ త్రీ స్టార్‌ను అమలాపురంలో స్థాపించి అందరికీ సుపరిసుతులయ్యారు.కాగా ఈ మేరకు విజయకుమార్ మామ తోలేటి గోవిందరావు ఇచ్చిన ఫిర్యాదుపై పట్టణ ఎస్సై ప్రభాకరరావు ఆత్మహత్య కేసుగా నమోదు చేసి ధర్యాప్తును చేపట్టారు.

# జగ్గయ్యపేట సెయింట్ థామస్ సిఎస్ఐ టౌన్ చర్చిలో వేడుక

**జగ్గయ్యపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ దేవుని దృష్టిలో దీనత్వం కలిగి ఉండాలని అప్పుడు దైవ ఆశీర్వాదం లభిస్తుందని బిషప్ కొర్నెలి ఎస్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో సెయింట్ థామస్ సిఎస్ఐ టౌన్ చర్చిలో రూ.14 లక్షలతో నూతనగా ఏర్పాటుచేసిన లిఫ్ట్‌ను బిషప్ తండ్రి రెవ డాక్టర్ జార్జ్ కొర్నెలి ఎస్ ఆదివారం ప్రారంభించారు.

అనంతరం జరిగిన ఆరాధనలో ఆయన మాట్లాడుతూ చీకటిలోవున్న నీ హృదయంలో వెలుగులు నింపేందుకు దేవుడిని ఆహ్వానించాలన్నారు. చర్చి సీనియర్ సభ్యురాలు విజయలక్ష్మి బైబిల్ ట్రైనింగ్ పూర్తిచేసుకున్న సందర్భంగా బిషప్ ఆమెకు అంగీని ధరింపజేశారు. కార్యక్రమంలో చర్చి డీనరి చైర్మన్ దోసపాటి రాజు, చర్చి కౌన్సిల్ సభ్యులు పాకాలపాటి కనక రాజు, ప్రతినిధులు జోసెఫ్, ఇమ్మాను యేల్, దేవురాజు, కుమార్ బాబు, రాజకుమారి, స్త్రీల మైత్రి సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.


వేడుకలో పాల్గొన్న రెవ డాక్టర్ జార్జ్ కొర్నెలి ఎస్, చర్చి డీనరి చైర్మన్ దోసపాటి రాజు, చర్చి కౌన్సిల్ సభ్యులు పాకాలపాటి కనకరాజు, ప్రతినిధులు జోసెఫ్, ఇమ్మానుయేల్, దేవురాజు, కుమార్‌బాబు

# రూ.150 కోట్లతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

## పర్యాటక మంత్రి రోజా



**చింతపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** పర్యాటక ప్రాంతాలను రూ.100 నుంచి 150 కోట్లతో గండికోట, అరకువ్యాలీ, పాడేరు పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని పర్యాటక శాఖ, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్‌కె. రోజా అన్నారు. చింతపల్లి మండలం లంబసింగి వద్ద ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన హరిత రిసార్ట్సు ను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా జగనన్న విశాఖను పరిపాలనా రాజధానిగానే కాదు విశాఖపరిసర ప్రాంతాలను, ఏజెన్సీలను, పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. అరకు వ్యాలీ, కొత్తపల్లి, తాజంగి, వంజంగి ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేసా _మన్నారు. పర్యాటక పరంగా ఆంధ్రప్రదేశ్ దేశంలో మూడవ స్థానాన్ని ఆక్రమించిందన్నారు. 9కోట్ల 30 లక్షలు మంది పర్యటించారని అన్నారు. ఆంధ్రా కాశ్మీర్ లంబసింగిలో ఎపిడిసి ఆధ్వర్యంలో ఇప్పటివరకు నాలుగు రిసార్ట్సు ఉన్నాయని ఇప్పుడు మరో 11 ప్రారంభించామన్నారు. 1991లో చామంతి సినిమాలో పాట చిత్రీకరణకు వచ్చానని, ఇప్పటికి అనేక సార్లు ఏజెన్సీలో పర్యటించి మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నానన్నారు. ఇప్పుడు మంత్రిగా హరితా రిసార్ట్సును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఏజెన్సీలో టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేసి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. సభాధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి సౌందర్యంతో ఆంధ్రా కాశ్మీర్ లంబసింగి పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందని చెప్పారు. స్వదేశీ సందర్శన్లో లంబసింగి, తాజంగి, చెరువుల వేనం, కొత్తపల్లి జలపాతం, అరకు వ్యాలీ పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఏజెన్సీలో 1/70 చట్టం అమలులో ఉన్నందున పరిశ్రమలు రావని, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. టూరిజం ప్యాకేజీ, టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. ఏజెన్సీలో పుట్టడం అదృష్ట మన్నారు. పచ్చని ప్రకృతి, స్వచ్ఛమైన గాలి, ప్రశాంత వాతావరణం ఏజెన్సీలో ఉంటాయన్నారు. ఏపీటీడీసీ చైర్మన్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి చిరునామాగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్హన్ రెడ్డి ఆదేశించారన్నారు. గతంలో ఆగిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేసి పర్యాటక ప్రదేశాల అభివృద్ధి చేస్తామన్నారున. ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలను ఆరు నెలల్లో సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ముందుగా రూ.3 కోట్లతో నిర్మించిన రిసార్టులను మంత్రి ప్రారంభించారు. స్థానిక గిరిజన థింసా కళాకారులతో కలిసి థింసా నృత్యం చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర, ఎంఎల్సీ వరుదు కళ్యాణి, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, జీసీసీ అధ్యక్షురాలు శోభ స్వాతి రాణి, ఏపిపి కె.అనూషాదేవి, జెడ్పీటీసీ బాల య్య, ఎంపీటీసీ ఆర్.నాగమణి, సర్పంచ్ కె.శాంతి కుమారి, ప్రాజెక్టు డివిజినల్ మేనేజర్ హరిత,ఇడి మల్‌రెడ్డి, సి.ఇ.మూర్తి, ఇఇకె రమణ, ఆపరేషన్స్ ఐడి గోవిందరావు, ఏపీటీడీసీ డైరెక్టర్లు ఆర్.రేవతి, కె.శ్రీలక్ష్మి, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో యువకులే టార్గెట్.. కిలాడీ లేడీ అరెస్ట్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** యువకులను తన ప్రొఫైల్ ఫోటోలతో ఆకర్షించి మోసగించే మాయిలేడీ"లు అధికమయ్యారు. తప్పుడు సమాచారం.రెచ్చగొట్టే పోస్టింగ్‌లతో ఆకర్షించి వారి జీవితాలతో ఆటలాడుకోవడమే కా కుండా లక్షలు దోచుకుంటున్నారు.వారికి తల్లి దండ్రులు,సమీప బంధువుల .మగ స్నేహితులు అండగా నిలవడం విశేషం.మారుతున్న పరిస్థితులలో సోషల్ మీడియా బాగా విస్తరించింది. యువత బాగా అట్రాక్ట్ అవుతోంది.యువతనే టార్గెట్ చేస్తూ కేటుగాళ్ళు రెచ్చిపోతున్నారు. తాజాగా ఓ కిలాడీ లేడీ గుట్టు రట్టయ్యింది. సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ట్రాప్ చేస్తున్న యువతని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో అందమైన ఫోటోలు,వీడియోలు పెట్టి మోసాలకు పాల్పడుతోంది ఒక యువతి.మోసపోయిన యువకుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కృష్ణాజిల్లా పోలీసులు పరాస తనుశ్రీని అరెస్ట్ చేశారు.వివిధ సినిమాలకు సంబంధించిన పాటలకు టిక్ టాక్ లైవ్ వీడియోలు చేసి యువతను అట్రాక్ట్ చేస్తోంది తనుశ్రీ.అందంగా ముస్తాబైన వీడియోలను అప్లోడ్ చేసి సోషల్ మీడియా అకౌంట్‌లో లైకులు కొట్టిన వారిని ట్రాప్ చేస్తోంది. ప్రేమ,పెళ్ళి పేరుతో యువకులను ట్రాప్ చేసి డబ్బులు వసూలు చేసింది. హైదరాబాద్‌కు చెందిన యువకుడి దగ్గర నుండి 31 లక్షల రూపాయలు లాగేసింది. బ్లాక్ మెయిల్ చేసి ఆమె డబ్బులు వసూలు చేస్తోందని



విచారణలో వెల్లడైంది. తనుశ్రీ ప్రియుడు శ్రీకాంత్‌ను కూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

లవర్స్ కలిసి తెలుగు రాష్ట్రాల్లోని చాలా మంది వద్ద నుండి డబ్బులు లాగేసిన వైనం వెలుగులోకి వచ్చింది.

హనీ ట్రాప్‌కి పాల్పడి యువకులను చీఫ్ చేస్తున్నారు ఈ లవర్స్ వీరి బారిన పడి ఎంతో మంది మోసపోయారని తెలుస్తోంది.


శ్రీనివాస రామానుజన్ ప్రతిభా పరీక్షలో విజేతలుగా నిలిచిన బాలలకు బహుమతి ప్రధానంచేస్తున్న జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు.

# శ్రీనివాస రామానుజన్ ప్రతిభా పరీక్షలో విజేతలు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ప్రపంచ గణిత మేధావి, భారతీయ ముద్దుబిడ్డశ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు నిర్వహించిన ప్రతిభా పరీక్షలో విజేతలకు ఆదివారం బహుమతి ప్రధానం జరిగింది. 23 పాఠశాలల నుండి 450 మంది విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతిని పి గాయత్రి, ద్వితీయ బహుమతిని వి యజ్ఞేశ్వర్, వి దుష్యంత్, తృతీయ బహుమతిని పి భాను కిరణ్ సాధించారు. విశేషం ఏమిటంటే విజేతలంతా చేగు విద్యాలయ చిన్నారులే. కాగా విజేతలకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు వంతున నగదు బహుమతితోపాటు షీల్డ్‌ను బహూకరించారు. అలాగే 20 మందికి కన్సోలేషన్ బహుమతిగా రూ.500ల నగదు, ప్రతి పాఠశాల నుండి టాపర్‌గా వచ్చిన విద్యార్థికి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి/కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్, కళాశాల ప్రిన్సిపాల్ జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు), టాలెంట్ టెస్ట కో-ఆర్డినేటర్, జెఆర్‌సి వైస్-ప్రిన్సిపాల్ కెవెన్ రమేష్, విశ్వభారతి డిగ్రీ కళాశాల వైస్-ప్రిన్సిపాల్ జెల్లా తిరుపతిరావు, అమ్మాణి కళాశాల ప్రిన్సిపాల్ పి సుధీర్‌కుమార్, కళాశాల ఐఐటి, ఎన్ఇఇటి అధ్యాపకులు అచ్యుతరావు, వెంకటాద్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొని విద్యార్థులకు భవిష్యత్ విజయ ప్రణాళిక గురించి అవగాహన కలిగించారు. బాలల తలిదండ్రులు కూడా ఈవేడుకలో పాల్గొన్నారు.

# విజయవాడ - ధర్మవరం- విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పాక్షిక రద్దు!

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే విజయవాడ-ధర్మవరం-విజయవాడ డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 19, 20 తేదీల్లో రెండు రోజులపాటు అనంతపురం-ధర్మవరంల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

విజయవాడ నుంచి ధర్మవరంకు ఈ నెల 19న సోమవారం బయల్దేరే నెంబర్ 17215 ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైలు విజయవాడ నుంచి రాత్రి 9:45 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 9:33 గంటలకు అనంతపురం చేరుకుంటుంది. తిరుపతి ప్రయాణంలో అనంతపురం నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17216 విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 20న మంగళవారం సయంత్రం 6:05 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 6:50 గంటలకు విజయవాడ చేరుతుంది.

# భక్తులతో పోటెత్తిన కాణిపాకం ఆలయం

**కాణిపాకం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవంసిద్ధి వినాయక స్వామి అలయం ఆదివారం కూడా భక్తుల రద్ధీతో పోటెత్తింది. గత కొద్ది నెలలుగా ఆలయంలో వారంతపు రోజుల్లో అంచనాలకు మించి భక్తుల రద్దీ వుంటోంది. ఈమేరకు ఆదివారం స్వామివారి దర్శనార్థం భక్తులు అనూహ్యంగా తరలివచ్చారు. ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి సాధారణ భక్తులతో పాటు అయ్యప్ప భక్తులు తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. దీనితో పలు చోట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఆదివారం సుమారు 20 వేల మంది వరకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారుల అంచనా. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈఓ వెంకటేశు ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# కుట్రదారుడు చంద్రబాబు మాట తప్పడు జగన్మోహన్ రెడ్డి

## - మంత్రి పెద్దిరెడ్డి

**పుట్టపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త** ఇచ్చిన మాట తప్పని నైజం జగన్‌దని, అధికార కాంక్ష చంద్రబాబు దని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నారాయణ, ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తదితరులు పాల్గొని వైఎస్ఆర్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ, వైసిపి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిజనిజాలు తెలుసుకోవాలన్నారు. 5 యేళ్ళకు ఒకసారి వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. ఓటు ప్రాధాన్యతను గుర్తించి అలసత్వం వహించ కూడాదన్నారు. 14 యేళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసింది శూన్యమన్నారు. 2014 ఎన్నికల ముందు 100 పేజీల మ్యానిఫెస్టో ప్రకటించి అధికారం వచ్చాక దానిని తొలగించిన ఘనుడు చంద్రబాబు అన్నారు. నమ్మి ఓటు వేసిన ప్రజలను మోసం చేశాడన్నారు. రాజధాని అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ సామ్రా జ్యాన్ని సృష్టించాలని చూశాడన్నారు. కొందరి స్వార్థం కోసం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ద్రోహం చేశాడన్నారు. పత్రికలు, మీడియా, ఫోటోలను అడ్డు పెట్టుకొని కుట్రలు పన్నుతున్నారని, జగన్మోహన్ రెడ్డి 3,648 కి.మీ.మేర పాద యాత్ర చేసి ప్రజల అవసరాల నుండి పుట్టినదే వైసిపి మ్యానిఫెస్టో అన్నారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించి ఈ మ్యానిఫెస్టో తయారు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టోను కనుమరుగు చేస్తే సిఎం జగన్ ప్రతి కార్యాలయంలో ఉంచారన్నారు.

# 'వక్ఫ్' ఆస్తుల రక్షణకు చర్యలు

≫ ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు పనులపై అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు.ప్రాధాన్యతగా తీసుకుని విశ్వ విద్యాలయం నిర్మాణం పనులు జరగాలన్నారు. నాడు,నేడు తరహాలో ఈపనులు చేపట్టాల న్నారు. కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేసామన్నారు.రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం.వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు,ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరం శాలపై సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిము మైనార్టీ ల ప్రయో జనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోం దన్నారు.ఇందులో భాగంగా వారికి ఆర్థికం గాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు.వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యా,వైద్య, ఆరోగ్యపరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు.రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరిం చిందన్నారు.మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు.తమ ప్రభుత్వం ఈ మూడేళ్ళకాలంలో మైనార్టీలకు అండగా నిలిచిం దన్నారు.అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణ లో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు.భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోంగార్డులను వాటి రక్షణ కోసం ఏర్పాటు చేయాలన్నారు. ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయాలన్నారు.మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సీఎం జగన్మోహనరెడ్డి ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికా రులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సీఎం ఎదుట ప్రవేశ పెట్టారు.ఈ ప్రతిపాదనపై సీఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.హజ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ విషయంలో జాప్యంగా ఉండకూడదన్నారు.కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టా లన్నారు. మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సం బంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్ధాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు.విజయవాడలో ఇటీవలనే క్రిస్టియన్ పాస్టర్లుకు గౌరవ వేత నాలను అందజేసినట్లు తెలిపారు.విదారాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో ప్రతే ్యకచర్యలు తీసుకు ంటున్నట్లు వివరించారు.వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు,ఇమామ్.,మౌజమ్‌లకు గౌరవ వేతనం,ఇతరంశాలపై మైనార్టీలకు సీఎం జగ్మో ్మహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.ఆ మేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సీఎం జగన్ ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు.ఈ సందర్భాల్లో అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు.మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేకపోవడమన్నారు.మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు.ఇందుకు ఈ ఏడాది ప్రాధాన్యతంశంగా తీసుకుని మైనార్టీలకు కొత్తశ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమా మ్‌లు,మౌజములు,పాస్టర్లుకు సకాలంలో గౌరవ వేతానాల చెల్లింపులు జరగాలన్నారు.వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇమామ్.,మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమా చారం అందిస్తున్నారన్నారు.వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపన సమాచారంపై సీఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ హాస్టళ్ళకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు. రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాని ్న కచ్చితంగా అమలు చేయాలన్నారు..ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు.మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు.మైనార్టీ యువకుల్లో,విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.వారిలోని నిపుణతను గుర్తిం చడం జరుగుతుందన్నారు.,ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాల న్నారు.వైద్యం.సంక్షేమంలో మైనార్టీలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.మైనార్టీలకు స్థానిక సంస్థ ల్లోను,నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్ నత్తనడక: సర్వేలతో కాలయాపన యేడేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని మాస్టర్‌ప్లాన్ నత్తనడకలను మరిపిస్తుంది. గత ప్రభుత్వం హైదరాబాదుకు చెందిన ఓ కన్సల్టెంట్లతో మాస్టర్‌ప్లాన్ అమలును రూపొందించి సుమారు రు.20లక్షలు చెల్లించారు. తరువాత వచ్చిన ప్రభుత్వం ఆ ప్రభుత్వంలోని దేవాదాయశాఖ కమిషనర్,ముఖ్యకార్యదర్శులకు గత ప్రభుత్వ హయాంలో రూపొందించినప్రణాళికలు నచ్చలేదు.దాంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద దేవాలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ల ప్రణాళికలను రూపొందించుటకు దేశ వ్యాప్తంగా ఉన్న ఉన్న కన్సల్టెంట్స్‌తో టెండర్లు నిర్వహించారు.ముంబాయికి చెందినో ద్రోణ కన్సల్టెంట్స్'కు అప్పగించారు. వారు నమూనాలను,ప్రణాళికలను రూపొందించిఇస్తారు.అందుకు దేవాదాయశాఖ శ్రీకాళహస్తి దేవస్థానం వారికి రూ.55లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.ఈ తతంగం సుమారు 7 సంవత్సరాల నుంచి సాగుతూనే ఉంది . . .మాస్టర్‌ప్లాన్ గమనం ఎలా సాగిందంటే . . .2016లో అప్పటి తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని అన్ని పెద్ద దేవాలయాలకు భక్తుల తాకిడిని పరిగణలోకి తీసుకొని రాబోవు 50 సంవత్సరాల లోపు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని 'మాస్టర్ ప్లాన్స్‌ను' రూపొందించుటకు హైదరాబాదులోని మూర్తి మరియు మణ్యం కంపెనీకి బాధ్యతలు అప్పగించారు. వారికి రూ.,20లక్షలు పారితోషికం చెల్లించారు.వారు మాస్టర్ అమలులో భాగంగా క్యూలైన్లు, షాపింగ్ కాంప్లెక్సులు,



దిగువ సన్నిధివీధిలో మాస్టర్‌ప్లాన్‌కు సేకరించిన స్థలం ఇదే

బాత్‌రూంలు,ఓపెన్ ఏయిర్ థియేటర్‌లను ఎక్కడెక్కడ నిర్మించాలని రూపకల్పన చేసారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం బిక్షాల గాలిగోపురం నుంచి పడమర వైపు గా ఉన్న రోడ్డును మూసివేసి అక్కడ బాత్‌రూంలు, షాపింగ్ కాంప్లెక్సును రూపకల్పన చేసారు. అలాగే స్వర్ణము తీరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించి అందించారు. మొదటి రెండవ దశల్లో పనులు చేపట్టుటకు రూ.84కోట్లతో ప్రణాళికలు అందించారు.దీని ప్రకారం అప్పటిలో దేవాదాయశాఖ ప్లాన్ అప్రూవల్ చేసారు. ఇక టెండర్లు పిలిచే స్థాయిలో ప్రభుత్వం మారింది. దాంతో 'రెడొచ్చె మొదాలెట్టు' అన్న సామెతలా మాస్టర్ ప్లాన్ మారింది.

నాడు ఆలయ పరిసరాలే!నేడు లోబావి కూడా!!

2016లో అప్పటి దేవాదాయశాఖ శ్రీకాళహస్తి ఆలయానికి వస్తున్న భక్తులను పరిగణనలోకి తీసుకొని ప్రణాళిక రూపొందించారు. ఆలయానికి పరిసరాల్లో 3.54 ఎకరాల స్థలాన్ని సేకరించారు. అందుకు సుమారు 100 మంది బాధితులకు రూ.100కోట్లు నష్టపరిహారం చెల్లించారు.వారికి ప్రత్యామ్నాయం దుకాణాలు కేటాయించారు.ఇంకొంత మందికి సుమారు ఏడు సంవత్సరాలుగా ప్రత్యామ్నాయం చూపలేదు. అయితే సేకరించిన స్థలాల్లో ఇంకా రెండు లాడ్జిల సమస్య పరిష్కారం కాలేదు. ఒక లాడ్జిలో కొంత భాగాన్ని తీసుకున్నారు. అయితే ఆయనకు సంబంధించి మొత్తం డాక్యుమెంట్లు అప్పగించాలన్న దేవస్థానం అధికారుల తీరుతో పరిష్కరింపబడలేదు.ఇక మరో లాడ్జి సన్నిధివీధిలో నష్టపరిహారం చెల్లింపుల్లో లొల్లి చోటు చేసుకుంది. ఇలా భూసేకరణలో లోసుగులుచోటు చేసుకున్నాయి. గతంలో దేవాలయం పరిసరాల్లోనే మాస్టర్ ప్లాన్ అమలు ఉండగా ప్రస్తుతం ద్రోణా కన్సల్టెన్సీకి దేవస్థానంకు సమీపంలోని లోబావిని కలిపి 175 ఎకరాల్లో మాస్టర్‌ప్లాన్‌ను రూపొందిస్తున్నారు.దాంతో బడ్జెట్ ఎంత అవుతుందో తెలియటం లేదు. ద్రోణ కంపెనీ ముఖ్యులు పలుమార్లు పరిశీలనలు జరిపారు.సర్వేలు జరిపారు. ప్రణాళిక రూపొందిస్తున్నారు. వారు మరో నెల రోజుల్లో నివేదికలందిస్తారని దేవావాయశాఖ భావిస్తుంది. వారు నివేదికలిచ్చిన తరువాత దానికి దేవాదాయశాఖ అప్రూవల్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ భకక్తులు సమర్పించిన రూ.,100కోట్లు నష్టపరిహారాల కింద చెల్లించారు. ఇది 2018లో జరిగింది. ఐదేళ్ళుగా రూ.వంద కోట్లు చెల్లించి చేతులుముడుచుకొని కూర్చొన్నారు.మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి పాలకుల మాటల్లో స్పీడ్ ఆచరణలో కనబడటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

త్వరలోనే నివేదికలొస్తాయిఃఇఓ

శ్రీకాళహస్తి మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి జాప్యానికి సంబంధించి ఇఓ వికె సాగర్‌బాబును ప్రభాతవార్త వివరణ కొరగా గతంలో ప్రణాళికలు కొంత వరకు మాత్రమే ఉండేది. ప్రస్తుతం భరద్వాజతీర్థాన్ని కలుపుకొని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.ఇందులో లోబావిలో కళ్యాణ మండపాలు, వ్యక్తిగత గదులు నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు వివరించారు.

# ఎన్ని అడ్డంకులు వచ్చినా విశాఖే పరిపాలనా రాజధాని :మంత్రి రోజా

**పాడేరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఇతర పార్టీలు అడ్డంకులు సృష్టించినా సరే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా తీర్చి దిద్దుతారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజనాభివృద్ధి శాఖామాత్యులు ఆర్.కె.రోజా స్పష్టం చేశారు. ఆదివారం చింతపల్లి మండలం లంబసింగిలో మూడు కోట్ల రూపాయల అంచనాతో పర్యాటకాభివృద్ధి సంస్థ నిర్మించిన హరిత హిల్ రిసార్ట్స్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు, అల్లూరి జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలున్నందున విశాఖను పరిపాలనా రాజధానిగానే కాకుండా పర్యాటక రాజధానిగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. 30 ఏళ్ల క్రితం 1991లో చేమంతి సినిమా షూటింగ్ కోసం ఈ ప్రాంతానికి వచ్చానని, ఇప్పుడు మంత్రిగా రావడం ఆనందంగా ఉందని గుర్తు చేశారు. అప్పటినుంచి ఈ ప్రాంతాలన్నీ అనేకసార్లు పర్యటించినప్పటికీ, ప్రస్తుతం పర్యాటక మంత్రిగా వచ్చి పర్యాటక అతిథి గృహం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. స్వదేశీ దర్శన్ పథకం కింద రూ.100 నుంచి 150 కోట్ల వరకు ఖర్చు చేసి పర్యాటకాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.



అదేవిధంగా ప్రసాదం పథకం కింద సింహాచలం అభివృద్ధికి రూ.54 కోట్లు మంజూరు అయ్యాయని, టెండర్లు కూడా పిలవడం జరిగిందని, త్వరలోనే సింహాచలం పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి రోజా వివరించారు.



# సామాజిక, విద్య పరంగా వెనుకబడిన వర్గాల కోసమే రిజర్వేషన్లు

## - జస్టిస్ చిన్నపరెడ్డి శత జయంతి సభలో జస్టిస్ చంద్రు

**అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో:** దేశంలో సామాజిక, విద్య పరంగా వెనుకబడిన వర్గాల కోసమే రిజర్వేషన్లు తీసుకొచ్చారని రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రు పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిగా జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పులు నిలిచాయని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రు పేర్కొన్నారు. జస్టిస్ చిన్నపరెడ్డి శత జయంతి సందర్భంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ స్ఫూర్తి జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పులు అన్న సదస్సులు సీనియర్ న్యాయవాది గురుప్రసాద్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (ఇబిసి) రిజర్వేషన్లు అమలు చేయవచ్చునని ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థలో 200 మందికిపైగా న్యాయమూర్తులు ఇప్పటి వరకు వచ్చి వెళ్లి ఉంటారని, వారిలో ఐదారుగురే న్యాయ చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటారని, అందులో జస్టిస్ చిన్నపరెడ్డి ఒకరని కొనియాడారు. సామాన్యులు పేద ప్రజల కోణంలో ఆలోచించి ఆయన తీర్పులు ఇచ్చే వారన్నారు. నాడు జస్టిస్ చిన్నపరెడ్డి ఇచ్చిన తీర్పులు నేటికి శిరోధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అరవిందో కేసులో మత విధానాలు ఆచరించే విషయంలో వ్యక్తులకు వ్యక్తిగత స్వేచ్ఛ ఉంటుందని ఇచ్చిన తీర్పు నేడు జరుగుతున్న పరిణామాలకు సరిపోతుందన్నారు. దేశంలో ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో మత మార్పిడులకు వ్యతిరేక చట్టం తీసుకొచ్చారని ఎవరైనా మతం మారాలంటే కలెక్టర్ల అనుమతి పొందాలన్న నిబంధనలు పొందాలని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రాథమిక హక్కులకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి నచ్చిన మత విశ్వాసాలు వారికి హక్కుగా ఉంటుందని అందుకు ఎవరి అనుమతులు పొందాల్సిన అవసరం లేదని రాజ్యాంగం చెబుతోందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా కర్ణాటకలో హిజాబ్ వివాదంలో దాదాపు 20వేల మంది విద్యార్థినిలు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొనడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. అదే విధంగా ఉద్యోగాలు పొందే సమయంలో వారు ఏ బ్యాగ్రౌండ్ నుంచి వచ్చారన్నదిపోలీసు విచారణలో చూసి ఉద్యోగం ఇవ్వడం సరైంది కాదని జస్టిస్ చిన్నపరెడ్డి ఇచ్చిన తీర్పు ప్రధానంగా నిలిచిందని గుర్తు చేశారు.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అంటూ తీసుకొచ్చిన విధానాన్ని ఆయన తప్పు బట్టారు. సామాజికంగా, విద్య పరంగా వెనుకబడిన వారిని దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్లు తీసుకురావడం జరిగిందన్నారు. అందుకు విరుద్ధంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను చేర్చి రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పడం సరైందికాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ పోవడం వల్ల రిజర్వేషన్ వర్గాలకు నష్టం జరుగుతోందన్నారు. ప్రధాన న్యాయమూర్తులను నియమించే విషయంలో ఇప్పుడు అమల్లో ఉన్న కొలీజియన్ విధానానికి తాను వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు.

కొలిజియం విధానం లోపభూయిష్టమైందని, ప్రదాన న్యాయమూర్తి ఎంపికకు ఒక హేతుబద్ధమైన విధానం అవసరమని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# బాగా పని చేస్తే ఆదరిస్తారు! లేదంటే ఇంటికి పంపుతారు

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి ప్రజలు బాగా పని చేస్తే సేవలందిస్తే ఆదరిస్తారు. లేదంటే ఇంటికి పంపుతారు.అందుకే తన కుటుంబాన్ని ప్రజా సేవకు నియమించుకున్నానని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.శ్రీకాళహస్తిలో 50సంవత్సరాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలను 'వారోత్సవాలుగా' నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో 4వ రోజు 'మెగా వైద్య శిబిరాన్ని' నిర్వహించారు.ఇక్కడి జిల్లా పరిషత్ ఆర్‌పిబియస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరానికి చెన్నై గ్లోబల్ ఆసుపత్రి, నారాయణాద్రి,తిరుపతిలోని సంకల్ప,అపోలో ఆసుపత్రుల నుంచి డాక్టర్లు హాజరయ్యారు. వేలాది మంది హాజరైన ఈ మెగా వైద్యశిబిరాన్ని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.

సేవలందిస్తే ఆదరణ:లేకుంటే తిరోగమనం:

ఈ సభకు హాజరైన వేలాది మందిని ఉద్దేశించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు రాజకీయ చైతన్యం కల్గిన వారు. సేవలందిస్తే ఆరాధిస్తారు.ఆదరిస్తారు.నిర్లక్ష్యం చేస్తే తిరస్కరిస్తారన్నారు.అందుకే తన కుమార్తె సింగపూర్‌లో చదువుతుంటే చదువుమానేసింది. తన తనయుడు కూడా ప్రజా సేవకే అంకితం చేసాను.కారణం ఓడిన తనను శ్రీకాళహస్తి జనం గెలిపించారు. వారికి సేవ చేయటం తన కనీస ధర్మం.అని వివరించారు.జగనన్న జన్మదిన సంబరాలు 16 సంవత్సరాల క్రితమే ఇక్కడ నిర్వహించాము. అప్పటిలో తాను ఎసేవా కార్యక్రమాలు నిర్వహిస్తే 30వేల మంది హాజరయ్యారు.జన్మదిన సంబరాలు శ్రీకాళహస్తి నుంచే ప్రారంభమయ్యాయని వివరించారు. ఈ ఏడాది జగనన్న 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు.ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిని చేయాలి.

పేదలు లక్షాధికారులు కావాలంటే జగనన్నే ఉండాలి:

సాఫ్ట్‌వేర్ వ్యవస్థ నాడు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అభివృద్ధి చెందింది. పేదలు లక్షదికారులు కావాలంటే జగనన్న సిఎంగా ఉండాలి. ఏ ముఖ్యమంత్రి కూడా ఇప్పటి వరకు లబ్దిదారుల ఖాతాల్లో సొమ్ములు వేయలేదన్నది జగమెరిగిన సత్యం అన్నారు. ఏ పథకం అయినా శ్రీకాళహస్తి నుంచే శ్రీకారం చుట్టారన్నారు. బాగా పని చేస్తే ఓట్లు వేస్తారు. లేదంటే సాగనంపుతారు.అందుకే జనం మధ్య,జనంతోనే గడుపుతున్నామని 30మందితో కార్యాలయం ఏర్పాటు చేసాను. అని వివరించారు.20వేల ఎకరాలను పరిశ్రమలకు కేటాయించాను. రాబోవు రోజుల్లో ఇదో పారిశ్రామిక హబ్‌గా మారుతుందని వివరించారు.జగన్ దేవునితో సమానమని వివరించారు.సమావేశంలో అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

# డిస్కం తప్పిదాలకు జనాన్ని బలి చేస్తారా?

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** విద్యుత్ లైన్ల లోపాలకు, కరెంటు కొనుగోళ్లు అవకతవకలకు, డిస్కం తప్పిదాలకు, సర్కార్ చెల్లించాల్సిన బకాయిలకు జనాన్ని బలిచేస్తారా అంటూ వైస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. జనం నడ్డి విరిచి బిల్లుల రాబడుతారా అంటూ ట్వీట్టర్‌లో ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో ఎత్తిపోసిన నీళ్లను సముద్రంలో పోసి, తొమ్మిది వేల కరెంటు బిల్లులను ఇప్పుడు జనం నెత్తిన మోపుతున్నారన్నారు. కెసిఆర్ పాలనలో ధనిక రాష్ట్రంలో దనం మాయమైందని, బంగారు తెలంగాణలో బంగారం మాయమైందన్నారు. జనాలకు గాల్లో మేడలు కట్టి, ఫాంహౌజ్ కోసం కోటలు కట్టుకున్నారన్నారు. ఫాంహౌజ్ పాలనకు మల్యూం చెల్లించాల్సింది తెలంగాణ ప్రజలా అంటూ ప్రశ్నించారు. కరెంటు బిల్లులు కట్టాల్సిన ప్రభుత్వ శాఖల బకాయిలు 2014లో రూ.1302 కోట్లు ఉండగా, 2022 నాటికి రూ.20,841 కోట్లకు ఎందుకు పెరిగిందన్నారు. తప్పుడు విధానాలు దోచుకోవటమే తప్పించి ప్రజలకు మేలు చేసే సోయి లేదన్నారు. కెసిఆర్ స్వార్థ పాలనకు తెలంగాణ ప్రజల మీద పడనున్న భారం రూ.17వేల కోట్లు అన్నారు. ఓటు వేసిన పాపానికి ప్రజలకు నెత్తిన ఇంత భారం మోపుతారా అన్నారు. కాసుల కకుర్తి కోసం ఎత్తిపోతల పేరుతో ఎత్తేసిన సొమ్ము ఒక పక్క, వాటి నిర్వహణ భారం తలకు మించడం ఇంకోపక్క అన్నారు. 2014లో ఇరిగేషన్ శాఖ విద్యుత్ బకాయిలు రూ.107కోట్లు అయితే 2020 నాటికి రూ.9268కోట్లకు పెరిగిందన్నారు. మీ మోసం బద్దమైంది. మీ ధన దాహం తెలంగాణ ప్రజలకు శాపమైందన్నారు.

# వైఎస్సార్సీ మళ్లీ రాదు..

≫ తగ్గాలన్నారు. కొంత మంది వైకాపా గాడిదెలు తనపై విమర్శలు చేస్తున్నారని, ఆ గాడిదెల గాండ్రింపులకు తాను భయపడనన్నారు. సత్తెనపల్లిలో ఎమ్మెల్యే స్థాయి వ్యక్తినుండి అధికారపార్టీ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఎవరికైనా పెన్షన్ రావా లన్నా, కౌలు రైతు మరణిస్తే ఇన్సూరెన్స్ రావాలన్నా అధికారపార్టీ నాయకులు లంచాలు అడుగుతున్నారన్నారు. ఇటీవల విజయవాడలో వైకాపా నిర్వహించిన బిసి సదస్సు వల్ల బిసిలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. బిర్యానీకి, రొయ్యల వేపుడికి బిసిలు అమ్ముడుపోరన్నారు. బిజెపి, టిడిపికి అమ్ముడుపోయే కర్మ తనకు లేదన్నారు. నేను తప్పు చేస్తే నా చొక్కా పట్టుకొని అడిగే హక్కు మీకు ఇస్తున్నానన్నారు. నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనుకుంటే సరిపోదని రాష్ట్ర ప్రజలందరూ అనుకుంటే తాను ముఖ్యమంత్రి అవుతానన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఒక దగ్గరికి చేర్చడమే తన కర్తవ్యమన్నారు. అక్రమాలకు పాల్పడే వైకాపా ప్రభుత్వాన్ని తప్పక ఓడిస్తామన్నారు. జనసేన పార్టీకి అధికారం ఇస్తే అవినీతి జరగకుండా పాలన అందిస్తామన్నారు. తనను తొక్కాలని చూస్తే పైకి లేస్తానన్నారు. తన వారాహి వాహనాన్ని అడ్డుకుంటే తన సత్తా చూపిస్తానన్నారు. 2014 ఎన్నికల్లో మాదిరిగా 2019లో కూడా ప్రతిపక్షాలు అన్ని కలిసి పోటీ చేసినట్లయితే వైకాపా అధికారంలోకి వచ్చేది కాదన్నారు. వైకాపా ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు, రౌడీయిజం పెరిగిపోయాయన్నారు. ఇప్పటివరకు అధికారం అన్నది అణగారినవర్గాలకు అధికారం అందించాలనేదే తన లక్ష్యమన్నారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన పల్నాడులో పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. తాను సమావేశానికి వెళ్తుంటే రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నుండి పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు సైతం అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అదే విధంగా రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుంటే పోలీసులు, అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారన్నారు. సభకు ముందు సత్తెనపల్లి పట్టణానికి వస్తున్న పవన్‌కళ్యాణ్‌ను నందిగం అడ్డరోడ్డు నుండి ధూళిపాళ్ళ గ్రామం వరకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ ్యలో తరలివచ్చి పూలవర్షం కురిపిస్తూ తీసుకువచ్చారు. సత్తెనపల్లి పట్టణంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. అదే విధంగా ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన బొర్రా వెంకట అప్పారావు పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సాంబశివరావు, నాయకులు తవిటి భవన్నారాయణ, తోట నరసయ్య, గ్రంధి సదాశివరావు, రాజు



ఆదివారం కౌలురైతుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న పవన్‌కల్యాణ్

# తెలంగాణను దోచుకున్నది చాలక ఇక బిఆర్ఎస్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ప్రతిపక్ష పార్టీలు ప్రధాని మోడిని విమర్శించడం పరిపాటిగా అయినా, ప్రధానికి కనీస మర్యాద పాటించడం సహజం అని బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, పార్లమెంటు సభ్యులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ మోడిని విమర్శించడం, మళ్లీ ముఖం చెల్లక కలవలేని దుస్థితి నెలకొందన్నారు. తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసమైన మోడితో సదస్సులో పాల్గొనడం లేదన్నారు. దేశ ప్రతిష్టకు ముడిపడిన జి20 సమావేశంలో సైతం కెసిఆర్ వెల్లకపోవడం ఫక్తు రాజకీయం అన్నారు. కుట్రలు కుతంత్రాలు చేసి రాజకీయం చేయడమే అన్నారు. తెలంగాణ ప్రజల కోసం, నిధుల కోసం మాత్రం ఆలోచన లేదన్నారు. ప్రధాని,కేంద్ర మంత్రులు, గవర్నర్ ఎవరితోనూ ప్రోటోకాల్ పాటించని వ్యక్తి అన్నారు. తెలంగాణను దోచుకున్న చాలక బిఆర్ఎస్ పెడుతున్నాడు అన్నారు. తెలంగాణ ప్రజల తిరస్కారానికి కెసిఆర్ గురయ్యారన్నారు. తమ అక్రమ సంపాదన నిలుపుకోవడానికి బిఆర్ఎస్ అన్నారు. ఎన్ని విన్యాసాలు చేసిన వచ్చింది ఎవరూ లేరన్నారు. చివరకు ఆప్త మిత్రుడు అయిన మజ్లీస్ అధినేత కూడా రాకుండా కూతురి పెల్లి పత్రిక ఇచ్చి వెళ్లాడన్నారు. కేంద్రం ద్వారా వచ్చిన నిధులకు లెక్క చెప్పకుండా యుసిలు ఇవ్వకుండా తొండి ఆటలు ఆడుతున్నాడన్నారు. వచ్చిన నిధులు ఎటువైపు మళ్లీస్తున్నారో చెప్పకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారడన్నారు. కేంద్రాన్ని బదనాం చేయడమే కెసిఆర్ ఎజెండా అన్నారు. ఆదాయం ఖర్చుల విషయంలో ముందుచూపు లేకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారన్నారు. అన్ని ధరలు పెంచి ప్రజల మీద నడ్డి విరుస్తుందన్నారు. ఇన్ని ఆదాయాలు వచ్చినా జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ భూములు కూడా అమ్ముతున్నారని, ఆ సొమ్ములు ఎక్కడికి పోతున్నాయన్నారు. కొత్త కొలువుల జాడ లేకుండా చేస్తున్నారన్నారు. మీ నిర్వాకం వల్ల నిరుద్యోగ భృతిరాలేదని, ఉద్యోగాలు రాలేదన్నారు. వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని మెట్రోరైలుకుఅన్నారు. మరికేంద్రం నుంచి ఇచ్చిన నిధులు ఎందుకు చెప్పలేదన్నారు. పరివార్ సర్కార్, బార్ సర్కార్, బక్వాస్ సర్కార్, శరాబ్ సర్కార్, దేశం మొత్తం మద్యం అమ్ముడమే మీ లక్ష్యం అన్నారు. ముందస్తు ఎన్నికలు కాదు, జమిలి ఎన్నికలే బిజెపి విధానం అన్నారు. టిఆర్ఎస్ పెట్టిన స్కీములు అన్ని స్కాములు అన్నారు. మోడి విధానాల వల్ల దేశం స్థిరమైన జడిడిపి ఉందని, ద్రోవ్యోల్బణం అగ్రదేశాల కంటే తక్కువగా ఉందన్నారు.

# ఫస్ట్‌టెస్ట్ టీమిండియా విక్టరీ

ఆట

## 188 పరుగుల తేడాతో బంగ్లా ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా కుల్దీప్‌యాదవ్



**ఛత్తోగ్రామ్,డిసెంబరు 18:** బంగ్లాదేశ్‌తో తలపడిన తొలిటెస్టులో భారత్ 188 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆరువికెట్ల నష్టానికి 272 పరుగులతో ఐదోరోజు ఆట ప్రారంభించిన బంగ్లాదేశ్ మొదటి గంటలోనే 4 వికెట్లునష్టపోయింది. కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 108 బంతుల్లో 84 పరుగులుచేసిదూకుడుగా ఆడినప్పటికీ స్పిన్నర్లు తోకముడవడంతో బంగ్లాదేశ్ 324 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1:0తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా కుల్దీప్‌యాదవ్‌నిలిచాడు. తొలిఇన్నింగ్స్‌లో 404 పరుగులుచేసిన టీమిండియా బంగ్లాదేశ్‌ను 150 పరుగులకే ఆలౌట్‌చేసింది. ఒడశలో 48 పరుగులకే 3 వికెట్లుకోల్పోయిన భారత్ పుజారా 90, శ్రేయస్ అయ్యర్ 86, అశ్విన్ 58, పంత్ 46, కుల్దీప్ 40 పరుగులతోరాణించడంతో 400 మార్కుదాటింది. రెండో ఇన్నింగ్స్‌లో గిల్ 110 పరు గులు, పుజారా 102 పరుగులతో నాటౌట్‌గా నిలిచి శతకాలుధించడంతో 248/2వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. తొలి ఇన్నింగ్స్ లీడ్ 254పరుగులు కలుపుకుని బంగ్లా ముందు 512 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. మూడో రోజు వికెట్ కోల్పోకుండా 42 పరుగులుచేసిన బంగ్లాదేశ్ నాలుగోరోజు ఆరంభంలో అద్భుతంగా ఆడింది. ఓపెనర్లు నజ్మల్ హొస్సేన్ షంటో 156 బంతుల్లో 67 పరుగులు చేసాడు. జాకీర్ హసన్ 224 బంతుల్లో 100 పరుగులు చేసి తొలివికెట్‌కు 124 పరుగులు భాగస్వామ్యంఇచ్చారు. ఇద్దరూ భారత బౌలర్లను అసహనానికి గురిచేసారు. యాసిర్ ఆలీ,లిట్టన్‌దాస్ త్వరగానే ఔట్ అయినా జాకర్ హసన్ సెంచరీతోరాణించడంతో బంగ్లా మెరుగపడింది. మ్యాచ్‌డ్రాగా ముగుస్తుందనుకున్నారు. జాకీర్ ఔట్ తర్వాత ముష్ఫి కర్ 50 బంతుల్లో 23, నురుల్ హసన్ మూడుపరుగులతో అక్షర్‌పటేల్ ఒకే ఓవర్‌లో ఔట్‌చేసాడు. దీనితో బంగ్లాదేశ్ నాలుగోరోజు ఆటను 272/6తో ముగించింది. చివరిరోజు ఆరంభంలోనే మెహదీ హసన్‌ను సిరాజ్ ఔట్‌చేయగా సెంచరీ దిశగా సాగుతున్న షకీబ్‌ను బౌల్డ్‌చేసిన కుల్దీప్ ఎబాదత్‌ను కూడా ఔట్‌చేసాడు. తర్వాత ఓవర్‌లోనే తైజుల్ ఇస్లాంను అక్షర్‌పటేల్ పెవిలియన్‌కు పంపించాడు. దీనితో భారత్ 188 పరుగులతేడాతో గెలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో అక్షర్‌పటేల్ నాలుగు వికెట్లు, కుల్దీప్‌యాదవ్ మూడు వికెట్లుతీసారు. తొలి ఇన్నింగ్స్‌లో 40 పరుగులతోపాటు రెండు ఇన్నింగ్స్‌లో 8 వికెట్లుతీసిన కుల్దీప్‌యాదవ్‌ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఇరుజట్లమధ్య రెండోటెస్ట్ 22న ఢాకాలో జరుగుతుంది.

# ఫిఫా విజేత జట్టుకు రూ.368 కోట్ల ప్రైజ్‌మనీ

## రన్నరప్ జట్టుకు రూ.249 కోట్లు




**దోహా:** ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఎదురు చూస్తున్న ఫిఫా ప్రపంచకప్‌ఫైనల్ ఉత్కంఠ భరితంగా ఆయరింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్‌తో లియోనెల్ మెస్సీ నేతృత్వంలోని అర్జంటీనా అమీతుమీ తేల్చుకోనుంది. వరసగా గెలిచి ఇటలీ బ్రెజిల్ సరసన నిలవాలనిఫ్రాన్స్ భావిస్తే అర్జంటీనామాత్రం మెస్సీ కోసమైనా టైటిల్‌గెలవాల్సిన అవసరం ఉంది. ఫిఫా వరల్డ్‌కప్‌ఫైనల్ మెస్సీకి అర్జంటీనా తరపున చివరిమ్యాచ్‌కానున్న సంగతి తెలిసిందే. అందుకే ఫైనల్‌లో గెలిచి మెస్సీకి కప్ అందించి ఘనంగా వీడ్కోలుపలకాలని అర్జంటీనా భావిస్తోంది. ఫిఫాచాంపియన్ జట్టుకు టైటిల్ విజేతకు రూ.368 కోట్ల ప్రైజ్‌మనీ వస్తుంది. అదే సమయంలో రన్నరప్‌గా నిలిచినజట్టుకు రూ.249 కోట్లు అందుతాయి. మూడోస్థానంకోసం జరిగిన ప్లేఆఫ్ మ్యాచ్‌లోమొరాకోపై గెలిచిన క్రోయేషియా 225 కోట్ల ప్రైజ్‌మని సొంతంచేసుకుంది. నాలుగోస్థానంలోనిలిచిన మొరాకోజట్టుకూడా 206 కోట్ల రూపాయలు ప్రైజ్‌మనీ అందుకుంది. క్వార్టర్‌ఫైనల్స్‌లో వెనుదిరిగిన బ్రెజిల్, నెదర్లాండ్స్, పోర్చుగల్, ఇంగ్లండ్‌లకు రూ.141 కోట్ల చొప్పున ప్రైజ్‌మనీ దక్కుతుంది. రౌండ్ ఆఫ్ 16లో వెనుదిరిగిన అమెరికా,జపాన్, స్పెయిన్, సెనెగల్, పోలండ్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, సౌత్‌కరియాలకు రూ.107 కోట్ల ప్రైజ్‌మనీ అందుతుంది. ఇక లీగ్‌దశలో వెనుదిరిగిన జట్టుకు రూ.75 కోట్లు ప్రైజ్‌మనీ అందుతుంది.

## ఐసిసి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ర్యాంకుల్లో రెండోస్థానానికి టీమిండియా



**న్యూఢిల్లీ:** ఐసిసి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్ ర్యాంకింగ్స్‌లో నాలుగోస్థానంలో ఉన్న టీమిండియా ఆదివారంమూడు గంటలవ్యవధిలోనే రెండుస్థానాలు పెంచుకుని రెండోస్థానానికి చేరింది. బంగ్లాదేశ్‌లో జరిగిన తొలిటెస్టులో 188 పరుగులుతేడాతో గెలిచిన భారత్ డబ్ల్యుటిసి పాయింట్లపట్టికలో మూడోస్థానానికి చేరింది. ఈ క్రమంలో శ్రీలంకను వెనక్కి నెట్టింది. కాసేపటికే గబ్బాటెస్టులో ఆస్ట్రేలియా చేతిలో దక్షిణాఫ్రికా ఓటమితో టీమిండియా రెండోస్థానానికి చేరింది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఇప్పటివరకూ 13 టెస్టులు ఆడి తొమ్మిది మ్యాచ్‌ల్లో గెలిచి ఒక మ్యాచ్‌లో ఓడి మిగతామూడు డ్రాగా ముగించిన ఆస్ట్రేలియా 120 పాయింట్లు, 76.92 శాతం పిటిసి పాయింట్లపట్టిలో అగ్రస్థానంలో నిలిచింది. 13 టెస్టుల్లో ఏడు విజయాలు నాలుగు ఓటములు, రెండుడ్రాలతో రెండోస్థానానికి భారత్‌చేరుకుంది. 87 పాయింట్లు, 55.77 శాతం పిసిటి ఉన్నాయి. గబ్బాటెస్టులో ఓటమితో దక్షిణాఫ్రికా పిసిటి 60శాతంనుంచి 54.55శాతానికి పడిపోయింది ప్రస్తుతం ఆ జట్టుఖాతాలో 72 పాయింట్లు ఉన్నాయి. ఈసీజన్‌లో 11 టెస్టులు ఆడిన సఫారీజట్టు ఆరుమ్యాచ్‌ల్లో గెలవగా ఐదింట్లో ఓడింది. గబ్బా టెస్టులో విజయంతో ఆస్ట్రేలియా వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరినట్లే మరోవైపు భారత్ డబ్ల్యుటిసి ఫైనల్‌చేరాలంటే ఆడే ఐదు టెస్టుల్లో నాలుగు గెలిచితీరాలి. బంగ్లాతో మరో టెస్టు ఆడుతున్న టీమిండియా వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చినెలల్లో స్వదేశంలో ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తలపడుతుంది. బంగ్లాతోరెండోటెస్టులో కూడా గెలిస్తే ఆసీస్‌పై మూడు టెస్టుల్లోగెలిచి ఒక మ్యాచ్‌డ్రాగా ముగించినా టీమిండియా ఫైనల్ చేరగలుగుతుందని అంచనా.

## లియోనల్ మెస్సీ సంపాదన రోజుకు 1.05 లక్షల డాలర్లు



**దోహా:** ఫుట్‌బాల్‌స్టేడియంలోకి వస్తే చిరుతలా పరుగులుతీస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపించి వణికించే దిగ్గజ ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీ సంపాదన తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే. ఆతడి జీవనశైలి, ఆస్తులు ఎంతుంటాయో ఎవ్వరికీ తెలియదు. ప్రపంచంలోనే అత్యధికంగా ఆర్జిస్తున్న క్రీడాకారుల్లో మెస్సీ ముందున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లకంటే ఫుట్‌బాల్ క్లబ్‌ద్వారా ఆతడు ఎక్కువ సంపాదిస్తాడు. వ్యాపారప్రకటనలు ఉండనే ఉన్నాయి. దిగ్గజ బ్రాండ్లు ఆతడికోసం ఎగబడుతుంటాయి. కోట్లల్లోనే ఆతడికి రాయల్టీరూపంలో అందుతుంది. మెస్సీ నికర సంపద 600 మిలియన్ డాలర్లు. భారత కరెన్సీలో 4952 కోట్లు. మెస్సీరోజుకు 1.05 లక్షలడార్లు సంపాదిస్తాడు. భారతీయ కరెన్సీలో 87 లక్షలరూపాయలకు పైమాటే. బ్రాండ్‌ప్రకటనలతోనే మెస్సీకి కోట్లు వస్తాయి. క్రిస్టియానో రొనాల్డో, విరాట్‌కోహ్లీ వంటి క్రీడాకారులకు సైతం అందనంత ఎత్తులో ఆయన ఆస్తులున్నాయి. అర్జంటీనాలోని నోప్లెజోన్‌లో విలాసవంతమైన బంగ్లా ఉంది. ఎన్నో లగ్జరీ ఇళ్లు ఆతడి సొంతం. వందకోట్ల విలువైన ప్రైవేటు జెట్‌కూడా ఉంది. ఈ జెట్‌లో ఏకంగా 16 మంది కూర్చునే వీలుంటుంది. ఒక హోటల్‌కు మెస్సీ యజమానికూడా. ప్రపంచ వ్యాప్తంగా బిలియనీర్‌క్రీడాకారుల్లో మెస్సీ టాప్‌లో ఉన్నాడు. ఫోర్బ్స్ మ్యాగజైన్ నివేదికలో మెస్సీ ఏడాది సగటున 130 మిలియన్‌డాలర్లు అంటే భారత కరెన్సీలో 1075 కోట్లు సంపాదిస్తున్నాడు. మెస్సీపూర్తిపేరు లియోనల్ ఆండ్రెస్ మెస్సీ తన కెరేర్‌మొత్తంలో మెస్సీ 85 గోల్స్‌చేసాడు. ఏడు సార్లు బాలన్ డీ ఓర్ అవార్డుసాధించాడు. ఫుట్‌బాల్ ప్లేయర్లలో మెస్సీ టాప్5లో ఉంటాడు.

## హ్యారీబ్రూక్ 125 యేళ్ల రికార్డుబ్రేక్!



**కరాచి:** ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ సూపర్‌ఫామ్ చూపిస్తున్నాడు. ఇటీవలే పాకిస్థాన్‌తోప్రారంభం అయిన టెస్టుసిరీస్‌లో బ్రూక్ పరుగులు ర్యాలీ తీసాడు. తాజాగా పాక్‌తో మొదలైన మూడోటెస్టులో మరోసారి సెంచరీతోమెరిసిన హ్యారీబ్రూక్ 125 ఏళ్ల రికార్డును బ్రేక్‌చేసాడు. తొలి ఆరు టెస్టు ఇన్నింగ్స్‌లు కలిపి అత్యధికపరుగులుచేసిన తొలి ఇంగ్లండ్ బ్యాటర్‌గా హ్యారీబ్రూక్‌నిలిచాడు. ఇప్పటివరకూ మూడు టెస్టులు ఆడిన బ్రూక్ ఆరు ఇన్నింగ్స్‌కలిపి 480 పరుగులుచేసాడు. ఇందులోమూడు సెంచరీలు ఒక అర్థసెంచరీ ఉంది. బ్రూక్‌సాధించిన ఆమూడు సెంచరీలు పాకిస్థాన్ టెస్టుసిరీస్‌లోనే ఉన్నాయి. అంతకుముందు ఇంగ్లండ్ తరపున కెఎస్ రంజిగ్‌సిగ్ 418 పరుగులు టిప్‌పోస్టర్ 411పరుగులుచేసినవారున్నారు. తాజాగా వీరిద్దరి రికార్డును అధిగమించిన హ్యారీబ్రూక్ 480 పరుగులతో టాప్‌లోనిలిచాడు. మ్యాచ్‌పరంగాచూస్తే మూడో టెస్టులో ఇంగ్లండ్ రెండోరోజు ఆటలో ఏడు వికెట్లనష్టానికి 300 పరుగులుచేసింది. డెన్‌ఫోక్స్ 60, మార్క్‌వుడ్ 23పరుగులతోక్రీజులోనిలిచారు. అంతకుముందు పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 304 పరుగులకు ఆలౌట్ అయింది.

# గ్రామీణ ప్రాంతాల్లో బైక్, చిన్న కార్లకు భారీ గిరాకీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** గ్రామీణ ప్రాంతాల్లో వాహన మార్కెట్ గాడిన పడుతోంది. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, ట్రాక్టర్ల విక్రయాలు ఇటీవలి నెలల్లో పుంజుకోవడంతో ఆటోమొబైల్ కంపెనీల్లో భవిష్యత్ డిమాండ్ పట్ల ఆశలు చిగురిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ



సెంటిమెంట్ మెరుగుపడిన దానికి ఇది నిదర్శనం. ద్విచక్రవాహనాలు,కార్లకు గ్రామీణ మార్కెట్ కీలకంగా ఉండడం విశేషం. కరోనాతో ఏర్పడిన పరిస్థితులతో గ్రామీణ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం తెలిసిందే. ఆ డిమాండ్ ఇంకా బలంగా పుంజుకోలేదు. ఇప్పుడు సెంటిమెంట్‌లో మార్పు కనిపిస్తుండడం ఆశావహం. గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహన విక్రయాలు రెండంకెల స్థాయిలో పెరిగాయి. ఈ విక్రయాల్లో గ్రామీణ మార్కెట్ల పాత్ర బలంగా ఉండడం గమనించాలి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం తర్వాత తిరిగి గత నెలలోనే ట్రాక్టర్ల విక్రయాలు సానుకూలంగా నమోదయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా అమ్ముడుపోయే చిన్న కారు మారుతి ఆల్టో, గత మూడు నెలల కాలంలో రికార్డుస్థాయి విక్రయాలను నమోదు చేసింది. అమ్మకాలు 42.5 శాతం పెరిగి 61,767 యూనిట్లుగా ఉన్నాయి. ఆల్టో కె10 పేరుతో నవీకరించిన మోడల్‌ను మారుతి సుజుకీ ఇండియా ఈ యేడాది ఆగస్టులో మార్కెట్‌కు పరిచయం చేసింది. విక్రయాల్లో దీని పాత్ర కూడా బలంగానే ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో విక్రయ ధోరణులను పరిశీలిస్తే డిమాండ్ మెరుగుపడుతున్నట్లు తెలుస్తోందని మారుతీ సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశాంక్ శ్రీవాస్తవ అన్నారు. గత నెల విక్రయాలు కొంత నిదానించడాన్ని గ్రామీణ డిమాండ్ ఎప్పుడూ సీజనల్‌గా ఉంటుంది. వర్షాలు గత మూడు, నాలుగేళ్లుగా మెరుగ్గా ఉన్నాయి. రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆరోగ్యకరంగాఉన్నాయి. రబీ సాగు వేగంగానే ఉంది. సాగు తర్వాత వచ్చే నెల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ బలంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం అని శ్రీవాస్తవ వివరించారు. మారుతీ సుజుకి వాహన విక్రయాల్లో గ్రామీణప్రాంతం గత ఆర్థికసంవత్సరంలో 43.3 శాతంగా ఉంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు అది 43.8 శాతానికి పుంజుకుంది. ద్విచక్ర వాహన విక్రయాలు మార్కెట్ కూడా పుంజుకుంటోంది. గత త్రైమాసికంలో విక్రయాల్లో ఒక అంకె వృద్ధి నమోదు కాగా, రానున్న రోజుల్లో విక్రయాలు మరింత పెరుగుతాయనే అంచనాలు నెలకొన్నాయి. అక్టోబర్‌లో విక్రయాలు 41శాతం పెరిగితే, నవంబర్‌లో 24శాతం వృద్ధి ఉన్నట్లు ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ డేటా తెలియచేస్తోంది. దేశంలో ద్విచక్ర వాహనాల విక్రయాల్లో మొదటి స్థానంలో ఉన్న హీరో మోటోకార్ప్ మద్దతుతో రానున్న త్రైమాసికంలో విక్రయాలు పెరుగుతాయని అంచనా.

## బంగారంపై పెరుగుతున్న పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 18:** మన దేశంలో స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్‌మెంట్స్ రికార్డుస్థాయిలో ఉంటున్నాయి. అక్కడ ఆదాయం కూడా ఎక్కువగా ఉంటుందనే అందరూ అనుకుంటున్నారు. స్టాక్ మార్కెట్‌తో పాటు బంగారంపై చేసే ఇన్వెస్ట్‌మెంట్స్‌పై కూడా పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్స్‌పై మంచి రాబడి సంపాదించవచ్చు. కానీ 2022లో ఇప్పటివరకూ స్టాక్ మార్కెట్‌తో పోలిస్తే బంగారంపై చేసిన ఇన్వెస్ట్‌మెంట్ నుంచి ఎక్కువ రాబడి వచ్చినట్లు కనిపిస్తోంది. గత సంవత్సరం డిసెంబర్ చవరి నాటికి ఎంసిఎక్స్‌లో బంగారం ధర 48వేల రూపాయలకు దగ్గరగా ఉండగా, ఇప్పుడు దాని ధర 54వేల రూపాయలకు చేరుకుంది. అంటే దాదాపు 10 శాతం రాబడి వచ్చిందని అనుకోవచ్చు. అదే సమయంలో సెన్సెక్స్ 58వేలపాయింట్ల నుంచి 62వేల వరకు చేరుకుంది. ఇది దాదాపు ఏడు శాతం రాబడిని ఇచ్చింది. దేశీయ మార్కెట్లో రూపాయి బలహీనత కారణంగా భారతదేశంలో బంగారం ధర మరింత పెరిగింది. విదేశీ మార్కెట్లో దేశీయ మార్కెట్లో ధరలు అంతగా పెరగలేదు. 2022లో ఇప్పటివరకు డాలర్‌తో రూపాయి దాదాపు 11శాతంనష్టపోయింది. గతేడాది ఆగస్టు చివరి నాటికి ఒక డాలర్ విలువ 74రూపాయలకు దగ్గరగా, ఇప్పుడు ధర 82 రూపాయలకుపైనే ఉంది. కానీ ఇప్పుడు పెద్ద ప్రశ్న ఏమిటంటే, వచ్చే యేడాది అంటే 2023లో బంగారం ధర పెరుగుతుందా, లేదా అనేది. దీనికి అవుననే సమాధానం వస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన ద్రవ్యోల్బణం, మాంద్యం భయాలు ఉన్నప్పటికీ, ఈ సంవత్సరం నవంబర్ ప్రారంభం వరకు యుఎస్ డాలర్ బుల్లిష్‌గా ఉంది. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గిన వెంటనే, డాలర్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో బంగారం ధర కూడా పెరిగింది. అదే సమయంలో మాంద్యం భయం మరింత తీవ్రమైంది. అందుకే బంగారం ధరలు పెరగడానికి మరో కారణంగా కనిపిస్తోంది. చారిత్రాత్మకంగా గ్లోబల్ మాంద్యాన్ని బంగారం ధరలను పెంచడం ఎప్పుడూ జరుగుతూ వచ్చింది. ఈ విషయాన్ని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ 2023కి సంబంధించిన గోల్డ్ ఔట్‌లుక్ తన రిపోర్ట్‌లో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ గందరగోళంతో పాటు, సురక్షితమైన పెట్టుబడిగా కూడా బంగారానికి డిమాండ్ పెరుగుతుంది. అలాగే డాలర్ మృదుత్వం కూడా బంగారం ధరలకు మద్దతు ఇస్తుందని గోల్డ్ విశ్లేషకులు భావిస్తున్నారు. 2023లో బంగారం ధరలు పెరగడానికి మరిన్ని కారణాలున్నాయని ట్రస్ట్‌లైన్ సెక్యూరిటీస్ కమోడిటీస్ హెడ్ రాజీవ్ కపూర్ భావిస్తున్నారు. ప్రపంచ స్థాయిలో ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడానికి కేంద్ర బ్యాంకులు తీసుకోవలసిన చర్యలు బంగారం ధరల దిశను నిర్ణయిస్తుంది.

## వాణిజ్యం

## పిఎంఎస్‌కు సెబి గైడెన్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసుల(పిఎంఎస్)కు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా అదనపు మార్గదర్శకాలు జారీచేసింది. దీంతో ఇకపై పోర్ట్‌ఫోలియో మేనేజర్స్ క్లయింట్ల నిధులను నిర్వహించేటప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహాలు పేరుతో అదనపు రక్షణాత్మక మార్గదర్శకాలను అనుసరించవలసి ఉంటుంది. పనితీరు, ప్రామాణికతలకు సంబంధించి సెబి తాజా గైడ్‌లైన్స్‌ను ప్రకటించింది. క్లయింట్ల పెట్టుబడి ఆశయాలకు అనుగుణంగా నిధులను నిర్వహించేటప్పుడు పోర్ట్‌ఫోలియో మేనేజర్స్ ఇన్వెస్ట్‌మెంట్ అప్రోచ్‌ను పాటించవలసి ఉంటుంది. పనితీరు, ప్రామాణికతలపై సమీక్షకు ఇవి అవసరమని సెబి తెలియచేసింది. 2023 ఏప్రిల్ నుంచి అమల్లోకి రానున్న తాజా మార్గదర్శకాల



పోర్ట్‌ఫోలియో మేనేజర్ల పనితీరును తెలుసుకునేందుకు సహాయకారిగా నిలవనున్నట్లు పేర్కొంది.

## ఐపిఒకు ఐఆర్ఎం ఎనర్జీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** సిటీ గ్యాస్ పంపిణీ కంపెనీ ఐఆర్ఎం ఎనర్జీ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకు అనుగుణంగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ఇష్యూలో భాగంగా 1.01 కోట్ల ఈక్విటీ షేర్లను కొత్తగా జారీచేయనుంది. ఐపిఒ ద్వారా రూ.700 కోట్లు సమకూర్చుకునే యోచనలో ఉంది. ప్రస్తుతం కంపెనీలో ప్రమోటర్లకు 67.94 శాతం వాటా ఉంది. దీనిలో క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ వాటా 49.5శాతం కాగా, ఐఆర్ఎం ట్రస్ట్ లిమిటెడ్ మిగిలిన వాటాను కలిగి ఉంది. ఇష్యూ నిధులను ప్రధానంగా పెట్టుబడి అవసరాలకు వినియోగించనుంది. నమక్కల్, తిరుచిరాపల్లిలో సిటీ గ్యాస్ పంపిణీ అభివృద్ధిని చేపట్టనుంది. కంపెనీ పైప్‌డ్ నేచురల్ గ్యాస్, కంప్రెస్‌డ్ నేచురల్ గ్యాస్‌లను సరఫరా చేస్తోంది. గుజరాత్, పంజాబ్, తమిళనాడుల్లో కార్యకలాపాలు విస్తరించింది. ఈ సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల కాలంలో ఆదాయం రెట్టింపునకుపైగా పెరిగి రూ.504 కోట్లను అధిగమించింది. 2020-21 ప్రథమార్థంలో రూ.205 కోట్ల టర్నోవర్ మాత్రమే సాధించింది,. అయితే ముడిగ్యాస్ ధరల పెరుగుదల కారణంగా నికర లాభం 18శాతం క్షీణించి రూ.39 కోట్లకు పరిమితమైంది.





## వాణిజ్యలోటు భర్తీకి దిగుమతుల కట్టడి


**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** అవసరం లేని దిగుమతులను గమనిస్తున్నామని, ఆయా ఉత్పత్తుల దేశీయ తయారీ పెంచడం తమ ప్రాధాన్యతని కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి సత్య శ్రీనివాస్ తెలిపారు. ఈ తరహా దిగుమతులను నివారించగలిగితే, వాణిజ్య లోటు దిగొస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు వాణజ్య లోటు 198 బిలియన్ డాలర్లకు పెరిగిపోవడం విదితమే. అంతకుముందు యేడాది ఇదే కాలంలో వాణిజ్య లోటు 115 బిలియన్ డాలర్లుగానే ఉంది. ఎన్నో సవాళ్లు నెలకొన్నా భారత్ నుంచి ఎగుమతులు బలంగా ఉన్నట్లు మీడియాతో చెప్పారు. గతేడాది అసాధారణ స్థాయిలో ఎగుమతులు పెరగడంతో, ఆ బేస్ ప్రభావం వల్ల ఈ యేడాది పెద్దగా వృద్ధి కనిపించడం లేదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. అన్ని శాఖలకు నెలవారీగా దిగుమతులు పెరుగుతున్న సమాచారాన్ని ఇస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా తయారీని పెంచాలన్నదే ఇందులో వ్యూహంగా పేర్కొన్నారు. అంతర్జాతీయంగా మాంద్యం మన దేశ ఎగుమతులపై ప్రభావం పడింది. కానీ దేశీయ వినియోగ డిమాండ్ బలంగా ఉండడంతో దిగుమతులు పెరుగుతున్నాయి. దీంతో వాణిజ్య లోటు విషయంలో ఒత్తిడి నెలకొంది అని వివరించారు.

## సంస్కరణలతోనే భారత్ వృద్ధి

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** రాబోయే కొన్ని దశాబ్దాల పాటు భారత్‌కు వృద్ధి అవకాశాలు పటిష్టంగా ఉన్నాయని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ధీమా వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా అమలు చేస్తున్న సంస్కరణలు ఇందుకు ఊతంగా నిలువనున్నాయని ఆయన చెప్పారు. కరోనా మహమ్మారి ముందు, తర్వాత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంస్కరణలు 2047 నాటికి సాధించదల్చుకున్న లక్ష్యాలకు గట్టి పునాదిగా ఉండగలవని చంద్రశేఖరన్ చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అయ్యే నాటికి భారత్ 25-30 లక్షల కోట్ల డాలర్ల ఎకానమీగా ఆవిర్భవించగలదని ఆయన తెలిపారు. అయితే అసంఘటిత రంగంలోని వర్కర్లు, వ్యవసాయ కార్మికులు, మహిళలు సహా ప్రజలందరికీ ఆ ఫలాలు దక్కేలా చూసుకోవడం చాలా ముఖ్యమని చంద్రశేఖరన్ పరిశ్రమ సమాఖ్య ఫిక్కీ వార్షిక సదస్సులో పాల్గొన్న సందర్భంగా వివరించారు.

## క్షీణించిన పిఇ, విసి పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 18:** గత నెలలో ప్రైవేట్ ఈక్విటీ (పిఇ), వెంచర్ కేపిటల్ (విసి)ఫండ్స్ పెట్టుబడులు వార్షికంగా 42 శాతం నీరసించాయి. 4 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అయితే నెలవారీగా చూస్తే అంటే 2022 అక్టోబర్‌తో పోలిస్తే ఇవి 18 శాతం పుంజుకున్నట్లు పారిశ్రామిక సంస్థ ఐవిసిఎ, కన్సల్టెన్సీ సంస్థ ఇవై సంయుక్తంగా రూపొందించిన నివేదిక పేర్కొంది. వెరసి వరుసగా రెండో నెలలోనూ పెట్టుబడులు బలపడినట్లు తెలియచేసింది. ఈ వివరాల ప్రకారం గత నెలలో నమోదైన లావాదేవీల సంఖ్య 2021 నవంబర్‌తో పోలిస్తే 15శాతం తక్కువగా 88కు చేరగా, అక్టోబర్‌తో చూస్తే 13శాతం అధికమయ్యాయి. కాగా 2022 నవంబర్‌లో 29 అమ్మకం డీల్స్ జరిగాయి. వీటి విలువ 1.8 బిలియన్ డాలర్లు కాగా, 2021 నవంబర్‌లో 3.1 బిలియన్ డాలర్ల విలువైన 21 లావాదేవీలు జరిగాయి. ఇక 2022 అక్టోబర్‌లో 1.6 బిలియన్ డాలర్ల విలువైన 15 ఎగ్జిట్ డీల్స్ నమోదుకావడం విశేషం.





## పెరిగిన దుస్తుల ఎగుమతులు

**ముంబై, డిసెంబరు 18:** దుస్తుల ఎగుమతులు దేశం నుంచి నవంబరులో 11.7 శాతం వృద్ధి చెందాయి. అంతర్జాతీయంగా ఉన్న సవాళ్ల నేపథ్యంలో గడచిన కొన్ని నెలలుగా ఎగుమతులు తిరోగమనం చెందాయని అపారెల్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్ తెలిపింది. యుకే, ఈయూ, యుఎస్ వంటి సంప్రదాయ మార్కెట్లు మాంద్యం, ఎదురుగాలులు చవిచూస్తున్నందున దేశం నుంచి రెడీమేడ్ దుస్తుల ఎగుమతులు దారుణంగా పడిపోయాయి. ద్రవ్యోల్బణం, ముడిసరుకు, రవాణా ఖర్చులు పెరగడంతోపాటు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఎగుమతి దారులపై భారం పెరిగింది. కొన్ని నెలల తర్వాత ఎగుమతులు సానుకూలంగా మారాయి. ప్రబలంగా ఉన్న సవాళ్లను ఎదుర్కోవడానికి పరిశ్రమకు ఉన్న స్థితిస్థాపకతను ఇది సూచిస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దుస్తుల ఎగుమతి లక్ష్యం రూ.1.45 లక్షల కోట్లు. ఏప్రిల్-నవంబరులో రూ.82,740 కోట్లకుపైగా ఎగుమతులు నమోదయ్యాయని కౌన్సిల్ వివరించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14